మదరాసు రేసులు
1949-50
డిశంబరు మీటింగు
30—12—49 శుక్రవారం

ఆంధ్రపత్రిక

దయచేసి ఇకముందు ప్రదర్శనముల వేళలో మార్పులు గమనించ డి
కాంగ్రెస్ ఎగ్జిబిషన్
తేనాంపేట—మదరాసు
తెరచియుండు వేళలు
ఆఫీసు దినములలో మ. 2 నుండి రా. 9
సెలవు దినములలో ఉ. 11 నుండి రా. 9

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol 36 No 266 THURSDAY 29th DECEMBER 1949 వెల ఒకఅణా } Founder: K. NageswaraRao

జనవరి 26 లోపున రాష్ట్రనిర్మాణ ఉత్తరువు అగుటకు వీలుగా

ప్రభుత్వ నివేదికను పంపుతాము

విభజనసంఘం కార్యక్రమంగూర్చి ప్రధాని శ్రీ కుమారస్వామిరాజా ప్రకటన

ఆంధ్ర రాజధాని స్థలనిర్ణయ బాధ్యత పూర్తిగా ఆంధ్రసభ్యులదేనని వివరణ

'అన్ని విషయాలపైనా ఏకగ్రీవనిర్ణయంతప్పదు'

మదరాసు, డిశంబరు 28: "ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన అన్ని విషయాలలో ఏకాభిప్రాయం కుదరవలసియున్నది. ఏకగ్రీవ నిర్ణయం, గవర్నరు జనరలు జనవరి 26వ తేదీ లోగా ఉత్తరువు జారీచేయుటకు వ్యవధి యిచ్చుచు, జనవరి ఆరంభంలోనే ఇండియా ప్రభుత్వానికి తెలియజేయగలము." అని ప్రధాని కుమారస్వామిరాజాగారు నేడు పత్రికాప్రతినిధులకు తెలిపిరి.

విభజన సంఘంలోని ఆంధ్ర సభ్యులు రాజధాని నగరాన్ని మదరాసు రాష్ట్రానికి వెలుపలనుంచుకోవాలని, కోరబడిరనియు, అందుకు వారంగీకరించిరనియు ప్రధాని తెలిపెను.

ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్ణయ బాధ్యత వారిదేననియు, విభజన సంఘ నివేదికలో రాజధాని పేరు సూచింప వలసియున్నందునను, గవర్నరు జనరలు ఆర్డరులోను కూడ ఉదహరించ వలసియున్నందునను, ఆవిషయం వారు తేల్చవలసియున్నదనిరి.

ఆంధ్రరాష్ట్రానికి, మదరాసు రాష్ట్రానికు ఒక్కొక్క శాసన సభయే యుండును కాని కౌన్సిల్సు ఉండవు. ప్రస్తుత శాసన సభ్యులు ఎన్నికొనబడిన వారితో క్రొత్త శాసన సభలు ఏర్పడును. ఈ విషయం గవర్నరు జనరలు ఆర్డరులో ఎట్లు పేర్కొన్నా, అది తరువాత జనరలు ఎన్నికలు జరిగేవరకు తాత్కాలికముగ మాత్రమే యుండును అని ప్రధాని చెప్పిరి.

సిబ్బంది విభజన సంఘ నివేదికపై చర్చలు

—4 వ పేజీలో

ఆంధ్ర రాజధాని సమస్య

విభజనసంఘ సభ్యుల అభిప్రాయాలు

చెన్నపట్నం, డిసెంబరు 28: ఆంధ్ర రాజధాని పేరు విభజనసంఘంలోని ఆంధ్ర సభ్యులు నేడు చెప్పవలసి ఉండెను, నేడు విభజనసంఘం 8½ గం లనుంచి 11 గం.ల వరకు జరిగెను. సమావేశం ముగిసినతర్వాత విభజనసంఘంలోని ఒక ఆంధ్రసభ్యుడు "నేనే మేము పేరు చెప్పవలెనని ఎక్కడా లేదు. నివేదిక వల్ల 'పల చెప్పెదము'" అని ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలిపెను. మరొక సభ్యుడు ఇటుల తెలిపెను "రెండు మూడు రోజులు మనకు గడువు అనిగి ఉంటివి. దాని ప్రస్తావన నేడు రాలేదు రేపో ఎల్లుండో వస్తే రావచ్చును. 30-వ తేదీ లో పల చెప్పవచ్చును." మరొక సభ్యుడు ఇటుల తెలిపెను. "మేము పేరు చెప్పకపోయినా చెప్పినట్లే. అయినా 8వ తేదీన శాసనసభ్యులు సమావేశం కానున్నారు ఈలోపల చెబుతామని ఎటుల భావించెదరు ?] రాజధానివిషయమై పేచీ ఉండను."

ఆంధ్రులు అనంతపురాన్ని రాజధాని చేసుకోగలరని కొందరు తమిళ నాయకులు విశ్వసిస్తున్నట్లు తెలుస్తున్నది.

విజయవాడను ఆంధ్ర రాజధాని చెయ్యాలి: విభజన సంఘానికి పురపాలక సంఘ విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 27: "విజయవాడ ఆంధ్రదేశమునకు నడిబొడ్డునంటిది. ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు, హుబ్లీ రైల్వేలు కూడలి. విమానాశ్రయము, రేడియో స్టేషను ఇక్కడ ఉన్నవి. నాలుగు పంటకాలువలకు జన్మస్థానము. కృష్ణానది ఉన్నది. పెద్ద వ్యాపారస్థలము. ఆంధ్రదేశంలోకల్లా పెద్ద మునిసిపాలిటీ; రాబడి, జనాభా, వైశాల్యములలోనూ పెద్దది. కనుక విజయవాడను ఆంధ్రరాష్ట్ర రాజధానిగా చేయవలెనని విభజన సంఘం వారిని, మద్రాసు ప్రభుత్వమును కోరుచున్నాము," అని విజయవాడ పురపాలక సంఘం నేడు ఉపాధ్యక్షుడు శ్రీ. భావనారాయణశ్రేష్ఠిగారి అధ్యక్షతన సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించినది. ఈ తీర్మానమును డి. సుబ్బరామయ్యగారు ప్రతిపాదించగా, ఎస్. కోటేశ్వరరావుగారు బలపరిచిరి.

పోలీసులతో కమ్యూనిస్టు ఖైదీల సంఘర్షణ

కలకత్తావద్ద లారీలో సంఘటన: తుపాకీకాల్పులలో ముగ్గురిమరణం

కలకత్తా, డిసెంబరు 27: నిన్న ఆగ్నేయ కలకత్తాలో జెస్సూర్-బెల్గాచియా రోడ్డుపై ఒక్క లారీలో ఉన్న పోలీసులకు, ఖైదీలకు ఆయుధాలతో సంఘర్షణ జరిగింది.

ఆ సంఘర్షణలో ముగ్గురు ఖైదీలు మరణించారు మరి ముగ్గురికి బాగా గాయాలు తగిలాయి. ఈ గాయాలు తగిలినవారిలో ఒక పోలీసుకూడా ఉన్నాడు.

నిన్న డమ్‌డమ్ సెంట్రలు జయిలు నుంచి 21 మంది ఖైదీలను విచారణకోసం బశారా కోర్టుకు తీసుకుపోతున్నారట. ఈ ఖైదీలందరు విప్లవాత్మకమైన కమ్యూనిస్టుపార్టీకి చెందినవారట. పోలీసులారీ బెల్గాచియాకు రాగానే ఖైదీలు విప్లవ నినాదాలు చెయ్యడం మొదలుపెట్టారట. రోడ్డుమీదున్న జనం ఆనినాదాలు విని, రాళ్లతోను రప్పలతోను పోలీసు లారీని ఎదిరించారట. ఈ సమయంలోనే లారీలో ఉన్న ఖైదీ ఒకడు లారీలో కాపలాకు నియమింపబడిన పోలీసు కళ్లలో ముక్కుపొడుం చల్లాడట. అందువల్ల పోలీసుకు కళ్లు కనబడలేదు వెంటనే ఆ ఖైదీ పోలీసు చేతుల్లో వున్న తుపాకీ లాక్కుని మిగిలిన పోలీసులను గురిపెట్టి కాల్చాడట. ఇంతలో మిగిలిన పోలీసులంతా తుపాకీ పేల్చడం జరిగింది.

లారీ డ్రైవరు లారీ లోపల జరిగే తుపాకీ కాల్పులకు భయపడి అతి త్వరితంగా లారీని ఆర్. జి. కార్ హాస్పిటలులోనికి తీసుకువచ్చాడట. ఈ హాస్పిటలు సంఘటన జరిగిన ప్రదేశానికి రెండు ఫర్లాంగులదూరంలో ఉన్నది.

హాస్పిటలులో లారీ తలుపులు తెరిచి చూసేసరికి ఇద్దరు ఖైదీలు చచ్చిపడి ఉన్నారట. 3వ ఖైదీ హాస్పిటలులో చేర్చినవెంటనే కొన్ని నిమిషాలకు మరణించాడట. ఇక దెబ్బలు తగిలిన ఇద్దరు ఖైదీలకు, ఒక పోలీసుకు ఆస్పత్రిలో [illegible]

హజరాపార్కులో పోలీసులతో సంఘర్షణ

[illegible]

(4-వ పేజీ చూడుము)

ఆంధ్రులకు ప్రత్యేక హైకోర్టు

ప్రథమ ప్రధాన న్యాయమూర్తి

చెన్నపట్నం, డిసెంబరు 28. ఆంధ్రులకు ఆంధ్రరాష్ట్రంతోపాటు ప్రత్యేక హైకోర్టు రాగలదనియు, దానికి మద్రాసు హైకోర్టు ప్రధానన్యాయమూర్తి గా॥ పాకాల వెంకటరాజమన్నారుగారు రావచ్చుననీ విభజన సంఘ సభ్యులొకరు ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపిరి.

పటేల్ బొంబై ప్రయాణం

బొంబాయి, డిసెంబరు 28: భారత ఉపప్రధాని సర్దారు పటేలు వైద్యుల సలహాపై 15 రోజులు విశ్రాంతి పుచ్చుకొనడానికి ఢిల్లీనుంచి బయలుదేరి డిసెంబరు 30 కి బొంబాయి రానున్నారని తెలుస్తున్నది.

విశ్వంలోని మూలశక్తులను సమన్వయించే సిద్ధాంతం

ప్రొ॥ ఆల్బర్ట్ ఐన్‌స్టయిన్ నూతన పరిశోధన: నూత్నప్రకృతి రహస్యాలు వెల్లడి అయేఅవకాశం

న్యూయార్కు, డిసెంబరు 27: సాపేక్షసిద్ధాంతం (రిలెటివిటీ) ద్వారా ప్రపంచఖ్యాతి సంపాదించి, పదార్థానికీ శక్తికీ గల సంబంధాలను నిర్వచించి అణువు బాంబులు సాధ్యంచేసిన ప్రొ [illegible]

...న్నారు. అణువు కేంద్రంలో కొన్ని రకాల పరమాణు వ్యూహాలే ఉండడానికి కారణమేమిటి? పదార్థాలమధ్య పరస్పరా కర్షణ ఎందుకున్నది? ఇత్యాది ప్రశ్నలకు ఐన్‌స్టయిన్ నూతన సిద్ధాంతం [illegible]

ఉప్పుటేరు వంతెనకు శంకుస్థాపన

మంత్రి భక్తవత్సలంగారి రాక

కైకలూరు, డిసెంబరు 26: కృష్ణాజిల్లానుంచి పడమటి గోదావరిజిల్లాను వేరుచేయుచున్న ఉప్పుటేరుమీద, రాకపోకలకు సౌకర్యార్థమై, వంతెనను కట్టుటకు యీరోజున, పబ్లిక్ వర్క్సు మంత్రి గా॥ యం. భక్తవత్సలంగారు సోమేశ్వరంవద్ద శంకుస్థాపన చేశారు. ఈ బ్రిడ్జికి 8½ లక్షల రూపాయలు శాంక్షన్ చేశారు. ఇక్కడ జరిగిన సమావేశమునకు మాగంటి బాపినీడుగారు అధ్యక్షత వహించారు. వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, వేములకూర్మయ్యగార్లు మొదలైన పలువురు కాంగ్రెస్ పెద్దలు పాల్గొని ఉపన్యసించారు.

భక్తవత్సలంగారికి వినతిపత్రం

ఉప్పుటేరురోడ్ బ్రిడ్జికి శంకుస్థాపన చేసే సందర్భంలో మంత్రి భక్తవత్సలంగారికి ఆలపాడు, సోమేశ్వరం గ్రామాల ప్రజలు వినతిపత్రాన్ని సమర్పిస్తూ తమ కోర్కెలను కొన్నిటిని తెలియజేశా[రు].

"కృష్ణాజిల్లా కల్లా బాగా అశ్రద్ధ చేయబడిన మా ప్రాంతమునుండి పశ్చిమ గోదావరి జిల్లాకు ఎకాయెకి రాకపోకల నేర్పరచగల ఈ రోడ్డువంతెనకు శంకుస్థాపన చేయుటాగికి దయతో అంగీకరించినందుకు మా కృతజ్ఞత. కాని యీ సందర్భంలో ప్రభుత్వంవారు తక్షణం శ్రద్ధ వహించి చేయవలసిన కొన్ని సమస్యలు, మమ్ము చాలకాలం నుండి బాధించుచున్న వాటిని మీకు నివేదించుచున్నాము. ఈ సమస్యలు పరిష్కారం కానిదే మా ప్రాంతం అభివృద్ధి కానేరదు.

1. కైకలూరుకు, ఏలూరుకు 12 మైళ్ల దూరం మాత్రమే ఉన్నది. కాని ప్రతివీకు కొల్లేటివరదలవలన దాదాపు రెండు మైళ్ల పొడవుగల రోడ్డు మునిగి రాకపోకల కాటంకము కలుగుచున్నది. పెదయడ్లగాడి చినయడ్లగాడి అనబడే రెండు కాలవలపైన మధ్యలో రెండు వంతెనలను నిర్మించినచో కైకలూరు ఏలూరుల మధ్య శాశ్వత రహదారి ఏర్పడి ప్రయాణం అరగంటసేపటికి తగ్గిపోయి, వ్యాపారం అభివృద్ధి కాగలదు.

2 ఉప్పుటేరుకుండా, కృష్ణాజిల్లాలోని పోలరాజు కాలవ అంతమును పశ్చిమగోదావరి జిల్లాలోని గోదావరి కాలవ అంతముతో కలిపినయెడల ఈ ప్రాంతములో ఏడాదికి ఇప్పటికంటె ఎక్కువ నెలలవరకూ భూములు సంపూర్ణ జలాధారమును పొందగలవు. ఇటు నైపున ఆరు మైళ్ల వరకూ ఈ నీటిని రానిచ్చినయెడల మాకు రెండు పంటలు కూడా పండగలవు. మేము ఈ జిల్లాలోని పంట [illegible]

4-వ పేజీ చూడుము

సమితిలో ఇండొనీషియా సభ్యత్వం

డచ్చి ప్రభుత్వ ప్రోత్సాహం

లేక్ సక్సెస్, డిసెంబరు 27: ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం కొరకు ఇండొనీషియా రిపబ్లికు దరఖాస్తు పెడితే తాము [illegible]

'స్వతంత్రజాతికి తగిన విద్యావిధానం అవసరం'

కటక్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి డా॥ పట్టాభిఉద్బోధ

కటక్, డిశంబర్ 28: ఆహార వస్త్రాదులలో స్వయం సమృద్ధి సాధించటమే సరియైన ఆర్థిక విధానాన్ని సాధించటం. ఈ ఆశయసాధనకు అనువైన శిక్షణను విశ్వ విద్యాలయాలు విద్యార్థుల కివ్వాలి' అని రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, ఉత్కళ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తూ ప్రసంగించారు.

ఈ విశ్వవిద్యాలయం లండన్ విశ్వవిద్యాలయం పోలికలో స్థాపించారు. సిపాయీల తిరుగుబాటు అనంతరం, బ్రిటిష్ సామ్రాజ్యం యేర్పడిన ప్రాథమిక దశలో స్థాపించిన అన్ని విద్యాలయాలూ యిదే రకంలోవున్నయ్. 1857 నాటి ఈ నమూనాలు ఈ 1950కి అంతగా వుపకరించవు. బ్రిటిష్ సామ్రాజ్యబలం కోసం యేర్పాటైన విద్యావిధానం యిప్పుడు పనికిరాదు ఆ సామ్రాజ్యం అంతరించింది. ఈ నాడు మనం స్వతంత్రులం. స్వాతంత్ర్యాభివృద్ధికి అనువైన విద్యను ఈ నాడు మనం ప్రజలకు అందజేయాలి. ఈ విశ్వవిద్యాలయంనుంచి మనమే విద్యార్థిని బయటికి పంపినా, అతడుయేదో ఒక కార్యం సాధించగలిగేటట్టు తగినశిక్షణనివ్వాలి. బయటికి నచ్చివుండే యేదో ఒక జీవిత కార్యక్రమం అతనిమనస్సులో యేర్పడేటట్టు చేయాలి. ఈ దేశంలో, ఏటేటా నలభైలక్షలంతున జనాభా పెరుగుతున్నది. వీరందర్నీ సంపద్యుతులను చేయటంమాట యెలావున్నా కనీసం బ్రతికించుకోగల విద్యనైనా మనం చేపట్టగలగాలి. ఈ విషయమై విశ్వవిద్యాలయవిధానాలలో తగిన సంస్కరణ జరగాలి

నూరేళ్ల సంవత్సరాల క్రితం మనసంస్కృతిసూత్రాలు తెగిపోయినై, ఆ చివరమును మళ్లీ అందిపుచ్చుకుని నవీనశాస్త్ర విజ్ఞానసంస్కృతిలో ముడివేయ్యేటట్టు విశ్వవిద్యాలయాలు [illegible]

ప్రతిచిన్నాం. వీటివల్ల డాలర్లు సంపాదించుతాం. యాంత్రిక పరిశ్రమలు ఒక్కటూరి ద్రవ్యచలామణీ విలువ తగ్గటంతో తల్లకిందులు కావచ్చు. ఇంగ్లండు చెలామణీ విలువను తగ్గించినా యిది పతనమై పోవచ్చు. అమెరికా హెచ్చించినా పతనమైపోవచ్చు. అందుచేత మనం తెలుసుకోవలసిం దేమిటంటే, స్వయం సమృద్ధి విధానమొక్కటే అత్యుత్తమమైన [illegible]

[illegible]

(4-వ పేజీ చూడుము)

స్వతంత్ర రిపబ్లిక్‌గా సంయుక్త ఇండొనీషియా అవతరణ

ప్రాచ్యఖండ జాతీయ సమర విజృంభణలో మరొక అఖండ విజయం

బటేవియాలో అధికార సమర్పణ: ఏడున్నరకోట్ల ప్రజల హర్ష కోలాహలం

బటేవియా, డిసెంబరు 27 : సంయుక్త ఇండొనీషియా స్వతంత్ర రిపబ్లిక్‌గా నేడు అవతరించినది. నూతన రిపబ్లిక్ స్వాతంత్ర్యం పొందినట్లు డచ్చి గవర్నర్ జనరల్ కార్యాలయం నేడిక్కడ ప్రకటించినది. నూతన రిపబ్లిక్ రక్షణమంత్రి, తాత్కాలిక ప్రధాని అయిన జోగ్జకర్తా సుల్తాన్ హమెంకు బువనోకు ఆఖరి డచ్చి గవర్నర్ జనరల్ లోవింక్ నేడు అధికారాన్ని అప్పగించాడు.

అధికారప్రదానోత్సవం సరిగా ఈ సమయంలోనే ఆమ్‌స్టర్‌డాంలోనూ, జోగ్జకర్తాలోనూ కూడా జరిగినది. **350 ఏళ్లనుంచి వస్తున్న డచ్చి సామ్రాజ్యాధిపత్యం ఈవిధంగా అంతమై 7 కోట్ల 20 లక్షల ఇండొనీషియన్లు స్వతంత్రులైనారు.**

డచ్చి రాజప్రతినిధి భవనంలో జరిగిన ఈ అధికార ప్రదానోత్సవానికి కాశ్మీర్ మధ్యవర్తి సంఘ ప్రతినిధులు మున్నగు, 22 దేశాల ప్రతినిధులు విచ్చేశారు. ఇండియా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, అబిసీనియా, పశ్చిమ రాజ్యాలు, స్కాండినేవియన్ దేశాలు, ఈజిప్టు ఫిలిప్పీన్స్ మొదలైన దేశాల ప్రతినిధులు అందులో ఉన్నారు.

సుల్తాన్ హమెంకు బువనో యావత్తు ఇండొనీషియామీదనూ సంపూర్ణాధికారాలను స్వీకరించిన 10 నిమిషాల తరువాత డచ్చి ప్రతినిధుల నివాసంగా ఉన్న భవనంమీద ఇండొనీషియా జాతీయ పతాకం "ద్వివర్ణ" (ఎరుపు - తెలుపు) ఎగరవేయబడినది. భవనం వెలుపల చేరిన వేలకొలది ఇండొనీషియన్లు జయధ్వనులు చేస్తూ రిపబ్లికన్ యుద్ధ గీతమయిన "ఇండొనీషియా రాయ" గీతాన్ని పాడటం ప్రారంభించారు.

బటేవియా నగరమే 'జకర్తా' అన్న పేరుతో ఇక సంయుక్త ఇండొనీషియా రిపబ్లిక్ రాజధానిగా ఉంటుంది. డచ్చి గవర్నర్ జనరల్ భవనమే రిపబ్లిక్ అధ్యక్షుని వాసస్థలంగా ఉపయోగిస్తారు.

సుల్తాన్ బువనో హెచ్చరిక

అధికారాన్ని ఇండొనీషియా తరఫున స్వీకరిస్తూ సుల్తాన్‌బువనో ఈక్రింది విధంగా ప్రసంగించాడు:—

"ఇండొనీషియాకు స్వాతంత్ర్యం వచ్చింది. అనేక కష్టాలతో కూడిన నూతన శకం ఇక ప్రారంభం అయినది. కాని వాటన్నిటినీ దృఢ హృదయంతో ఎదుర్కొంటాము. ఇప్పుడే ముగిసిన స్వాతంత్ర్య సంగ్రామంలో మా ప్రజల హృదయాల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం ఉద్భవించినవి. ఆ సాధనాలతోనే మేమిప్పుడు పునర్నిర్మాణ, పునరుజ్జీవన కార్యక్రమాలలో నిమగ్నులమవుతాము. ఈ కార్యక్రమాలను నిర్వహించటంలో ఇతర మిత్రదేశాలన్నిటి దగ్గరనుంచి ముఖ్యంగా మాకు సహాయం చేయాలని దృఢంగా వాంఛించే హాలెండ్ దగ్గరనుంచీ సహాయాన్ని సంతోషంతో స్వీకరిస్తాము.

డచ్-ఇండొనీషియన్ యూనియన్ ఈ రెండు దేశాల పరస్పర సహకారం నిమిత్తం ఏర్పడినది.

ఇండొనీషియా రాజ్యాంగంలో నిర్దేశించబడిన 5 సూత్రాలు — దేవునిమీద విశ్వాసం, మానవత్వం, జాతీయ చైతన్య ప్రజాస్వామ్య శాసన, సాంఘిక న్యాయం అన్న [illegible] ప్రభుత్వానికి [illegible]

స్వాతంత్ర్య పోరాటంలో [illegible] ఇండొనీషియన్లను [illegible] మధ్యవర్తి సంఘానికి [illegible]

డచ్చిమిత్రత్వ ప్రకటన

అధికార ప్రదానాన్ని [illegible] జూలియానా రాణి [illegible] డచ్చి రాజప్రతినిధి [illegible] ఇండొనీషియన్ ప్రజలను [illegible]

[illegible] విదేశీయుల పట్ల ఎటువంటి విద్వేషమూ చూపించటంలేదు.

విదేశీయులు తమరక్షణకై ఒక రక్షణ బలాన్ని ఏర్పరచుకుంటామన్న కోరికను జకర్తా (బటేవియా) నగర సైనిక గవర్నర్ నిరాకరించాడు. నగరంలో ఉన్న ఇండొనీషియన్ సైన్యమే అందరినీ రక్షించగలదని ఆయన ప్రకటించాడు.

స్వతంత్రఇండొనీషియా పరిగణన

జోగ్జకర్తాలో బ్రిటిషు ప్రతినిధి నియామకం

లండన్, డిసెంబర్ 27 నేడు బ్రిటను ఇండొనీషియా సంయుక్త రాష్ట్రాలను పూర్తిగా గుర్తించింది.

నూతన ఇండొనీషియా ప్రధానీ, విదేశీ మంత్రీ అయిన డా॥ మహమ్మదు హట్టాకు బ్రిటిషు ప్రధాని అట్లీ, విదేశీ కార్యదర్శి బెవిను పంపిన అభినందన సందేశాలను విదేశీ కార్యాలయం ప్రకటించింది.

రాయబారి నియామకం జరిగేవరకు బ్రిటిషు వ్యవహర్తగా పనిచేయడానికి జోగ్జకర్తాలోని బ్రిటిషు కాన్సలు జనరలు [illegible] విదేశాంగ కార్యాలయం నియమించింది.

కెనడా

నూతన ఇండొనీషియా సంయుక్త రాష్ట్ర రిపబ్లికును కెనడా పూర్తిగా గుర్తించినట్లుగా కెనడా ప్రధాని లూయీ సెయింట్‌లారెన్స డచ్చి ప్రధానికీ, ఇండొనీషియా ప్రధానికీ వర్తమానాలు పంపారు.

అమెరికా

ఇండొనీషియా నూతన రాజ్యాన్ని గుర్తించడానికింకా కొంత తతంగం జరగవలసి ఉన్నదనీ, యిది 24 గం॥లలో పూర్తికాగలదనీ, అమెరికా నూతన ఇండొనీషియాను గుర్తించనున్నదనీ అమెరికా ప్రభుత్వశాఖవారు ప్రకటించారు. కాని గుర్తించడం యెప్పుడు జరిగేదీ తెలుపలేదు.

అట్లీ సందేశం

ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో బ్రిటిష్‌ప్రధాని సందేశం పంపుతూ యీ విధంగా అన్నారు.

"ప్రపంచశాంతికి ఆగ్నేయాసియా అభివృద్ధి అత్యవసరమని బ్రిటిష్ ప్రభుత్వం వారు భావిస్తున్నారు. ప్రస్తుతం హేగ్‌లోనూ, జోగ్జకర్తాలోనూ జరుగుతున్న ఉత్సవాల ఫలితంగా [illegible] ప్రజలకూ, ప్రభుత్వాలకూ మధ్య గల స్నేహసహకారాలు [illegible] బ్రిటిష్‌ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు."

ప్రెసిడెంట్ సుకర్నో డచ్చి రాణి సందేశం

ఆమ్‌స్టర్‌డాం, డిసెంబర్ 27 : [illegible] ఇండొనీషియా [illegible]

జనవరి 1 కి మద్రాసుకు రాజెన్‌బాబు ఆగమనం

మదరాసు, డిసెంబరు 28 : డా॥ రాజేంద్రప్రసాదుగారు మదరాసులో 27వ (నెన్నగాస్త్రి) సహకారదారుల సభయందుపన్యసింపవచ్చును. సభ జనవరి 1వ తేదీన పచ్చయప్ప కళాశాలయందు జరుగును. ప్రధాని కుమారస్వామిరాజాగారు సభ ప్రారంభోత్సవం జరిపెదరు. బొంబాయి సహకార బ్యాంకు అధ్యక్షులు ఆర్. జి. పగయ్యగారు అధ్యక్షత వహింతురు. గా॥ రోషునిక్టోరియా గారు పతాకోత్సవం జరిపెదరు. ఎం. భక్తవత్సలంగారు ప్రదర్శన ప్రారంభోత్సవం జరిపెదరు.

భూపతిపేట గ్రామ కరణం హత్య

మానుకోట, డిసెంబరు 26 : భూపతిపేట గ్రామకరణం గుర్రానింగుగారిని తీగల సత్యనారాయణ కమ్యూనిస్టు దళంవారు 20వ తేదీ రాత్రి హత్యచేసినట్లు తెలిసినది. డి. వై. ఎస్. పి. శ్రీనివాసరావుగారు అక్కడికివెళ్లి చూసివచ్చిరి.

నటకుల సభ

నన్నపురి ఆంధ్రమహాభవానీ కళోత్సవముల సందర్భమున 29వ తేదీ గురువారం సా. 5-30 గం. శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను నట ప్రముఖులసభ జరుగును. తరువాతి రెండు రోజులు సభలో నాటకాల పోటీలు, పోషణ మున్నగు విషయములు చర్చింపబడును. 30వ తేదీ ఉ. 8-30 గం. రా. బ. సంబంధం ముదలియారు గారు, 31, తే. డి. కృష్ణశాస్త్రి గారు అధ్యక్షత వహింతురు.

ఐక్య ఇండొనీషియా రిపబ్లిక్ తొలి ప్రధాని డా॥ మహమ్మద్ హట్టా

కాశ్మీర్ సమస్య:

కొత్త రాజీసూచనకు ఉభయ పక్షాల సమాధానాలు

పరిష్కార కృషిని భద్రతా మండలికి మెక్‌నాటన్ నివేదించనున్న సూచన

న్యూయార్కు, డిసెంబరు 27 : కాశ్మీర్ ప్రతిష్టంభనా పరిష్కారమునకై శుక్రవారంనాడు జనరల్ మెక్నాటన్ సూచించిన రాజీ ప్రతిపాదనలకు ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వముల వద్దనుండి ప్రత్యుత్తరములు అందినవని తెలియుచున్నది; ఈ ప్రత్యుత్తరములను ఇండియా పాకిస్థాన్ రాయబారవర్గములు భద్రతామండలి అధ్యక్షుడైన జనరల్ మెక్నాటన్‌కు ఈరోజే సాయంత్రమే అందజేసినవి. భారతప్రభుత్వం ప్రత్యుత్తరం ముందుగా అందజేయబడినది, అతర్వాత కొన్ని గంటలకు పాకిస్థాన్ ప్రతినిధివర్గం తమ ప్రత్యుత్తరాన్ని అందజేసిందని తెలుస్తున్నది.

అధికార వర్గాలలో ఎంత విచారించినా, మెక్నాటన్ చేసిన ప్రతిపాదనల సారాంశమునుగాని ఇండియా పాకిస్థాన్ ప్రభుత్వాల ప్రత్యుత్తరాల ధోరణినిగాని ఎవ్వరూ సూచాయగానైనా బైట పెట్టడంలేదు.

[illegible]

యాజ్ఞులు చేటిగాత్రి వ్యాఖ్యానించిరి. ముఖ్యంగా సంస్థానంలోనుండి సైన్యములను ఉపసంహరించే విషయమై మెక్నాటన్ చేసిన ప్రతిపాదనలు కమిషన్ చేసిన సిఫార్సుల నమూనాలోనే వున్నవట. సంస్థానంలో శాంతిభద్రతల రక్షణకు కావలసినంతవరకుమాత్రమే సైన్యములను వుంచి తక్కిన వాటినన్నిటిని ఉపసంహరించడానికి భారతప్రభుత్వానికి అభ్యంతరం లేదు. ప్రజలు ఏవిధమైన భయ సంకోచం లేకుండ [illegible]

[illegible]

మెక్నాటన్‌ప్రతిపాదనలకు భారతప్రభుత్వ నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 27: కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి జనరల్ మెక్నాటన్ చేసిన ప్రతిపాదనలను [illegible]

[illegible]

తొలి వార్త

జనరల్ మెక్నాటన్‌కు భారతప్రభుత్వ [illegible]

ఆంస్టర్‌డామ్‌లో డా॥హట్టా స్వాతంత్ర్య పత్రస్వీకారం

ఇది బ్రహ్మాండమైన సంఘటన అని జూలియానా రాణీ ప్రకటన

వివిధదేశాల అభినందన పరంపర

ఆమ్‌స్టర్‌డాం, డిసెంబర్ 27 : ఈనాడు ఆగ్నేయాసియా దేశాలలో మరొకటి స్వాతంత్ర్యం పొందినది. క్లుప్తంగా 31 నిమిషాలసేపు జరిగిన ఒక కార్యక్రమంలో డచ్చి రాణి జూలియానా ఇండొనీషియాకు అధికారం అప్పగించినది. సంయుక్త ఇండొనీషియా రిపబ్లిక్ ప్రధాని డా॥ హట్టా అధికారాన్ని స్వీకరించారు.

డచ్చి మంత్రివర్గం, ఇండొనీషియా ప్రతినిధులు, భారత రాయబారి ఎం. ఎస్. మెహతా మొదలైన విదేశ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. డచ్చి పార్లమెంటు సభ్యులు అంతా దీనిలో పాల్గొన్నారు.

ఇండొనీషియాకు స్వాతంత్ర్యం ఇస్తూ డచ్చి - ఇండొనీషియన్ యూనియన్‌ను నెలకొల్పుతూ ఉన్న ఒడంబడిక పత్రం చదివినమీదట డచ్చి ప్రధాని డ్రీస్, ఇండొనీషియన్ ప్రధాని హట్టా సంతకం చేశారు. అనంతరం డచ్చి మంత్రివర్గమూ, ఇండొనీషియన్ ప్రతినిధులు ఆరుగురూ, డచ్చి సురినామ్, డచ్చి ఆంటిలీస్‌ల ప్రతినిధులూ సంతకం చేశారు.

డచ్చిరాణి జూలియానా ఉభయ ప్రధానులతోనూ కలిసివచ్చి ఇండొనీషియా స్వాతంత్ర్య శాసనాన్ని చదివి ఆమోదాన్ని వెల్లడించినది.

జూలియానా ప్రకటన

అధికార ప్రదానం చేయబోతూ జూలియానా రాణి ఈక్రింది విధంగా ప్రసంగించింది

"ఇండొనీషియాకు స్వాతంత్ర్యం ఇవ్వటమన్నది బ్రహ్మాండమైన సంఘటన అని చెప్పవలెను. అధికార ప్రదాన సూత్రానికి హాలెండ్‌లో ఉన్నవారందరూ అంగీకరించారు. ఇండొనీషియా అడిగితే సహాయం చేయటానికి కూడా హాలెండ్ సిద్ధంగా ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో అధికార ప్రదానం చేయటం ఒక వరంగానే భావించుచున్నాము.

ఈనాడిక్కడ సంతకమయిన ఒప్పందాలు పరస్పర సహకారం గూడ ప్రజా [illegible]

[illegible]

డచ్చిప్రతినిధి స్వదేశప్రయాణం

[illegible]

పండిత నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27 : ఇండొనీషియా రిపబ్లిక్ స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో [illegible] సుకర్నోకు [illegible]

సమితి కార్యదర్శి ప్రశంస

లేక్‌సక్సెస్, డిసెంబర్ 27 : [illegible]

న్యూయార్కులో భారతరాయబారి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ సమితిలో ఇండొనీషియా ప్రతినిధి అయిన డా॥ పాలర్‌కు ఒక అభినందన సందేశాన్ని పంపింది.

అమెరికాలోని ఇండియా లీగ్ అధ్యక్షుడు సర్దార్ జె. జె. సింగ్ నేడొక ప్రకటనచేస్తూ సంయుక్త ఇండొనీషియా ప్రజలకు శాంతి, సౌభాగ్యాలు కలగాలని కోరాడు.

ప్రపంచ నైతికోద్దీపన సంస్థ

కో-సుర్-మాంట్రూ (స్విట్జర్లాండ్)లో ఉన్న ప్రపంచ నైతికోద్దీపనసంస్థ నేడు సంయుక్త ఇండొనీషియా అవతరణోత్సవాన్ని జరిపింది.

బలిద్వీప (ఇండొనీషియా దీవుల్లోనిది) రాజవంశానికి చెందిన ప్రిన్స్ సకవాటి ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించాడు.

పాకిస్తాన్ ప్రముఖుల సంతోషం

కరాచీ, డిసెంబరు 28 : ఇండొనీషియా స్వాతంత్ర్య ప్రాప్తికి తమ సంతోషాన్ని వెల్లడిస్తూ పాకిస్తాన్ నాయకులు [illegible] గవర్నర్ జనరల్ ఖ్వాజా నజిముద్దీన్ రిపబ్లిక్ ప్రెసిడెంటు డా॥ సుకర్నోకూ, ప్రధాని లియాకతాలీ ఖాన్, విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్‌లు రిపబ్లిక్ ప్రధాని డా॥ హట్టాకూ సందేశాలను పంపారు.

ఈ సంవత్సరం జనవరిలో ఢిల్లీలో జరిగిన ఇండోనీషియా మహాసభలో ప్రధానామాత్యుడు పండిత జవహర్లాల్ నెహ్రూ ప్రారంభోపన్యాసం చేసినప్పటి దృశ్యం.

"ఆసియాకు ఇది పర్వదినము"

ఢిల్లీలో ఇండొనీషియా పతాకావిష్కరణ

నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 27: నేటి ఉదయం ఇక్కడ ఇండొనీషియా రాయబార కేంద్రంవద్ద ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవం జరిగి ఇండొనీషియావారి జెండా ఎగురవేయబడింది, వారి జాతీయగీతం పాడబడింది.

ఈ ఉత్సవం కొద్దిసేపే జరిగినా అందులో, ప్రధాని నెహ్రూ, డా. జాన్ మథాయి, డా॥ శ్యామప్రసాద ముఖర్జీ, గోపాలస్వామి అయ్యంగారు, ఎన్. వి. గాడ్గిల్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, కె. సంతానం, డా. పట్టాభి, బ్రిటిషు హైకమీషనరు సర్ ఆర్చిబాల్డు నై, హాలెండు ఇటలీ చైనా బర్మాల రాయబారులూ మొదలైనవారనేకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఈవిధంగా అన్నారు:

"ఎన్నో ఇక్కట్టులను భరించి ధైర్యవంతులూ, ప్రేమపాత్రులూ అయిన ఇండొనీషియా ప్రజలు నేడు స్వతంత్రులవుతున్నారు. ఈరోజు ఆసియా దేశాలన్నిటికీ పర్వదినం. ఎంతోకాలం వలస పరిపాలనక్రింద ఉండిన ఆసియా దేశాలలోని నూతన పరిణామానికి రోజు చిహ్నం కనుక నా పక్షాన, యావద్భారత ప్రజానీకం పక్షాన ఇండొనేషియా రిపబ్లికుకు అభివాదనం చేస్తున్నాను.

"సుమారు 11 మాసాల క్రితం ఇండొనీషియా అప్పటి పరిస్థితిని గురించి చర్చించడానికి ఆసియా, ఆస్ట్రేలియాల ప్రసిద్ధ ప్రతినిధులు న్యూఢిల్లీలో సమావేశమైనారు. నేడు ఇండొనీషియా ప్రజలు తరించడం వారందరికీ ఆనందం చేకూర్చుతున్నది. ఆసియా కంతకూ చారిత్రికమైన దినమిది. ఎందుకంటే నేడు ఒక్క ఇండొనీషియాయే కాక ఆసియా ఖండమంతా పైకి వస్తున్నది," అని నెహ్రూ ప్రసంగించారు.

ప్రస్తుతం ఇండియాలాగే ఇండొనీషియాకూడా అనేక కష్టాలు ఎదుర్కొనవలసి ఉంటుందని నెహ్రూ హెచ్చరించారు. స్వాతంత్ర్యం కష్టపడి, త్యాగం చేస్తేగాని లభించదు. ప్రతిదేశంకూడా స్వాతంత్ర్యానికి ముందూ తరువాతకూడా అగ్నిపరీక్ష ఎదుర్కొనవలసి ఉంటుంది. సరిగా ఏర్పడాలి. ఇంకా ఇటువంటి అగ్నిపరీక్షలు చాలా ఉంటాయి. అందుచేత త్వరలోనే ఇండొనీషియా రిపబ్లికులో స్థిరప్రభుత్వం ఏర్పడగలదని తన విశ్వాసంగా నెహ్రూ తెలిపారు.

ఇండొనీసియా ప్రతినిధి ప్రసంగం

మొట్టమొదటగా జెండా ఉత్సవానికి వచ్చిన వారికి ఆహ్వానం పలుకుతూ ఇండొనీసియా రిపబ్లికు ప్రతినిధి డా॥ సుదర్శనో ఈవిధంగా మాట్లాడారు:

"నేటినుండి ఇండొనీసియా యునైటెడ్ స్వతంత్రమై వచ్చినవారి పరిపాలన నుండి విముక్తమవుతుంది. వచ్చినవారు అధికారాన్ని ఇండొనీసియా సంయుక్త రాష్ట్ర రిపబ్లికుకు దత్తంచేస్తారు. లోగడ ఇండొనీసియా రిపబ్లికు వారికుండిన అధికారాలు కూడా దీనికే సంక్రమిస్తవి.

"ఆసియా పురోగమనంలోనూ, ప్రజల స్వపరిపాలనాశక్తి ప్రదర్శనంలోనూ కొత్త మైలురాయి. దీనినిచూసి అసంఖ్యాక ప్రజలు నవచైతన్యం పొందుతారనీ, నూతనస్ఫూర్తి ప్రదర్శిస్తారనీ ఆశిస్తున్నాం.

"ఈ శుభ చారిత్రక సంస్మరణీయ సమయంలో మా హృదయాలు సంతోషంతో ఉప్పొంగడమేకాక, గత నాలుగు సంవత్సరాల కాలంలోనూ ఆసియా రాజ్యాలవారూ, ఆస్ట్రేలియావారూ, మాకు చేసిన ప్రేమపూర్వకమైన సహాయానికి కృతజ్ఞతతో నిండిపోతున్నవి. మా జీవితంలోని క్లిష్టసమయాలలో వీరు మాకు రెండుసార్లు సహాయపడి ఉండనిపక్షంలో ఇప్పటికీ ఇండొనీషియాలో అరాచకం చెలరేగి ఉండును. మా ఉభయపక్షాలకూ మధ్య రాజీకుదర్చడానికి రెండు పర్యాయాలు రాజకీయవేత్తలైన తమ ప్రతినిధులను పంపిన బ్రిటనుకుకూడా మేము కృతజ్ఞులము.

"భద్రతాసంఘంలోవారు ఏర్పాటుచేసిన ఇండొనీషియా కమీషనరూ, అందులోని సభ్యులు ప్రాతినిధ్యం వహించే దేశాలకూ మేము కృతజ్ఞులము (కమిషనులో అమెరికా, బెల్జియం, ఆస్ట్రేలియాల ప్రతినిధులున్నారు) వీరు సంప్రదింపులను ఎంతో వివేకంతోనూ, ఓర్పుతోనూ జరిపి శాంతియుతమైన పరిష్కారం సాధ్యంచేశారు. ప్రపంచమంతటా ఇండొనీషియా సమస్యకు ప్రచారం ఇచ్చిన పత్రికలకూ మా వందనాలు.

"చివరకు, అందరికన్న మిన్నగా, మా హృదయపూర్వకమైన కృతజ్ఞతనూ లక్షలాది ఇండొనీషియా ప్రజల అభినందనాలనూ భారతప్రధానికి అర్పిస్తున్నాము. ఆయన ఇండొనీషియా ప్రజలను ఎరుగని కాని వారిపక్షాన స్థిరంగా నిలబడి, ఎంతో దయగా, స్నేహపూర్వకంగా, వివేకంతో సలహాలిచ్చి, మా నాయకులకు ఆతిథ్యం ఇచ్చారు. ఇండియా ప్రభుత్వ విదేశ వ్యవహారశాఖకుకూడా మా అభినందనాలు.

డా॥ సుదర్శనో ఉపన్యాసం

న్యూఢిల్లీ, డిసెంబరు 29: ఇండియాలో ఇండొనీషియా రాయబారిగా ఉన్న డా॥ సుదర్శనో ఇండొనీషియా రిపబ్లిక్ అవతరణోత్సవ సందర్భాన నేడిక్కడ పతాకావిష్కరణం చేస్తూ ఈ విధంగా ఉపన్యసించిరి: "ఇండొనీషియా రిపబ్లిక్ అవతరణతో నవ ఆసియాచరిత్రలో ఒక నూతన సామ్రాజ్యం ప్రారంభం అయింది. ఈ సంఘటన కోటానుకోట్ల ప్రజల మనస్సులను ఉత్తేజపరచగలదనీ, ముడుచుకొనిపోయిన మనస్సులు విచ్చుకొని కొత్త ఆశయాలను కొత్త భావాలను స్వీకరించగలవనీ ఆశిస్తున్నా"నని ఆయన చెప్పిరి.

"నేటినుండి ఇండొనీషియా స్వతంత్రం అవుతుంది. ఇండొనీషియాపై సార్వభౌమత్వము ప్రజలపరం అవుతుంది. ఇది చారిత్రాత్మకమైన పర్వదినం. ఈ సందర్భాన మా హృదయాలు ఆనందోత్సాహాలతో పంథరించి అనవసమే గాక గడచిన నాలుగేళ్లలోను మాకు అండగా నిలచి ఎన్నో బాధ్యకష్టసమయాలలో ఆదుకొన్న సోదర ఆసియారాజ్యాలయెడ కృతజ్ఞతతో ముప్పిరిగొని యున్నవి. బహుశా ఆ కష్టదినాల్లో నేగనక ఆసియారాజ్యాలు మాకు తోడ్పడి యుండక పోయినట్లయితే, ఇండొనీషియా ఇప్పటికీ అశాంతితో కొట్టుకొని ఉండేదేమో ఎవరు చెప్పగలరు? ఇండొనీషియాలో ఉభయపక్షాలకు రాజీ కుదర్చడానికి రెండుసార్లు తమ నాయకులతో శ్రేష్ఠులైనవారిని పంపి రాయబారసహాయం చేసిన బ్రిటిష్ ప్రభుత్వానికికూడా వందనములు అర్పించుకొనుచున్నాము."

అందరికన్న భారతప్రధాని పండిట్ నెహ్రూకు మేము ఎక్కువగా ఋణపడియున్నాము. కృతజ్ఞతాగౌరవాలైన కోట్లకొలది ఇండొనీషియా ప్రజల అభినందనలను ఆయనకు అందజేయగోరుతున్నాము. మా ప్రభుత్వానికీ మా నాయకులకు నిష్పక్షపాతియై ఉచితమైన ఎన్నివిధాల ఆయన చేయూతగా వాడోడు ఇచ్చాడు.

ముందుకాలం చాలా చిక్కు అయినది, దీర్ఘ పారతంత్ర్య ఫలితంగా సంక్రమించిన సమస్యలతో మార్గం ఆకీర్ణమై ఉన్నది. పరిపాలనా యంత్రాన్ని నిర్వహించడానికి అనుభవజ్ఞులైన ఉద్యోగులు తగినంత మందిలేరు. అయినా ఆసియారాజ్యాల సహకారంతో ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించగలమన్న విశ్వాసం మాకు ఉన్నది."

శాంతి భద్రతల రక్షణ సమస్య

రక్షణ మంత్రి అభయం

జకర్తా (బటేవియా) డిసెం 26:— ఇండొనీషియా సెరికట్ (సంయుక్త ఇండొనీసియా) రక్షణమంత్రి అయిన జోగ్జకర్తా సుల్తాన్ హామెంకో బువనో నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ అధికార ప్రదానం శాంతియుతంగా జరగటానికి తగిన చర్యలన్నిటినీ తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చాడు.

నేటిరాత్రి బటేవియా రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ఈ క్రింది ప్రకటన చేశాడు:—

"ప్రభుత్వంలోనూ, సైన్యంలోనూ, పోలీసులలోనూ ఉన్న అధికారమంతా అధికార ప్రదానం శాంతియుతంగా జరిగేట్లు చేయటానికి ఉపయోగించబడుతుంది. శాంతికి ఎక్కడ భంగం కలిగినా వారు తక్షణం తగిన చర్య తీసుకోగలరు. అవసరమయితే ఆయుధాలను ఉపయోగించటానికి కూడా వెనకాడరు. అయితే అటువంటి అవసరం రాదనీ, ఇండొనీసియా సెరికట్ అవతరణ శాంతియుతంగానే జరుగుతుందనీ ఆశిస్తున్నాను.

దేశానికి అధికారంవచ్చి స్థిరపడేలోపుగా, దేశం స్వతంత్రం కావటం ఇష్టంలేనివాళ్లూ, స్వార్థపూరితశక్తులూ భద్రతాభంగంచేసే అవకాశం ఉన్నది. శాంతి భంగపడి, దేశక్షేమానికి ప్రమాదం కలిగేట్లయితే తక్షణం తగుచర్య తీసుకుంటేందుకు వెనకాడుద్దని సేనలకు నేను హెచ్చరిక చేస్తున్నాను.

ప్రజలు ప్రభుత్వంతో సహకరించి స్వాతంత్ర్యోత్సవాలను హృదయపూర్వకంగా జరుపుకోవాలని కోరుతున్నాను. అధికారప్రదానం జరిగినవెంటనే ముఖ్య పరిశ్రమలన్నీ యథారీతిగా చేయాలి. ఆర్థిక జీవితానికి దెబ్బకొట్టటం, ధరలు పెంచటం మొదలైన చర్యలు నేరాలుగా పరిగణించబడి తీవ్ర శిక్షలు విధించబడతవి."

రిపబ్లిక్ సేనల అధికార స్వీకరణ

బటేవియా నగరమంతటినీ రిపబ్లిక్ సేనలు స్వాధీనపరచుకున్నవి. నేటి రాత్రినుంచి డచ్చి సేనలు తమ బారక్సును వదలి రాకూడదని ఆజ్ఞాపించబడినవి.

కొందరు డచ్చి స్త్రీలూ, పిల్లలు ఆందోళన పడుతున్నారు. రక్షణమంత్రి సుల్తాన్ బువనో, జాతీయ సంఘాధ్యక్షుడు మహమద్ రాంలు వీరి భయాన్ని తొలగిస్తూ, ఇండొనీసియాలో ఉండే డచ్చి ప్రజలు అతిథులని ప్రకటించారు.

'ద్వివర్ణ' పతాకం

నగరమంతా మహోద్భుతంగా అలంకరించబడ్డది. జకర్తా అన్న పేరుతో యిది సెరికట్ రాజధాని అవుతుంది. రిపబ్లిక్ పతాకంలో వున్న రెండు రంగులు— తెలుపు, ఎరుపు, నగరంలో ఎక్కడ చూసినా ప్రత్యక్షమౌతున్నవి. అన్ని ఇళ్ళమీదనూ జండా కర్రలు పాతి, సమయం రాగానే జాతీయపతాకమైన 'ద్వివర్ణ'ను ఎగరవేయటానికి సన్నాహాలు చేయబడినవి.

రేపు ఎల్లుండి సెలవులుగా ప్రకటితమైనవి. మిలిటరీ గవర్నర్ కల్నల్ యాహ్యా-నాయకత్వాన రిపబ్లిక్ సేనలు పహారా తిరుగుతూ అవాంతరాలు రకుండా చూస్తున్నవి.

బటేవియా ఇండొనీషియన్ల వశం

బటేవియా, డిసెంబరు 27: ఇండొనీషియన్ సేనలు నేడు అధికార దత్తతకు కొన్నిగంటలు పూర్వమే రాజధాని బటేవియాను స్వాధీనపరచుకున్నవి.

మణిపూర్ మహారాజుకు వార్షికం

షిల్లాంగ్, డిసెంబరు 27: మణిపూర్ మహారాజుకు 3 లక్షల రూ॥ వార్షికం ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని తెలియుచున్నది.

బటేవియాకు బ్రిటిష్ కమీషనర్ జనరల్ రాక

సింగపూర్, డిసెంబర్ 27: ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ కమీషనర్ జనరల్‌గా ఉన్న మాల్కం మక్డొనాల్డు, ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవములలో పాల్గొనుటకు యివ్వాళ బటేవియా వస్తున్నారు.

ఇండొనీషియా-ఇండియా రాయబార సంబంధాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 27: భారత ప్రభుత్వము ఇండొనీషియా రిపబ్లిక్కు అన్యోన్యము రాయబారులను నియమించుకొనుటకు నిశ్చయించినదని భారతప్రభుత్వ విదేశ వ్యవహారశాఖ ఈవేళ ప్రకటించినది.

ఇండొనీషియా జాతీయ పతాకం సింగపూర్ ప్రభుత్వ నిషేధం

కౌలాలంపూర్, డిసెంబరు 26: ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో రేపు సింగపూరులో ఇండొనీషియా జాతీయపతాకమును ఎగరవేయుటకు సింగపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరించింది.

సింగపూర్‌లోని ఇండొనీషియా రిపబ్లిక్ ప్రతినిధి, తమ జాతీయ జెండాను ఎగురవేసుకొనుటకు అనుమతించవలసిందిగా కోరగా, ఇండొనీషియాయెడ తనకు సానుభూతి ఉన్నదనీ, మీ కోరికమన్నించలేమని అధికారులు తెలిపారు.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించగానే, కమ్యూనిస్టు చైనా జెండాను ఎగురవేసుకోనివ్వ వలసిందిగా చైనావారు కోరారు, వారి కోరికకూడా నిరాకరింపబడింది.

కార్ల్‌మార్క్స్ మనమని మరణం

పారిస్, డిసెంబర్ 26: కార్ల్‌మార్క్స్ మనుమడు, జీన్ లాంగ్వెట్ సోషలిస్టుపార్టీ నాయకుడు అయిన మార్సెల్ లాంగ్వెట్ ఈవేళ యిక్కడ 72వ ఏట చనిపోయెను. ఆయన పత్రికా రచయిత; పార్లమెంటు వ్యవహారాలను గురించి పత్రికకు వ్రాస్తూ ఉండేవారు.

ఇండోనీషియా ప్రధానామాత్యుడు డా॥ మొహమ్మద్ హట్టా (ఎడమనుంచి రెండవవారు), ఆయన సతీ (కుడిచివర ఉన్నావిడ) ఈజిప్టులోని భారతరాయబారి ఎ. ఎ. ఎ. ఫైజీ ఆయన సతీ కైరోలో మొన్న నవంబరులో స్వాగతసత్కారాలు చేసినప్పటి దృశ్యం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, G. T. Madras.

కటక్‌లో సూర్య కుమారి పాటకచ్చేరి

ఆంధ్రతుపానుబాధితులకు సహాయ ధనసేకరణ

కటక్, డిశెంబరు 28: ఆంధ్రతుపాను బాధితులకు సహాయధనసేకరణ నిమిత్తం పర్యటనచేస్తున్న శ్రీమతి టి. సూర్య కుమారి నిన్నరాత్రి ఇక్కడచేసిన పాట కచ్చేరికి ఒరిస్సాగవర్నరు అసఫ్‌అలీ అధ్యక్షత వహించినారు. మద్రాసు గవర్నరు తనకు వ్రాసిన ఉత్తరాన్ని పురస్కరించుకొని తాను త్వరలో సహాయనిధి విరాళముల కోసం విజ్ఞప్తిచేయనున్నానని, అసఫాలీ చెప్పారు. శ్రీమతి సూర్యకుమారి గానం అమోఘంగావున్నదనీ, అయితే తనస్నేహితుడైన టంగుటూరి ప్రకాశంగారికి ఆమె దగ్గిరబంధువవటంచేత తానీముఖస్తుతి మాటలు చెప్పటంలేదనీ, నిజంగానే సూర్యకుమారి తివ్రశావణ్యమైన కంఠస్వరంచేత సంగీతంలో నాయకత్వంవహించటానికి అర్హురాలనీ, అసఫాలీ పొగడుతూ మాట్లాడారు. ప్రాచీన భారతసంగీత సంప్రదాయం ఇంకా ఉచ్ఛదశలోనే ఉన్నందుకు తాను సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

చీఫ్ జస్టిస్ బి. కె. రాయ్, ఆయన సతీమణి, జస్టిస్ జగన్నాధదాసు, ఆయన సతీమణి మున్నగు ప్రముఖులు కచ్చేరికి విచ్చేశారు. స్వ. వి.

రేడియో ప్రోగ్రాములు

డిసెంబరు 30 శుక్రవారం

మద్రాసు (ఏ)

7 స్వాగతము 7-30 ఎస్. శివంతల. 8-15 ఉదయసంగీతము (రి.) 8-50 ఢిల్లీ వార్తలు. 12-30 ఎస్. సరోజిని. 1-40 శ్రోతలు కోరినపాటలు (రి.) 2-10 ఢిల్లీ వార్తలు. 4 ఢిల్లీ వార్తలు. 5-30 సంగీతోత్సవం. (ఎలక్ట్రికల్ రికార్డింగు) 6-20 కె. అరుణాచలం. 7-30 గీతమంజరి (రి.) 7-45 జంత్ర సమ్మేళనము. 8 సంగీతోత్సవము (రి.) 9-30 ఢిల్లీ వార్తలు.

మద్రాసు (బి)

7-0 వార్తలు 7-15 పన్నపక్కడివింక ట్రామయ్యర్ (రి) 7-45 (ఎ) వలె 8-50 టి. పెరుమాళ్ నాయుడు క్లారినెట్ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వలె 1-50 వార్తలు 2-0 శేషు ఫు నిలము విద్యాంసుడు 2-15 వి. ఎల్. వేదగిరి వి. ఎల్. జానకిరాం వయొలిన్ వీణ 2-45 కదంబము (రి) 4-0 కె. గోపాలస్వామి చెట్టి 4-30 (ఎ) వలె 5-30 (ఎ) వలె 6-20 సాయంసంగీతము (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము 8-0 మద్రాసు (ఎ) వలె 9-30 సంగీతోత్సవం.

విజయవాడ

7-0 వార్తలు 7-15 డి. కె. పట్టమ్మాళ్ (రి) 7-30 మల్లాది శ్రీరామమూర్తి 8-15 మల్లాది శ్రీరామమూర్తి 8-50 గీతావళి కె. రామరత్నం, కె. మనోరమ 1 వారావసనము. 1-40 వాద్య సంగీతము (రి) 1-50 వార్తలు. 4-0 చిత్రవాణి (రి) 5-30 మదరాసు (ఎ) వలె. 6-30 గీతావళి: కె. రామరత్నం కె. మనోరమ. 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7-0 వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 చిత్రవాణి (రి) 7-45 గ్రంథ విమర్శ: కె. వీరభద్రరావు. 8-0 మద్రాసు (ఎ) వలె. 9-15 చిత్రవాణి (రి) 9-30 మద్రాసు (బి) వలె.

హైదరాబాద్

7-30 ఖరీ అబ్దుల్ బారీ. 7-45 అజీ ఇస్టిన్. 7-50 సయ్యక్ హుస్సేన్ పార్టీ. 8-20 కంభంపాటి అక్కాజీరావు వీణ. 8-50 వార్తలు. 9-15 పిల్లలకార్యక్రమం. 12-30 పంచీ (రి). 1-0 కామిని (రి). 1-40 జంత్ర సమ్మేళనం (రి) 1-50 వార్తలు. 5-0 కముంతలాబాయి. 5-15 సయ్యద్ హుస్సేన్ పార్టీ. 5-30 అబ్దుల్ వహూర్. 5-40 కముంతలాబాయి 6-30 గ్రామస్థుల కార్యక్రమము. 7-0 వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-40 జి. సూర్యప్రకాశరావుగారి ప్రసంగము (టీచర్). 7-50 అబ్దుల్ వహూర్. 8-30 కముంతలాబాయి. 8-45 సయ్యద్ హుస్సేన్ పార్టీ. 9-15 అబ్దుల్ వహూర్. 9-35 కముంతలాబాయి. 9-55 కంభంపాటి అక్కాజీరావు వీణ. 10-25 ఎస్. ఎస్. సుబ్బలక్ష్మి (రి). 10-35 కంభంపాటి అక్కాజీరావు వీణ.

న్యూయార్కు మాడి

న్యూయార్కు, డిసెంబరు 27:

మార్చి 30.68/30 68 మే 30.46/30.46 జూలై 29 81/29 82 అక్టోబర్ 28 40/28.40 డిసెంబరు 28.29 / 28 29 మార్చి 28.18 బిడ్ 28 20 ఆస్క్‌డ్ మే 28.08 బిడ్ 28.10 ఆస్క్‌డ్

బిడ్లింగ్	బోంబాయి	31 43
మార్చి	(గరిష్టధర)	30.17
	(కనిష్ఠ ధర)	30.66

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	30 68
,, ముగింపు	వెల	30.68

అఖిలభారత సినిమా ఉద్యోగుల మహాసభ జరుపుటకు నిర్ణయం

ఆంధ్రరాష్ట్ర సినిమా ఉద్యోగుల మహాసభ తీర్మానాలు

తమ అవసరాలను గురించి, ప్రభుత్వానికీ యజమానులకూ విజ్ఞప్తులు

విజయవాడ, డిసెంబరు 26: ఆంధ్ర సినిమా ఉద్యోగుల నాల్గవ వార్షిక మహాసభ ప్రతినిధులు నేడు కె. యస్. గోపాలకృష్ణగారి అధ్యక్షతను సమావేశమై, త్వరలో అఖిల భారత సినిమా ఉద్యోగుల మహాసభను ఏర్పాటు చేయుటకు, అట్టి సభ ప్రథమ సమావేశమును త్వరలో విజయవాడలో జరుపుటకును తీర్మానించిరి.

ముందు టి. యస్. సుందరరావు నాయుడు, రాళ్ళబండి కుటుంబరావుగారల మరణములకు సంతాపము తెల్పుచూ తీర్మానించిరి. ఆ తిరువాత డా॥ రామలింగారెడ్డి సూచనలను, విభజన సంఘమువారు ముఖ్యనిర్ణయములను చేయుటలో శిరసా వహింపవలెనని కోరిరి.

సినిమా ఉద్యోగులు ముప్పది నెలల క్రిందట తమ కష్టనిష్ఠూరములను తెలియజేయుచూ, కొన్ని సౌకర్యములకై యజమానులకు విజ్ఞప్తి చేసికొనిరనియు, ఆ విన్నపము ఈ నాటికిని యజమానులచే మన్నింపబడలేదనియూ, యజమానులు సత్వరమే ఉద్యోగులతో కలసి పరిష్కార ప్రయత్నము చేయవలెననియూ తీర్మానించిరి. ప్రభుత్వము వారుకూడా ఈ విషయములో తగు శ్రద్ధ వహింపవలెనని కోరిరి.

దరఖాస్తులను చేరిన రెండు నెలలలోగా విచారించి వేయవలసినదిగా లేబర్ ఆఫీసర్లకు రాష్ట్ర ప్రభుత్వము ఆదేశములను పంపవలెనని ఒక తీర్మానము చేయబడెను.

సినిమా ఆపరేటర్ల పరీక్షలకై విజయవాడలో ఒకకేంద్రము నేర్పరుప వలెనని ప్రభుత్వమును సభవారు కోరిరి.

యాజమానులు, ఉద్యోగు లందరకునూ, కలవు, జీతము, విశ్రాంతికి సంబంధించిన వసతులను కల్గింపవలెననియూ, ప్రభుత్వము షాప్ ఎంప్లాయిస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టములు సినిమా ఉద్యోగులకు వర్తింప చేయవలెననియు మరొక తీర్మానము చేసిరి.

నిన్నరాత్రి ఆంధ్ర ఆర్ట్ థియేటర్ వారు, 'తుపాను', 'పత్రికా స్వాతంత్ర్యం' 'జీతగాడు' అను నాటికలను, మహాసభ ప్రతినిధుల కొరకై, వేదూరి ఆంజనేయ శర్మగారి అధ్యక్షతను, ప్రదర్శించిరి. నేడు పసల సూర్యచంద్రరావుగారి అధ్యక్షత క్రింద, వీరేశలింగం బుర్రకథ చెప్పబడెను.

నూతన కార్యవర్గము

మహాసభలో ఈ క్రిందివారు నూతన కార్యవర్గమునకు ఎన్నుకొనబడిరి:—

అధ్యక్షుడు :—పి. ఆర్. పి. శర్మ; ఉపాధ్యక్షులు :—కె. యస్. యస్. స్వామి జి. భీమారావు; కార్యదర్శి :—యస్. పి. శర్మ; సంయుక్త కార్యదర్శి :—యస్. రామచంద్రరావు; ఆర్గనైజర్లు :—జి. వి. యస్ శాస్త్రి, యం. బాబ్జి, కె. చక్రధరరావు; కోశాధికారి :—డి.వెంకటేశ్వర్లు.

నీటివసతి సహకార సంఘస్థాపన

గుంటుపల్లి రైతుల అధికోత్పత్తి ప్రయత్నము

విజయవాడ, డిసెంబరు 26: ఈ తాలూకా గుంటుపల్లి గ్రామములో రైతుల నీటివసతి సహకార సంఘము ఈనెల 7న స్థాపింపబడినది. 24న విజయవాడ స్పెషల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్. రామారావు నాయుడుగారు ఈ సంఘమునకు ప్రారంభోత్సవము జరిపిరి.

ఈ సంఘపు ఆధ్వర్యమున రెండు 170 అశ్వశక్తి [హెచ్. పి] గల నీటిని లాగు ఇంజన్లు, ఒక 70 అశ్వశక్తి ఇంజను,కృష్ణానదినుంచి నీటిని ఐదువేల ఎకరములకు సరఫరాచేసి, దాదాపు 7500 టన్నుల వడ్లను ఉత్పత్తిచేయ తోడ్పడగలవు. భారతదేశంలోని ఇట్టి సంఘములలో ఇదియే పెద్దది.

సెన్నరాష్ట్ర సహకారసంఘముల రిజిస్ట్రార్ జె. సి. రియూల్ ఈక్రిందివారిని, ఈ క్రొత్త సహకారసంఘ కార్యవర్గ సభ్యులుగా నియమించిరి. అధ్యక్షుడు:— పి. వెంకటసుబ్బయ్య; కార్యదర్శి:—జి శివరామశాస్త్రి; సభ్యులు:— వి. సీతారామస్వామి, కె.వీరయ్యచౌదరి, జె.బాపయ్య, సె. హెచ్. వెంకయ్య, జి. బాపయ్య, సి. హెచ్. మల్లిఖార్జునరావు, కె. నరసింహారావు, కృష్ణయ్యగార్లు. (స్వ. వి.)

పొన్నూరు సబ్ తాలూకాలో తుపాను వరదల నష్టం

పరిశీలనానంతరం అంచనాలు

పొన్నూరు, డిసెంబరు 21: పరిశీలన అనంతరం అధికార అంచనాప్రకారం యీ సబ్ తాలూకాలో, యిటీవలి వరదలవలన పదివేల ఎకరాలలోని వరిపైరుకు కొంత దెబ్బతగిలినట్లు తెలిసింది.

ఎకరమునకు రెండు బస్తాల ధాన్యము నష్టమయినట్లు, అందువలన మొత్తంనష్టం షుమారు మూడులక్షల, యిరువది వేల రూపాయలని అంచనావేసిరి.

పసుపు, జొన్న మొదలయిన మెట్ట పైరులకు బహుస్వల్పమైన నష్టము మాత్రమే సంభవించినట్లు తెలిసినది.

(స్వ. వి.)

తుపాననిధికి హిందూపురం యువకుల సహాయం

హిందూపురం, డిసెంబరు 21: ఆంధ్రదేశ తుపాననిధికి విరాళములు వసూలు చేయుటకై ఏర్పాటయిన యువకుల సంఘ యాజమాన్యమున నిన్నరాత్రి ప్రభాత్ టూరింగు టాకీసులో 'శక్తిర' చిత్ర రెండు ప్రదర్శనములు నిధి సహాయార్థం ప్రదర్శించబడెను. సంఘం అధ్యక్షుడు కట్టు లక్ష్మీనారాయణయ్య ఉపాధ్యక్షుడు జయం ఆనంద కృష్ణమూర్తి, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, యస్. ఆర్. రామకృష్ణగార్లు కృషివల్ల సుమారు రూ750/-లు వసూలైనట్లు తెలిసినది. ప్రదర్శనమునకు ప్రత్యేకాహ్వానముపై విచ్చేసిన పెనుకొండ డిప్టీకలెక్టరు మాసిలామణిగారు సంఘసభ్యుల నభినందించిరి.

(స్వ. వి.)

చెంగల్పట్టుజిల్లా 9-వ వ్యవసాయ మహాసభ

30-12-49 మీంజూరులోజరుగును

చెంగల్పట్టుజిల్లా 9వ మహాసభ పొన్నేరి తాలూకా మీంజూరు గ్రామములో యీ డిశెంబరు నెల 30-12-49 తేది శుక్రవారము ఉదయం 9 గంటలకు మాజీ ప్రధానామాత్యులు గౌ॥ శ్రీ ఓ. పి. రామస్వామిరెడ్డిగారి (ఎం. ఎల్. సి) అధ్యక్షతను జరుగును. ప్రధానామాత్యులు గౌ॥ పి. యస్. కుమారస్వామిరాజాగారు మహాసభను ప్రారంభింతురు.

మద్రాసుకు ఇలాకా మంత్రి గౌ॥ ఎం. భక్తవత్సలంగారు వ్యవసాయ వస్తుప్రదర్శనమును ప్రారంభింతురు.

వ్యవసాయమంత్రి గౌ॥ ఎ బి. శెట్టిగారు శ్రీ శ్రీ॥ శే॥ ముత్తురంగ మొదలార్యరు ఛాయాపటము ఆవిష్కరించెదరు. శ్రీ డి. రామలింగారెడ్డిగారు పతాకోత్సవము జరిపెదరు.

చందూరు షష్టి సారస్వత సభలు

చందూరు, డిసెంబరు 28: చందూరులో ఈనెల 31వ తేదీ శనివారము సాయంత్రము నాల్గుగంటలకు సారస్వత సభలు జరుపుటకు నిర్ణయింపబడినది. ఈ సారస్వత సభలలో తెలంగాణము నందలి ప్రముఖ సాహిత్యోపాసకులందరు పాల్గొనెదరు. సుప్రసిద్ధ కవులు, పండితులు అయిన ఆంబటిపూడి వెంకటరత్నముగారు గోలకొండ పత్రికా సంపాదకులు నరోత్తమరెడ్డిగారు ఈ సభలకు అధ్యక్షత వహించెదరు.

ఈ సభల సందర్భమున 'సాహితీ మేఖల' వ్యవస్థాపక, ఆంధ్రసారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి, భాషాసేవాపరాయణులైన పులిజాల హనుమంతరావు గారికి సన్మానముకూడ జరుగగలదు. ఈ సభలకు ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావు పంతులు గారు కూడ వచ్చెదరు.

ఏకాంబర కుప్పంలో మశూచక వ్యాధి

నగరి, డిసెంబర్ 27: ఇచ్చటికి సమీపమునగల ఏకాంబర కుప్పం గ్రామంలో గత 15 రోజులనుండి మశూచికవ్యాధి ప్రారంభమై 50 మందికి సోకి 20 మంది వరకు మరణించారు. వ్యాధి రోజురోజు పెరుగుచున్నదని, ప్రజలు చాల భయపడుచున్నారని తెలిసినది. (స్వ. వి.)

కాంగ్రెసు నియమావళి సక్రమ ఆచరణ

గుం. జి. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశ సూచనలు

గుంటూరు, డిసెంబరు 23: ఈ జిల్లా కాంగ్రెసు నేతల సమావేశమొకటి నిన్న నిచ్చట ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుడు బాచిన సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశమునకు జిల్లాలోని అన్ని ప్రాంతాలనుంచి 200 మందికి పైగా హాజరయ్యారు.

మొదట అధ్యక్షుడు ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేటు సభ్యత్వమునకు స్థానికసంస్థల తరపున కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకొనబడిన సభనం రామసుబ్బారావుగారిని అభినందిస్తూ తీర్మానం ప్రతిపాదించారు, కల్లూరి వీరయ్య, వస్థూరి అప్పయ్య కొనరాజు అమ్మన్నయ్యగార్లు రామసుబ్బారావు గారి ప్రజాసేవను ప్రశంసించారు. తర్వాత కాంగ్రెసు నూతన నియమావళి యందలి నిబంధనలతో గాని దాని ఆశయ, ఆదర్శములతో గాని ఎలాంటి నిమిత్తము లేకుండా పెట్టుబడిదారులు కొందరు జాతీయ కాంగ్రెసును హస్తగతం చేసుకోవాలనే తలంపుతో సభ్యుల ఇష్టా ఇష్టములతో నిమిత్తం లేకుండా, అర్హతా కార్యకర్తా సభ్యులనుచేర్పించుటలో గల ప్రమాదమును కాంగ్రెసు అధిష్టానవర్గమువారి దృష్టికి తెచ్చేందుకే ఈ సమావేశము ఏర్పాటు చేయబడిందని అధ్యక్షుడు వివరించారు. పిమ్మట కాంగ్రెసు నూతన నియమావళి రచించుటలో గల ఆశయాలు, అమలుజరుగుటలో జరుగుచున్న లోపాలు వివరించుచూ,సక్రమంగా అమలు జరుగుటకు అనుసరించదగు సూచనలతో చేయబడిన ఒక తీర్మానమును ధరువూరి వీరయ్యగారు ప్రతిపాదించారు.

తీర్మానంలో చేసినసూచన లిట్లున్నవి:

అర్హతా సభ్యత్వం: ప్రమాణంపై సంతకంచేసి రూపాయి చెల్లించిననాటి నుండైన కనీసం ఖద్దరు ధరించడం ప్రారంభించాలి, ఈ విధంగా అర్హతాసభ్యత్వం పొందవచ్చును. ఇట్టివారినందరినీ ఆయా ప్రాథమిక పంచాయితీ ఎన్నికల సందర్భంగా ప్రజల సమక్షంలో ఎన్నికాధికారి పరిశీలించి రిపోర్టుచేయవలయును.

కార్యకర్తసభ్యత్వము: 1947 ఆగస్టు 15 ముందు కాంగ్రెసు నడిపించిన ఏ ఒక్క పోరాటములోనయినా పాల్గొని జైలుశిక్ష లనుభవించినవారున్నూ, ఈరోజు వరకు కాంగ్రెసు సంఘాలలో సభ్యత్వం వున్నట్టువంటివారున్నీ, కాంగ్రెసు ప్రచారకులుగా నున్నట్టివారున్నీ, కాంగ్రెసు రాజకీయ ఆశయమే తమ ఆశయంగాగల కాంగ్రెసు అనుబంధ సంఘాల కార్యకర్తలు, ప్రచారకులున్నూ, నిర్మాణ కార్యక్రమ సంఘాల (అనగా నయీ తాలీం విద్యా ప్రచారం, ఖాదీ అభివృద్ధి ప్రచారం, హిందీ ప్రచారం) యందు పనిచేయుచున్నట్టి కార్యకర్తలు, ప్రచారకులు, ఆయాసంస్థల అధ్యక్ష కార్యదర్శులచేత గుణపత్రముల పొందినవారు కార్యకర్త సభ్యత్వం పొందవచ్చును. ఈ అర్హతలుగలవారి జాబితానుతయారు చేయవలయును. తయారుచేయుటలో సభ్యులుగా చేరదలంచినవారు దాఖలుచేసుకొన్న రికార్డులను పరిశీలించి కార్యకర్తలుగా నుండదగు జాబితాను రాష్ట్ర కాంగ్రెసు తయారుచేయవలయును. ఈ అర్హతలుగల వారినుండి కాంగ్రెసు క్రమశిక్షణకు గురిచేయబడినవారిని తొలగించవలయును."

తీర్మానంపై పుల్లెల రత్తయ్య, పాతూరి రామచంద్రరావు, ఏ.ఎస్. ఆర్. కృష్ణ, సభనం రామసుబ్బారావు, గోనుగుంట్ల బ్రహ్మయ్యగార్లు మాట్లాడారు.

ఈ విషయమై సభవారి అభిప్రాయములను, రాష్ట్రకాంగ్రెసు సంఘమునకూ, అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు, నెహ్రూ, పటేలు, రాజన్‌బాబు మొదలయిన అగ్రనాయకులకు నివేదించుటకు బాచిన సుబ్బారావుగారు కన్వీనరుగా ఒక ఉపసంఘమును నియమించడమైనది.

పిమ్మట ఇటీవల జరిగిన జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా బహిరంగ ప్రచారం చేసిన కాంగ్రెసువారిపై చర్యతీసుకొనుట అవసరమని ఒక తీర్మానము,స్వరాజ్యయోధులకు భూముల నిచ్చుటలో న్యాయప్రమాణలకు గురియైన, అవమానకరంగా తయారయిన ప్రస్తుత విధానమునేఎత్తివేయుటో, లేక గౌరవప్రదంగా సత్వరమే భూములు లభ్యపడగల ఆచరణయోగ్యమైన విధానమును అమలుపెట్టుటో నిర్ణయించవలసిందిగా మద్రాసుప్రభుత్వమును ఈ సభవారు కోరుచూ ఒక తీర్మానము, 1950 జనవరి 26 లోగానే వివాదరహితమైన ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్ర అవతరణకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా కాంగ్రెసు అధిష్టానవర్గాన్ని, కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాలను కోరుతూను,వివాదగ్రస్తప్రాంతాలను డి. లిమిటేషను కమిటీకి వదలవలసిందిగా కోరిన ఆంధ్ర కాంగ్రెసు సంఘ తీర్మానాన్ని ఆమోదిస్తూనూ ఒక తీర్మానము చేశారు.

తూర్పు పాకిస్థాన్‌లో హిందువుల స్థితి

తూర్పుబెంగాల్ ప్రభుత్వ ప్రకటన

డక్కా, డిసెంబరు 25: తూర్పు పాకిస్థాన్‌లో హిందువులను హింసించడం, అందునిమిత్తం వారు ఇండియాకు వలస పోవడం ఈ మొదలైన వార్తలన్నీ పచ్చి అబద్ధాలని నేడు తూర్పు బెంగాల్ ప్రభుత్వం నేడొక ప్రకటనచేస్తూ, ఈ ప్రచారాన్ని చూచి బయటి ప్రపంచం ఎంతమాత్రం మోసపోవదని ఉద్ఘాటించింది.

వారు జారీచేసిన ప్రకటనలో ఇట్లా వున్నది:

కొన్ని రోజులుగా భారతదేశ నాయకులు తూర్పు బెంగాలులో హిందువులను హింసించడం జరుగుతున్నదని, అందువల్ల వారు కాందిశీకు లౌతున్నారని ప్రచారం ప్రారంభించారు. నిజానికి ఇది అసలు బూజు పట్టిపోయిన విషయం.

ఇండియాలో జరుగుతున్న ఈ ప్రచారానికి ఇక్కడ ఏర్పడిన కొన్ని అంధికారసంస్థలు గూడా వంత పాడు తున్నాయి. అటువంటి వాటిల్లో అల్పసంఖ్యాక రక్షణసమితి ఒకటి.

ఈ ప్రచారం ఎంతటి అసంగతమైన స్థితికి పోయిందంటే తూర్పు బెంగాలులో అసలు వున్న హిందువులసంఖ్య 1 కోటి 17 లక్షలయితే, 15 లక్షలమంది ఇండియాకు తరలిపోగా, ఇంకా 1 కోటి 50 లక్షలమంది హిందువులు ఇక్కడ ఉన్నారని భారతప్రధాని చెప్పేటంతవరకు వెళ్లింది.

పోతే కొన్ని వేలమంది మాత్రమే పశ్చిమబెంగాలు తరలిపోయినా, తిరిగి వారిలో చాలామంది తిరుగివచ్చేశారు.

ఇక ఈ ప్రచారం అంతా ఎందుకు జరుగుతోందో గూడా తెలుసుకోడానికి కొన్ని ఆధారాలు వున్నాయి. అస్సాంలో ఒకవిధమైన చట్టాన్ని ఆ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది. అది జరిగితే అనేకమంది ముస్లింలు ఆ రాష్ట్రం నుంచి కదలిపోవలసి వస్తుంది. వారిని కదిలించడానికి తగిన వాతావరణం ఏర్పాటు చేయడానికే ఈప్రచారం జరుగుతున్నదని అనుమానించవలసి వస్తున్నది.

పాకిస్థాన్ అధీనంలో ఉన్న కాశ్మీరుభాగం

పరిస్థితులు దుర్భరంగా ఉన్నవి

శ్రీనగర్, డిశెంబరు 26: పాకిస్థాన్ ఆధుపత్యంలో వుంటున్న కాశ్మీర్ భూభాగంనుంచి తప్పించుకొని వస్తూ వున్న ముస్లింలసంఖ్య నానాటికి ఎక్కువౌతున్నది.

వీరిలో చాలామంది ముస్లిం మహాసభ సభ్యులుగూడా వున్నారు. ఆజాద్ కాశ్మీర్‌లో పరిస్థితులు భరింప శక్యం కాకుండా వున్నాయి. కాబట్టి తాము ఇట్లా తరలివచ్చామని, ఇంకా చాలా మంది పాకిస్థానులోకి దూసుకుపోతున్నారని, చేతనయినవాళ్లంతా జమ్ము కాశ్మీర్ సంస్థానంలోకే రావాలని అనుకుంటున్నారని వారు వెల్లడిచేశారు.

ఈ వచ్చినవారిలో వర్తకులు,కూలీలు, సామాన్య సంసారులు అంతావున్నారు. వీరు చెప్పేకథలు చాలా హృదయవిదారకంగా వుంటున్నాయి. కాశ్మీరీల పలుక్కుల నేవి లేకుండా చెయ్యాలని అక్కడ పాకిస్థాన్ ఒక ఉద్యమం లేవదీసింది. దీనిలో వీరిపని త్రాహి త్రాహియై పారివచ్చారు.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో బ్లాక్ మార్కెట్టు అంతులేకుండా జరుగుతున్నది. తినడానికి గింజలు పుట్టడంలేదు. ఎంత ధరపెట్టినా గుడ్డ అనేది దొరకడంలేదు. దీనితో దొంగతనాలు ఎక్కువైనాయి. సాయంకాలంగావచ్చి దుండగీల్లు పట్టపగలే బందిపోట్లు చేస్తున్నారు. హత్యలవిషయం చెప్పనక్కరలేదు.

హిందూ మహాసభ పేరు మార్పు

కలకత్తా, డిసెంబరు 26: అలిండియా హిందూమహాసభ అన్న పేరును అఖిల భారతీయ హిందూమహాసభగా మార్చడానికి మహాసభ ఈ వేళ నిశ్చయించింది.

మహాసభ ఈ క్రింద చెప్పిన చతుర్విధ లక్ష్యాల కోసంపాటు పడుతుందని సభికులు నిర్వచించారు:—

అఖండ హిందూస్థాన్ స్థాపన; స్వజాతి సంస్కృతి సంప్రదాయానుసారంగా అచ్చమైన ప్రజాస్వామిక వ్యవస్థను స్థాపించడం; పర్యవసానంగా సమాన హక్కులూ సమానావకాశాలూ సమాన బాధ్యతలు అనుభవించేలాగు, సామాజిక వ్యవస్థను సంస్కరించడం; సత్వ క్తిమర్యాద, నాక్, సమావేశ, ఆరాధన, ఆలోచనా స్వాతంత్ర్యాలు, సమస్తజనులకు లభింపచేయడం; హిందీని జాతీయభాషగా స్థాపించటం.

ఆంధ్రవిద్యార్థి ఒలింపైడ్ పోటీలు


చక్కనిఏర్పాట్లు: ఇంతవరకూ జరిపిన పోటీల వివరాలు

విజయవాడ, డిసెంబరు 25: ఎస్. జి. రంగాగారు నిన్న ప్రారంభించిన ప్రథమాంధ్ర విద్యార్థి ఒలింపైడ్ ఆటలపోటీలు సక్రమంగా జరుగుతున్నాయి. విజయవాడ మునిసిపల్ రోడ్డు మీదుగల వసువు మైదానానికి 15 ఎకరాల మైదానంలో ఇవి జరుగుతున్నాయి. ఆటలలో పాల్గొనేవారికి మైదానంలోనే వసతులు కల్పించారు. సేవాదళ వాలంటీర్లు నిర్వహణలో తోడ్పడుతున్నారు. టిక్కెట్లు పెట్టినప్పటికీ ప్రేక్షకులు వేలకొలది వస్తున్నారు. మైదానంలో ఎస్పైర్ ఆఫీసు పోస్టల్ శాఖవారు ఏర్పాటు చేశారు.

ఇంతవరకు జరిగిన చెడుగుడు పోటీలలో మాలక్ష్మి మెమోరియల్ విజయవాడజట్టు కాకినాడ వై. శేషగిరిరావు జట్టును ఓడించింది. ఉప్పలూరు కృష్ణ జట్టు నెల్లూరు నిమ్మగద్ద జట్టును గెలిచింది. బాపట్ల హిందుస్థ జట్టును తోటలూరు గన్నేవరం క్లబ్బు జట్టు ఓడించింది. ఏలూరు కొవనారాయణ జట్టులో గుంటూరు ఆంధ్ర కేసరి జట్టు ఓడిపోయినది. ఇంటుపల్లి నాగేశ్వరరావు జట్టుతో పోటీచేసిన నెల్లూరు యంగ్‌స్టార్సు జట్టు ఓడిపోయాయి.

బాడ్‌మింటన్ పోటీలలో కాకినాడ పి.క్లబ్. కాలేజిజట్టుపై నందిగామజట్టు, విజయవాడ వి. ఆర్. యం. జట్టుపై, గుంటూర్ హిందూకాలేజి జట్టు, విజయవాడ స్టూడెంట్ గోష్ఠి జట్టుపై విజయవాడ జి. యమ్. హెచ్. స్కూల్ జట్టు, చీరాల హెచ్. యం. యస్. టీముపై కె నరసింహారావు జట్టు కాకినాడ పి. ఆర్. కాలేజిజట్టుపై విజయవాడ ఫండ్సు యూనియన్ క్లబ్బు, తుని స్టూడెంట్సు కాంగ్రెస్ అసోసియేషన్ వారిపై విజయవాడ కెంకర్ జట్టు గెలిచారు.

బాస్కెట్ బాలులో విజయవాడ కె. వి. సుబ్రమణ్యం జట్టుపై కాకినాడ వి. వి. యస్. రాజు జట్టు, తెనాలి స్టూడెంట్ కాంగ్రెస్ జట్టుపై ఏలూరు భావనారాయణ జట్టు గెలిచాయి.


ఈ సంవత్సరం జనవరిలో ఢిల్లీలో జరిగిన ఇండొనీషియా మహాసభలో ప్రధానామాత్యుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోపన్యాసం చేసినప్పటి దృశ్యం.

"ఆసియాకు ఇది పర్వదినము"

ఢిల్లీలో ఇండొనీషియా పతాకావిష్కరణ

నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబరు 27: నేటి ఉదయం ఇక్కడ ఇండొనీషియా రాయబార కేంద్రంవద్ద ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవం జరిగి ఇండొనీషియావారి జెండా ఎగురవేయబడినది, వారి జాతీయగీతం పాడబడింది.

ఈ ఉత్సవం కొద్దిసేపే జరిగినా అందులో, ప్రధాని నెహ్రూ, డా. జాన్ మతయి, డా॥ శ్యామప్రసాద ముఖర్జీ, గోపాలస్వామి అయ్యంగారు, ఎన్. వి. గాడ్గిల్, మౌలానా అబుల్‌కలాంఆజాద్, కే. సంతానం, డా. పట్టాభి, బ్రిటిషు హైకమిషనరు సర్ ఆర్చిబాల్డ్ నై, పోలెండు ఇటలీ చైనా బర్మాల రాయబారులూ మొదలైనవారనేకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఈవిధంగా అన్నారు:

"ఎన్నో ఇక్కట్టులను ఓర్చి ధైర్యవంతులూ, ప్రేమపాత్రులూ అయిన ఇండొనీషియా ప్రజలు నేడు స్వతంత్రులవుతున్నారు. ఈరోజు ఆసియా దేశాలన్నిటికీ పర్వదినం ఎంతోకాలం పరపరిపాలనక్రింద ఉండిన ఆసియా దేశాలలోని నూతన పరిణామానికి ఇది చిహ్నం కనుక సాక్షిగా, యావద్భారత ప్రజానీకం పక్షాన ఇండొనీషియా రిపబ్లికుకు అభివాదనం చేస్తున్నాను.

"సుమారు 11 మాసాల క్రితం ఇండొనీషియా అప్పటి పరిస్థితిని గురించి చర్చించడానికి ఆసియా, ఆస్ట్రేలియాల ప్రసిద్ధ ప్రతినిధులు న్యూఢిల్లీలో సమావేశమైనారు. నేడు ఇండొనీషియా ప్రజలు తరించడం వారందరికీ ఆనందం చేకూర్చుతున్నది. ఆసియా కంతకూ చారిత్రికమైన దినమిది ఎందుకంటే నేడు ఒక్క ఇండొనీషియాయే కాక ఆసియా అంతమంతా పైకి వస్తున్నది," అని నెహ్రూ ప్రసంగించారు.

ప్రస్తుతం ఇండియాలాగే ఇండొనీషియాకూడా అనేక కష్టాలు ఎదుర్కోవలసి ఉంటుందని నెహ్రూ హెచ్చరించారు స్వాతంత్ర్యం కష్టాలుపడి, త్యాగాలు చేస్తేగాని లభించదు. ప్రతిదేశంకూడా స్వాతంత్ర్యానికి ముందూ వెనుకాకూడా అగ్నిపరీక్షకు తట్టుకుంటేనేగాని నూతన వ్యవస్థకు పునాది సరిగా ఏర్పడదు. ఇండియా ఇటువంటి అగ్నిపరీక్షలు చాలా చూసింది. అందుచేత త్వరలోనే ఇండొనీషియా రిపబ్లిక్‌లో స్థిరప్రభుత్వం ఏర్పడగలదని తన విశ్వాసంగా నెహ్రూ తెలిపారు.

ఇండొనీషియా ప్రతినిధి ప్రసంగం

మొట్టమొదటగా జెండా ఉత్సవానికి వచ్చినవారికి ఆహ్వానం చెబుతూ ఇండొనీషియా రిపబ్లిక్ ప్రతినిధి డా॥ సుదర్శను ఈవిధంగా మాట్లాడారు:

"నేటినుండి ఇండొనీషియా యునైటెడ్ స్వతంత్రమై వచ్చినవారి పరిపాలన నుండి విముక్తమవుతుంది. వచ్చిరాను అధికారాన్ని ఇండొనీషియా సంయుక్త రాష్ట్ర రిపబ్లికుకు దత్తంచేస్తారు. లోగడ ఇండొనీషియా రిపబ్లికు వారికుండిన అధికారాలు కూడా దీనికే సంక్రమిస్తవి.

"ఆసియా పురోగమనంలోనూ, ప్రజల స్వపరిపాలనాశక్తి ప్రదర్శనంలోనూ కొత్త మైలురాయి. దీనినిచూసి ఆసంఖ్యాక ప్రజలు నవచైతన్యం పొందుతారనీ, నూతనభావాలు ప్రదర్శిస్తారనీ ఆశిస్తున్నాం.

"ఈ శుభ చారిత్రక సంస్మరణీయ సమయంలో మా హృదయాలు సంతోషంలో ఉప్పొంగడమే కాక, గత నాలుగు సంవత్సరాల కాలంలోనూ ఆసియా రాజ్యాలవారూ, ఆస్ట్రేలియావారూ, మాకు చేసిన ప్రేమపూర్వకమైన సహాయానికి కృతజ్ఞతతో నిండిపోతున్నవి. మా జీవితంలోని క్లిష్టసమయాలలో మీరు మాకు రెండుసార్లు సహాయపడి ఉండనిపక్షంలో ఇప్పటికీ ఇండొనీషియాలో అరాచకం చెలరేగి ఉండును. మా ఉభయపక్షాలకూ మధ్య రాజీకుదర్చడానికి రెండు పర్యాయాలు రాజకీయవేత్తలైన తమ ప్రతినిధులను పంపిన బ్రిటనుకుకూడా మేము కృతజ్ఞులము.

"ఆఫ్రోపతాకమండలివారు ఏర్పాటుచేసిన ఇండొనీషియా కమిషనుకూ, అందులోని సభ్యులు ప్రాతినిధ్యం వహించే దేశాలకూకూడా మేము కృతజ్ఞులము (కమిషనులో అమెరికా, బెల్జియం, ఆస్ట్రేలియాల ప్రతినిధులున్నారు) వీరు సంప్రదింపులను ఎంతో వివేకంతోనూ, ఓర్పుతోనూ జరిపి శాంతియుతమైన పరిష్కారం సాధ్యంచేశారు. ప్రపంచమంతటా ఇండొనీషియా సమస్యకు ప్రచారం ఇచ్చిన పత్రికలనుకూడా మరువజాలము.

"చివరకు, అందరికన్న మిన్నగా, మా హృదయపూర్వకమైన కృతజ్ఞతనూ లక్షలాది ఇండొనీషియా ప్రజల అభినందనలనూ భారత ప్రధానికి అర్పిస్తున్నాము. ఆయన ఇండొనీషియా ప్రజలను ఎరుగరు కాని వారిపక్షాన స్థిరంగా నిలబడి, ఎంతో దయగా, స్నేహపూర్వకంగా, వివేకంతో సలహాలిచ్చి, మా నాయకులకు ఆతిథ్యం ఇచ్చారు. ఇండియా ప్రభుత్వ విదేశ వ్యవహార శాఖనుకూడా మా అభినందనాలు.

డా॥ సుదర్శనో ఉపన్యాసం

న్యూఢిల్లీ, డిసెంబరు 29: ఇండియాలో ఇండొనీషియా రాయబారిగా ఉన్న డా॥ సుదర్శనో ఇండొనీషియా రిపబ్లిక్ అవతరణోత్సవ సందర్భాన నేడిక్కడ పతాకారోహణం చేస్తూ ఈవిధంగా ఉపన్యసించిరి: "ఇండొనీషియా రిపబ్లిక్ అవతరణతో నవ ఆసియాచరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభం అయింది. ఈ సంఘటన కోటానుకోట్ల ప్రజల మనస్సులను ఉత్తేజపరచగలదనీ, ముకుమ్మోడి పోయిన మనస్సులు విప్పారి కొత్త ఆశయాలను కొత్తభావాలను స్వీకరించగలవనీ ఆశిస్తున్నానని ఆయన చెప్పెను.

"నేటినుండి ఇండొనీషియా స్వతంత్రం అవుతుంది. ఇండొనీషియాపై సార్వభౌమత్వము ప్రజలపరం అవుతుంది. ఇది చారిత్రాత్మకమైన పర్వదినం. ఈ సందర్భాన మా హృదయాలు ఆనందోత్సాహాలతో పొంగిపొరలడమేగాక గడచిన నాలుగేళ్లలోను మాకు అండగా నిలచి ఎన్నో సాహసకృత్యసమయాలలో ఆదుకున్న సోదర ఆసియారాజ్యాలయెడ కృతజ్ఞతతో నుప్పొంగిపోయి యున్నవి. బహుశా ఆ కష్టదినాల్లో సోదర ఆసియా రాజ్యాలు మాకు తోడ్పడి ఉండకపోయినట్లయితే, ఇండొనీషియా ఇప్పటికీ అశాంతితో కొట్టుమిట్టులాడుతూ ఉండేదేమో ఎవరు చెప్పగలరు? ఇండొనీషియాలో ఉభయపక్షాలకు రాజీకుదర్చడానికి రెండుసార్లు తమ నాయకులలో శ్రేష్ఠులైనవారిని పంపి కాపాడినట్టి బ్రిటిష్ ప్రభుత్వానికికూడా మా వందనములు అర్పించకపోలేము.

అందరికన్న భారతప్రధాని పండిట్ నెహ్రూకు మేము ఎక్కువగా ఋణపడియున్నాము. కృతజ్ఞతాపరిపూర్ణులైన కోటానుకోట్లు ఇండొనీషియా ప్రజల అభివందనములను ఆయనకు అందజేయగోరుతున్నాను. మా ప్రభుత్వానికీ మా నాయకులకు నిస్స్వార్థపరుడై సచివుడై ఎన్నివిధాల ఆయన చేయూతా వాదోడు ఇచ్చాడు.

ముందుకాలం చాలా చిక్కు అయినది, దీర్ఘ వలసతంత్ర ఫలితంగా సంక్రమించిన సమస్యలతో మార్గం ఆకీర్ణమై ఉన్నది. పరిపాలనా యంత్రాన్ని నిర్వహించడానికి అనుభవజ్ఞులైన ఉద్యోగులు తగినంత మందిలేరు. అయినా ఆసియారాజ్యాల సహకారంతో ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించగలమన్న విశ్వాసం మాకు ఉన్నది"

శాంతి భద్రతల రక్షణ సమస్య

రక్షణ మంత్రి అభయం

జకర్తా (బటేవియా) డిసెం 26:— ఇండొనీషియా సెరికట్ (సంయుక్త ఇండొనీషియా) రక్షణమంత్రి అయిన జోగ్యకర్తా సుల్తాన్ హామెంకో బువనో నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ అధికార ప్రదానం శాంతియుతంగా జరగటానికి తగిన సన్నాహాలన్నిటినీ తీసుకొంటామని ప్రజలకు హామీ ఇచ్చాడు.

నేటిరాత్రి బటేవియా రేడియోలో ప్రసంగిస్తూ ఆయన ఈ క్రింది ప్రకటన చేశాడు:—

"ప్రభుత్వంలోనూ, సైన్యంలోనూ, పోలీసులలోనూ ఉన్న అధికారమంతా అధికారప్రదానం శాంతియుతంగా జరిగేట్లు చేయటానికి ఉపయోగించబడుతుంది. శాంతికి ఎక్కడ భంగం కలిగినా వాటి తక్షణం తగిన చర్య తీసుకోగలరు. అవసరమయితే ఆయుధాలను ఉపయోగించటానికి కూడా వెనకాడరు. అయితే అటువంటి అవసరం రాదనీ, ఇండొనీషియా సెరికట్ అంతరణ శాంతియుతంగానే జరుగుతుందనీ ఆశిస్తున్నాను.

దేశానికి అధికారంవచ్చి స్థిరపడేలోపుగా, దేశం స్వతంత్రం కావటం ఇష్టంలేని వాళ్లూ, స్వార్థపూరితవర్గాలూ భద్రతాభంగంచేసే అవకాశం ఉన్నది. శాంతి భంగపడి, దేశక్షేమానికి ప్రమాదం కలిగేట్లయితే తక్షణం తగినచర్య తీసుకోవడం మానబోమని సేనలకు నేను హెచ్చరిక చేస్తున్నాను.

ప్రజలు ప్రభుత్వంతో సహకరించి స్వాతంత్ర్యోత్సవాలను హృదయపూర్వకంగా జరుపుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను. అధికారప్రదానం జరిగిన వెంటనే ముఖ్య కార్యక్రమాలన్నీ యథారీతిగా చేయాలి. ఆర్థిక జీవితానికి దెబ్బకొట్టటం, ధరలు పెంచటం మొదలైన చర్యలు నేరాలుగా పరిగణించబడి తీవ్ర శిక్షలు విధించబడతవి."

రిపబ్లిక్ సేనల అధికార స్వీకరణ

బటేవియా నగరమంతటినీ రిపబ్లికను సేనలూ స్వాధీనపరచుకున్నవి. నేటి రాత్రినుంచి డచ్చి సేనలు తమ బారక్సును వదలి రాకూడదని ఆజ్ఞాపించబడినవి.

కొందరు డచ్చి స్త్రీలూ, పిల్లలు ఆందోళన పడుతున్నారు. రక్షణమంత్రి సుల్తాన్ బువనో, జాతీయ సంయుక్తుడు మహమద్ రూంలు వీరి భయాన్ని తొలగిస్తూ, ఇండొనీషియాలో ఉండే డచ్చి ప్రజలు తమ అతిథులని ప్రకటించారు.

'ద్వివర్ణ' పతాకం

నగరమంతా మహోద్యుతంగా అలంకరించబడ్డది. జకర్తా అన్న పేరుతో యిది సెరికట్ రాజధాని అవుతుంది. రిపబ్లిక్ పతాకంలో వున్న రెండు రంగులు—తెలుపు, ఎరుపు, నగరంలో ఎక్కడ చూసినా ప్రత్యక్షమౌతున్నవి అన్ని ఇళ్ళ మీదనూ జండా కర్రల పాతి, సమయం రాగానే జాతీయపతాకమైన 'ద్వివర్ణ'ను ఎగరవేయటానికి సన్నాహాలు చేయబడినవి.

రేపు ఎల్లుండి సెలవులుగా ప్రకటితమైనవి. మిలిటరీ గవర్నర్ కల్నల్ యూహ్యా - నాయకత్వాన రిపబ్లిక్ సేనలు పహారా తిరుగుతూ అవాంతరాలు రకుండా చూస్తున్నవి.

బటేవియాలో ఇండొనీషియన్ల వశం

బటేవియా, డిసెంబరు 27: ఇండొనీషియన్ సేనలు నేడు అధికార దత్తతకు కొన్నిగంటలు పూర్వమే రాజధాని బటేవియాను స్వాధీనపరచుకున్నవి.

మణిపూర్ మహారాజుకు వార్షికం

షిల్లాంగ్, డిసెంబరు 27: మణిపూర్ మహారాజుకు 3 లక్షల రూ॥ వార్షికం ఇవ్వడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని తెలియుచున్నది.

బటేవియాకు బ్రిటిష్ కమీషనర్ జనరల్ రాక

సింగపూర్, డిసెంబర్ 27: ఆగ్నేయ ఆశియాలో బ్రిటిష్ కమీషనర్ జనరల్‌గా ఉన్న, మాల్కమ్ మక్డొనాల్డు, ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవములలో పాల్గొనుటకు యివ్వాళ బటేవియా వస్తున్నారు.

ఇండొనీషియా-ఇండియా రాయబార సంబంధాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 27: భారత ప్రభుత్వము ఇండొనీషియా రిపబ్లిక్కు అన్యోన్యము రాయబారులను నియమించుకొనుటకు నిశ్చయించినట్లు భారతప్రభుత్వ విదేశ వ్యవహారశాఖ ఈ వేళ ప్రకటించినది.

ఇండొనీషియా జాతీయ పతాకం

సింగపూర్ ప్రభుత్వ నిషేధం

సింగపూర్, డిసెంబరు 26: ఇండొనీషియా స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో రేపు సింగపూరులో ఇండొనీషియా జాతీయపతాకమును ఎగరవేయుటకు సింగపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరించి ది.

సింగపూర్‌లోని ఇండొనీషియా రిపబ్లిక్ ప్రతినిధి, తమ జాతీయ జెండాను ఎగురవేసుకొనుటకు అనుమతించవలసిందిగా కోరగా, ఇండొనీషియాయెడ తమకు సానుభూతి ఉన్నదనీ, మా కోరికను మన్నించలేమని అధికారులు తెలిపారు.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించగానే, కమ్యూనిస్టు చైనా జెండాను ఎగురవేసుకోనివ్వవలసిందిగా చైనావారు కోరారు. వారి కోరికకూడా నిరాకరింపబడింది.

క్లార్‌మార్క్స్ మనమని మరణం

పారిస్, డిసెంబర్ 26 కార్ల్‌మార్క్స్ మనుమడు, జూల్స్‌మాక్ సోషలిస్టుపార్టీ అనుయాయుడు అయిన మార్సెల్ లోంగ్వె ఈ వేళ యిక్కడ 72 వ ఏట చనిపోయెను. ఆయన ప్రతికా రచయిత; పార్లమెంటు వ్యవహారాలను గురించి పత్రికకు వ్రాస్తూ ఉండేవాడు.

ఇండొనీషియా ప్రధానామాత్యుడు డా॥ మొహమ్మద్ హెట్టాకి (ఎడమనుంచి రెండవవారు), ఆయన సతికి (కుడిచివర ఉన్నామె) ఈజిప్టులోని భారతరాయబారి ఎ. ఎ. ఎ. ఫైజీ ఆయన సతీ కైరోలో మొన్న నవంబరులో స్వాగతసత్కారాలు చేసినప్పటి దృశ్యం.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty Street, G. T. Madras.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానము

శ్రీ శరచ్చంద్రబోసు తీవ్ర విమర్శ

కలకత్తా, డిసెంబరు 27: 'విద్యార్థులు రాజకీయములలో నిజమైన శ్రద్ధగొనవలెను. శారీరక, నైతిక, వైజ్ఞానిక దార్ఢ్యమును విద్యార్థులు సంపాదించి నిజమైన రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యమునకై జరుగుచున్న పోరాటమునకు తోడ్పడవలెను అని యునైటెడ్ సోషలిస్టు పార్టీ సంస్థాపకుడగు శ్రీ శరచ్చంద్రబోసుగారు నేతాజీ సుభాష్ బోసు అనుయాయులగు విద్యార్థుల మహాసభలో ఉపన్యసించుచు చెప్పిరి. కాంగ్రెసు దేశమునకు నిజమైన స్వాతంత్ర్యమును చేకూర్చజాలకపోయెనని, ఆర్థిక స్వాతంత్ర్యమును వారు అంతకంటె సంపాదించలేకపోయిరని, దేశమునకు వారు ఆర్థిక దాస్యమును చేకూర్చుచుండిరని బోసుగారనిరి. నిజమైన ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యమునకై విద్యార్థులు కృషి చేయవలెననిరి. ఈ రెండు సంవత్సరములలో కాంగ్రెసు పరిపాలన దేశమునకు కలిగించిన అనర్థము విషయమై ఆయన ప్రస్తావించుచు 1947 స॥ము ఆగస్టులో సుసంపన్నమైయుండిన దేశము నేటికి రాష్ట్రముల దర్శిలలను, వారు చేయు పనులను అతి హీన దేశమయ్యెననిరి. స్టెర్లింగ్ నిల్వలు తరిగిపోవుచుండెనని, అభివృద్ధి పథకములు ఆగిపోయెనని, కాంగ్రెస్ నాయకులు అక్షయ పాత్రతో పశ్చిమదేశములకు వెళ్లుచుండిరని, దేశములో అవినీతి, పక్షపాతము, బంధుప్రీతి తాండవించుచుండెనని బోసుగారనిరి. కనుక జాతీయ ప్రభుత్వ నాయకత్వమును ఈ ప్రభుత్వము 28 మాసములలో చేసిన పనిని సింహావలోకనముచేసి వామపక్షమునకు చెందినవారు ధనిమ్మల్లో కార్యవిధానము నిర్ణయించుకోవలెననిరి. ప్రజలకు అన్నము, బట్ట, కరువయ్యెనని, చాలా ఫాక్టరీలకు మూతపడి లేకపోయెనని, సామాన్యప్రజలకు ఆదాయము తగ్గెనని, వ్యాపారాయిక, పారిశ్రామిక కృషి సన్నగిల్లుచుండెనని బోసుగారనిరి. కనుక యువకులు దేశములో సోషలిస్టు వ్యవస్థను నిర్మించుటకు నడుంకట్టవలెననిరి.

బ్రిటిష్ రిపబ్లిక్‌లో భారతదేశమును ఒక భాగముగా చేయు రాజ్యాంగ విధానమునకు అసమ్మతి తెలుపుటకు గాను జనవరి 28 న సభలు చేయవలెనని బోసుగారు ఉద్బోధించిరి.

376 వేలమంది జపాన్ యుద్ధఖైదీల గతి ఏమైనట్లు?

రష్యాను అడుగుటకు అమెరికా నిశ్చయం

వాషింగ్టన్, డిసెంబరు 28: 376 వేలమంది జపాను యుద్ధఖైదీల సంగతి సమాచారం తెలుపవలసిందిగా రష్యాను అమెరికా అడుగ నిశ్చయించినట్లు తెలియవచ్చింది. ఈ యుద్ధఖైదీల ఆచూకీ యింతవరకూ తెలియడంలేదు.

మొన్నటి యుద్ధంలో 13 లక్షలమంది జపాను సైనికులను ఖైదీలుగా రష్యా పట్టుకున్నది. వీరిలో యింకా 3,76 వేలమంది ఖైదీలుగా ఉన్నారు. ఈ యుద్ధఖైదీల విషయం రష్యాను అడుగుట అమెరికా ప్రభుత్వ కర్తవ్యమని, అమెరికన్ ఉద్యోగులు అన్నారు. రష్యా ఆధీనంలో జర్మన్ ఖైదీలు కూడా కొంతమంది ఉన్నారు. అయితే, వీరి సంగతి, జపాన్ యుద్ధఖైదీల విషయం అడిగేటప్పుడు అమెరికా ప్రస్తావించదట.

మదరాసు గుఱ్ఱపు పందెములు

ఆంధ్ర తుపాను నిధికి సహాయం

చెన్నపట్నం, డిసెంబరు 27: ఘనత వహించిన గవర్నరుగారి ఆంధ్ర తుపాను నిధి సహాయార్థము నిన్న గిండీలో మదరాసు గుఱ్ఱపు పందెముల పోటీలు జరిగినవి. 7 రేసుల ఫలితములు పంటర్లకు చాలావరకు అనుకూలముగానే యుండినవి. యుస్ హిల్ అనే ట్రెయినరు మూడు పందెములను గెలువగలిగెను. జాకీలు శంకర్ యస్. కె. బ్లాక్ థామ్సన్ చెరి రెండు పందెములను గెలిచిరి. ట్రెబుల్ టోట్‌లో 86 టికెట్లకు ఒక్కొక్కదానికి రూ. 350 డబల్ టోట్‌లో 308 టికెట్లకు రూ. 50 లభించెను.

ఆంధ్ర తుపానునిధికి తమ విరాళమెంతయును క్లబ్బువారు ముందు ప్రకటింపనున్నారు.

తప్పత్రోవలో బడిపోయిన యువకులను, బాంబులలోను, త్రాగుబోతు బుడ్లలోను నమ్మకముగల యువకులను అమార్గమునుండి తొలగించి సరియైనమార్గములో పెట్టవలెనని బోసుగారు ఉద్బోధించిరి. ఈ బాంబులవల్ల, త్రాగుబోతు బుడ్లవల్ల దేశమునకు మోక్షము కలుగదని చెప్పిరి.

"ఆర్థికాభివృద్ధికి ఉత్పత్తి అధికం కావాలి"

భారత వాణిజ్యమంత్రి నియోగీ అభిభాషణ

అలీగర్, డిసెంబర్ 26: భారత వాణిజ్యమంత్రి కె. సి. నియోగీ ఈ వేళ ఇక్కడ మాట్లాడుతూ, భారతదేశం ఆర్థికాభివృద్ధికి ఒక ప్రణాళిక తయారుచెయ్యాలనీ, దీనివల్ల ప్రజలకు యెక్కువ ఇబ్బందులు కలుగకుండా పత్వరాభివృద్ధి కలిగేటట్లు కూడా చూడాలనీ అన్నారు.

నియోగీ నిన్న యిక్కడ జరిగిన 3 వ అఖిల భారత వాణిజ్య సభకు ప్రారంభోపన్యాసం చెయ్యవలసి ఉన్నది. కాని ఆయన సభకు రాలేకపోయిన కారణంచేత ఆ ఉపన్యాసం చదవబడింది. ఈ ఉపన్యాసంలో ఆయన ఉత్పత్తిలో అయ్యే దుబారా ఖర్చుకూడా తగ్గించాలని సూచించారు.

వాణిజ్యమంత్రి తమ ఉపన్యాసంలో ప్రస్తుత పరిస్థితులలో కేవలము కార్మికుల జీతాలు ఎక్కువచెయ్యడం వల్ల ప్రయోజనంలేదనీ, కార్మికులు ఉత్పత్తి అభివృద్ధిచేస్తే, ఆ ఉత్పత్తిలో కొంతభాగం ముట్టజెప్పడం న్యాయమనీ అన్నారు.

తరవాత వాణిజ్యమంత్రి పరిశ్రమల పెట్టుబడి విషయంలో పరిస్థితులు బాగు పడుతున్నాయనీ, ప్రభుత్వం ఈ విషయంలో తాను చెయ్యగలిగినదంతా చేస్తున్నదనీ చెప్పారు.

అనంతరం ఆయన చిన్న చిన్న పరిశ్రమలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ, పెట్టుబడిదారీ విధానంలో పంపిణీ ఎలాగ జరుగుతూందో కూడా గమనించడం చాలా అవసరమనీ చెప్పారు.

ఆ తరవాత కె. సి. నియోగి దేశంలో కార్మికుల పరిస్థితులనుగురించి మాట్లాడుతూ, పారిశ్రామికులు కార్మికులతో కలిసిమెలిసిఉండి, వారి మంచిచెడ్డలు కనిపెట్టి, వారికి తమపై విశ్వాసం కలిగేటట్లు చెయ్యాలనీ, కార్మికులు పనిచేసే ప్రదేశాలుచాలా ప్రోత్సాహకరంగా ఉండేటట్లు చూడాలనీ కార్మికులకు, పెద్ద పెద్దపనులు చెయ్యడానికి, ఉద్యోగాలు చెయ్యడానికి తగిన అవకాశాలు కల్పించాలనీకూడా చెప్పారు.

ఆయన ఈ విషయంలో ఇంకా మాట్లాడుతూ, కార్మికులకు, కార్మికాధికారులకు బాగా సన్నిహిత సంబంధాలు ఏర్పడాలనీ, పరిశ్రమలకు సంబంధించిన అన్ని సమస్యలు జాగ్రత్తగా పరిశీలించి, వాటిని అభివృద్ధి పొందిస్తేతప్ప పరిశ్రమలు అభివృద్ధికావనీ అన్నారు.

అతరవాత ఆయన ఎగుమతి దిగుమతులను గురించిమాట్లాడుతూ, క్రమంగా మనం దిగుమతులు తగ్గించి, ఎగుమతులను వృద్ధిచేస్తే తప్ప మనసమస్యలు సాధించడం కష్టమనీ, ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో కంట్రోళ్లున్నా, ఎగుమతులవిషయంలో ఈ కంట్రోళ్లు త్వరలోనే తీసివెయ్యబడగలవనీ, ఇప్పుడు ఎగుమతులను వృద్ధిపొందించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ చెప్పారు.

అభిమ్కుటం పెట్టుబడులను గురించి మాట్లాడుతూ, పెట్టుబడులులేనిదే దేశంలో ఐశ్వర్యం వృద్ధి కావాలదన్నీ అయితే పెట్టుబడులకు ఇప్పుడు తగినంత ధనం లభించడం లేదు. దేశంలో వాణిజ్యాభివృద్ధికి తగినప్రణాళికలే సమావేశం సూచించాలనీ చెప్పారు.

అనంతరం ఆయన తమ ఉపన్యాసం చివరిభాగంలో ప్రపంచ వాణిజ్య పరిస్థితులను బట్టి మనదేశవాణిజ్యం వృద్ధిగాంచాలనీ, భారతదేశం న్యాయమైన ఇతర దేశాలవాణిజ్యపు హక్కులను సంరక్షించగలదనీ చెప్పారు.

బుడమేరు రైతుల మహాసభ

జనవరి 2-న ఇందుపల్లిలో

విజయవాడ, డిసెంబరు 28: బుడమేరు రైతుల మహాసభ జనవరి 2-న మధ్యాహ్నం 1 గంటకు ఇందుపల్లి రైలుస్టేషనువద్ద ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు నాగ్రపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరుగుననీ, కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు ప్రారంభోపన్యాసం చేసెదరనీ ప. కృ. కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు ఎల్. వి. కుటుంబరావుగారు వ్రాశారు. బుడమేరు డిజైన్యయరు, మురుగునీటి పారుదల స్కీములలో ఆసక్తిగల రైతులు, ఇతరులు యీసభకు రావలెననివారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సేవాగ్రామంలో క్రిస్మస్ పండుగ

సేవాగ్రామం, డిసెంబరు 25: సేవాగ్రామంలో ఈ వేళ క్రిస్మస్ పండుగ చేశారు. ప్రపంచశాంతివాద్ల సంఘసభ్యులు దేశాల్లో పాల్గొంటున్న సభ్యులంతా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

సేవాగ్రాం బాలబాలికలకు "క్రిస్మస్ వృక్షం" అలంకరణలతో పేరే ఒక ఉత్సవం కూడా యేర్పాటుచేశారు.

జమ్మిఫార్మస్యూటికల్స్ ప్రారంభోత్సవం

మదరాసు, డిసెంబరు 28:

"ఆంధ్ర అరవవిభేదములు రాజకీయ వేత్తలకే గాని సామాన్య ప్రజలకుండవు. నానాభావములతో సర్వదా ప్రవర్తింపరు. బ్రాహ్మణేతరోద్యమ ఉన్నతంలోనూడ తెలివైన బ్రాహ్మణులాయనని, నిపుణుడయిన బ్రాహ్మణవైద్యుని బ్రాహ్మణేతరులు ఆశ్రయించకపోలేదు. ఆంధ్రరాష్ట్రం యేర్పడవచ్చును. జమ్మివారివంటి వైద్యులు పటికరులు యిక్కడ వున్నవారు చాల ఔదార్యములో చూడబడుదురు. భావం సంఘాలదృష్టితోనె అందరు వ్యవహరింపబోరు. డా॥ వెంకటరమణయ్యవంటి వైద్యులు అన్నిరాష్ట్రములవారికి అవసరము."

అని మంత్రి భక్తవత్సలంగారు నిన్న సాయంకాలం కోడంబాకం ఆర్కాటు రోడ్డునందు జమ్మి ఫార్మస్యూటికలు ఫాక్టరీ ప్రారంభోత్సవ సందర్భమున, డా॥ జమ్మి వెంకటరమణయ్యగారి చిత్రపటమును ఆవిష్కరించుచు నుడివిరి. తొలుత ధన్వంతరి పూజా, అల్పాహారముల విందు జరిగిన పిమ్మట, వెంకటరమణయ్యగారి పెద్ద కుమారుడు, జె. ఎల్. నరసింహంగారు "షవనీసు" (గం) మును సభవారి కందజేయుచు స్వాగతోపన్యాసము నొసంగి, తమ తండ్రిగారి జీవిత సంగ్రహమును క్లుప్తముగ తెలిపిరి. 1900లో వైద్యవృత్తి వహించి, శిశుచికిత్స ముఖ్యంగా కడుపులో బల్లకు ప్రశస్తమయిన మందుకనిపెట్టి 1929లో మదరాసులో స్థిరావాసమేర్పరచుకొని, క్రమేణ అవసరాన్ని బట్టి అన్నిరాష్ట్రములందు శాఖలు స్థాపించి, ప్రమాదకరమగు యీ వ్యాధిబాధ నుండి మానవకోటి నుద్ధరించుచుండిరని తెలిపిరి.

డా॥ తిరుమూర్తిగారు, తమకు వెంకటరమణయ్యగారికి గలపరిచయము గూర్చి తెలిపి, ప్రత్యేక యీ మహామమును కనిపెట్టినట్టే నేడు తాము తెరచుచున్న ఔషధ కర్మాగారమునందు జరిగే పరిశోధనలవల్ల క్రొత్త మందులు కనిపెట్టగలరని నమ్ముచున్నామనిరి.

గౌ॥ మంత్రి భక్తవత్సలంగారు; శిశుచికిత్సయందారితేరిన నారనియు, మనదేశంలో ప్రజలకవసరమైన మందులన్ని తయారగుటకు యిట్టి ఫాక్టరీలు యెక్కువ కావలెనని కోరిరి. కడుపులో బల్ల పెరుగుట బిడ్డలకు కడుప్రమాదకరమైన జబ్బు, కుదుర్చుట కష్టం, కనుక యిట్టి జబ్బులు రాకుండా నివారణోపాయములను వైద్యులు కనిపెట్టాలనిరి.

డా॥ జె. వి. భద్రనారాయణగారు, డా॥ పట్టాభి, ప్రధాని కుమారస్వామిరాజా, రాజకుమారి అమృతకౌరు, మున్నగువార్ల వద్దనుండి వచ్చిన సందేశములను చదివిరి. ఫాక్టరీ నిర్మాణములో తోడ్పడినవారికి బహుమతులొసంగబడెను. కెప్టను శ్రీనివాసమూర్తి, డా॥ వి. నారాయణస్వామయ్యరు, విశ్వేశ్వరశాస్త్రి, అల్లూరి శ్రీనివాసనుగారు, శ్రీ॥ శే॥ జమ్మి వెంకటరమణయ్యగారిని ప్రశంసించుచు ఉపన్యసించిన పిదప అతిథులందరికి ఫాక్టరీ చూపబడెను.

ఢిల్లీలో సహకారసంస్థల వస్తు ప్రదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబరు 26: భారతీయ కేంద్ర సహకారోద్యమసంస్థ ఆధ్వర్యమున ఢిల్లీలో ఫిబ్రవరి 19 న ఒక ప్రదర్శన ఏర్పాటు చేయబడనున్నది; ప్రతి రాష్ట్రంలోను కోఆపరేటివ్ సంస్థల యాజమాన్యాన ఉత్పత్తి అవుతున్న వివిధ రకాల సరుకులూ ఈ ప్రదర్శనలో చూడవచ్చును కోఆపరేటివ్ సంస్థలు ఉత్పత్తిచేసే సరుకుమీద ప్రజలలో మోజు కల్గించి దేశంలో వ్యాపకం చేయడానికి, వాటి క్రయానికి దేశమంతటా ఏజెన్సీలను నెలకొల్పడానికి కేంద్ర సహకారోద్యమసంస్థ ప్రయత్నిస్తున్నది. మొదటి ఉద్దేశ్యం నెరవేరడానికి ఎగ్జిబిటరూ, రెండవ పనికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లు ఆలోచించడానికి వివిధ రాష్ట్ర కోఆపరేటివ్ సంస్థల సమావేశం ఒకటే ఏక సమయంలో ఏర్పాటు చేయబడనున్నవి

ఢిల్లీలో కేంద్ర విక్రయ సంస్థ ఏర్పాటు చేయాలన్న ఆలోచనకూడా ఒకటి ఉన్నది. భారతీయ కేంద్ర సహకారోద్యమ సంస్థ అధ్యక్షురాలైన శ్రీమతి కమలాదేవిగారే ఎగ్జిబిషన్ కమిటీకి కూడా అధ్యక్షత వహిస్తున్నది. ప్రభుత్వ వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక శాఖలు ఈ ప్రదర్శనకు తోడ్పడుతున్నవనీ, ఇటువంటి సమిష్టి ప్రదర్శన జరగడం ఇదే ప్రథమ పర్యాయం అనీ, శ్రీమతి కమలాదేవిగారు చెప్పిరి.

కోఆపరేటివ్ సంస్థలు ఇదివరకు బలాబలాల సంస్థలుగా మాత్రమే పనిచేస్తూ వచ్చినవనీ, ఇకనుంచి వస్తు ఉత్పత్తి విక్రయాల మీదకూడా దృష్టి మరల్చాలనీ, దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు సహకారోద్యమం ద్వారానే పరిష్కారం కాగలవనీ కమలాదేవి చెప్పెను.

'విశాలాంధ్ర స్థాపనము సర్వాంధ్రులకూ అవశ్యకర్తవ్యం'

మచిలీపట్నం విద్యార్థుల ఆంధ్ర వారోత్సవాలలో ఉద్బోధలు

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, డిసెంబరు 26: స్థానిక హిందూ కళాశాల హైస్కూలు విద్యార్థి బృందము మొన్నా నిన్నా ఆంధ్రోత్సవములు జరిపిరి. వీరికి ఉపాధ్యాయవర్గము బాసటయైనిలచి సర్వవిధముల సాయపడిరి. కెడింబి హనుమంతరావు బ్లాక్ నుండు ప్రత్యేకముగా నిర్మింపబడిన పందిరిలో కార్యక్రమమునడిచెను. వివిధ ప్రదేశముల నుండి పలువురు పెద్దలువచ్చి కార్యక్రమములో పాల్గొనిరి. సభలకు పురజనులునూ విద్యార్థుల సంరక్షకులునూ విస్తారము వచ్చిరి.

మొదటినాటి కార్యక్రమము పురపాలక సంఘాధ్యక్షుడు డా॥ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగారిచే పతాకోత్సవముతో ప్రారంభమయ్యెను. ధర్మచక్ర ముద్రితమైన భారతపతాకము వహాదాశయపూరితమైనదనియూ, తదాశయపూర్తికీ భారతపతాక గౌరవమర్యాదలను కాపాడుటకు యువకులు సర్వదా సంసిద్ధులై యుండవలెనని వారు హెచ్చరించారు. సబ్ జడ్జి—ఎ. రంగనాథం శెట్టిగారు—ప్రారంభోపన్యాసము చేయుచు ఆంధ్రుల సుగుణాలనుగూర్చి ప్రస్తావించుచు వీరు నిష్కపటులూ ఉదార స్వభావులూననీ, అయితే కష్టపడి పనిచేసే ఓపిక వీరిలో లేదనీ, అన్నారు. ఉన్నదానిలో సంతృప్తిపడి అక్కడే ఉండిపోవటమే కాని చొచ్చుకుపోయి పనులుసాధించే ధోరణి తక్కువఅన్నారు. ప్రస్తుత విద్యావిధానము లోపభూయిష్ఠముగా నున్నదంటూ కొన్ని ఉదాహరణలు చెప్పారు. సక్రమమైన విద్యావిధానము ఏర్పడి యీనాటి యువకులంతా సరిదిద్దుబడ్డతోనే ఉత్తమ పౌరులుగా తగ్గరోజులు అచిరకాలములో రాగలవని అన్నారు. విద్యార్థులు ఆందోళనపడగా ఆందోళన చేయటం కూడదనీ అది ఎవరికీ కలిసివచ్చేదికాదనీ హెచ్చరించారు.

తేకుమళ్ళ రామచంద్రరావుగారు రాష్ట్రేతరాంధ్రులనుగూర్చి ఉపన్యసించుచు వారి దృష్ట్యా పరిహద్దుసంఘము ముందు ఆంధ్రుల కర్తవ్యమునుగూర్చి ప్రస్తావించారు. ఉత్తరాన కోరాపుట్టి మొదలు ఆంధ్రావని భూభాగముచుట్టునూగల వివాదగ్రస్తమైన వివిధ ఆంధ్రప్రాంతాలనూగూర్చి వివరించారు. పెన్నపురి ప్రత్యేకరాష్ట్రముగాక తప్పదన్నారు. తెలంగాణా ఏనాటికైనా మనలో లీనమైతీరాలన్నారు. ఇంకా దూరానవున్న ఆంధ్రసోదరుల సౌకర్యము నకుగాను 'ఆంధ్రసేవాసంఘము' నొకదానిని స్థాపించి పనిచేయాలన్నారు. రాజధానివిషయమై ప్రస్తావిస్తూ శ్రీ బాగ్ ఒడంబడికను శిలాక్షరాలుగ అనుసరించాలనీ అందువల్ల రాజధాని హైకోర్టులలో రాయలసీమసోదరులు కాదన్నదే మనము స్వీకరించుటగును గాన ఈ ఆందోళన కొంతవరకూ ఆపివేయటం సమంజసమనీ అన్నారు. [illegible]

తెలుగుగడ్డపై ఇంకనూ త్రవ్వితీయని అపారఖనిజసంపత్తినిగూర్చి పింగళి పరిపూర్ణయ్యగారు ఉపన్యసించారు. ఏయే ప్రదేశాలలో ఏ ఖనిజముదొరుకునో నిర్ధారించారు. భారతభూగర్భ పరిశోధనశాఖకు అనుబంధముగా ఆంధ్రభూగర్భ పరిశోధన శాఖ ఏర్పడి ఆంధ్రావనిలో పరిశ్రమాభివృద్ధికీ తద్వారా ఆర్థికాభివృద్ధికీ తోడ్పడేట్లు చూచుట ప్రభుత్వ ధర్మమన్నారు.

[illegible] మధ్యాహ్నము ఆంధ్రజాతీయ కళాశాలకు చెందిన వోరుగంటి సుబ్రహ్మణ్యంగారు ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరాలూ ఏ రాజవంశము ఎన్నెన్ని శతాబ్దాలు ఏలిందీ, వారునడిపిన దిగ్విజయాలూ జరిపిననిర్మాణకార్యక్రమాలు సవిస్తరంగా వివరించారు. ప్రస్తుత దేశకాలపరిస్థితులనుగూర్చి ముచ్చటిస్తూ కాంగ్రెసులో అనైక్యత, వ్యక్తిగతకక్షలు, కులతత్వాలు ఎక్కువకు దారితీస్తాయనన్నారు. మరో ప్రక్క సోషలిజం, కమ్యూనిజం ప్రబలేటట్లున్నాయనీ ఈమధ్యలో హిందూ మహాసభ స్వయంసేవక సంఘంగా [illegible] చేస్తున్నాయనీ, భావిపౌరులైన విద్యార్థులు [illegible] సంచరిస్తూ సక్రమ మార్గాల జెళ్ళయ్యరోగామి అయ్యేట్లు మాచేవా కృషి సహించాలన్నారు. భాషావిషయములో యింగ్లీషు పోయిందుకు ఒకవంకా, హిందీ నేర్చుకవలసినందుకు మరోవంకా తమవిచారాన్ని వెలిబుచ్చారు.

అనంతరం అంధ్రభాషా [illegible] విశేషమునుగూర్చి [illegible] సత్యంగారు ప్రసంగించారు [illegible] [illegible]

రెండవవది కార్యక్రమము... [illegible]

ప్యులు తెచ్చిపెట్టిన వాదమును మన వారునూ గ్రుడ్డిగా అనుసరిస్తు బలపరుస్తున్నారు. అట్లు కావనిన్నీ, ఆంధ్ర భాష సంస్కృతమునుండియే ఉత్పన్నించినదనిన్నీ స్వతంత్ర పదాలని చెప్పబడే పలు తెలుగు పదాలు పరిశోధనవల్ల సంస్కృతము నుంచి వచ్చినవేనని ఉదాహరణ పూర్వకముగా నిరూపించారు. వ్యావహారిక భాషే గ్రాంథికభాష కావాలని 25 ఏండ్లుగా వాదమున్నా అది నెగ్గక, అవసరాలు పెరిగిన కొద్దీ, భావవ్యాప్తి, ప్రచారము పెరిగిన కొద్దీ క్రొత్త క్రొత్త సంస్కృత పదాలు కొల్లలుగా దైనందిన కార్యక్రమాలలో వాడుక పదాలుగా వ్యవహారమౌతున్నవని హర్షించారు.

పిమ్మట భావి ఆంధ్ర రాష్ట్రమును గూర్చి రాష్ట్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగారు ఉపన్యసించారు. తెలంగాణా ఎప్పుడు మనలో కలుస్తుందో తెలియదు. ఖనిజ సంపత్తి త్రవ్వి తీయాలి. పరిశ్రమలు నెలకొల్పాలి. ఆర్థిక స్తోమతులేని రాష్ట్రము పనికిరాదంటున్నారు కేంద్ర ప్రభుత్వం. కాబట్టి రాబోవు ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రతిభావంతంగా ముందుకు తీసుకు వెళ్ళడానికి తేను ధీధురంధరులైన వారినే మనము మంత్రి వర్గమునకు ఎన్నుకోవాలి. అది ప్రజల బాధ్యత అని హెచ్చరించారు.

అనంతరం భమిడిపాటి కామేశ్వరరావుగారు క, చ, ట, తప, (అం) ప్రహసనమున్నూ, ముని మాణిక్యం గారి రాజబంది నాటకమున్నూ ప్రదర్శితమయ్యెను. రాజబందికథ వోరుగల్లు సామ్రాజ్యపతనము, ప్రతాపరుద్రుని ఖైదుచేయుటను గూర్చినది.

రెండవదిన కార్యక్రమము

రెండవరోజు ఉదయము గురజాడ రాఘవశర్మగారు ఆద్దేపల్లి లక్ష్మణస్వామిగారునూ కావ్యపఠనము జరపిరి. జాయింటు రిజిస్ట్రారు పి. కేశవరావునాయుడుగారు వివిధభాషా ప్రాంతాలకలయిక గల రాష్ట్రములో ప్రభుత్వోద్యోగుల కడగండ్లను గూర్చి ప్రస్తావించి, పరిపాలనా సౌకర్యమునకు భాషా ప్రయుక్త రాష్ట్ర మత్యావశ్యక మనిరి. ఆ మధ్యాహ్నము కాంచనపల్లి కనకమ్మగారు ఆంధ్రక వయిత్రులను గూర్చి ముచ్చటించిరి. పురాణ కావ్య ప్రసిద్ధులైన పలువురు కవయిత్రులను గూర్చి ప్రస్తావించుచు వారి రచనలలో రసవత్తర ఘట్టములను చదివి వినిపించిరి. "ఆంధ్ర కవయిత్రులలో అగ్రస్థానము వహించినది మొల్ల, శైవుని కూతుర యీమె శ్రీ రఘురామచంద్రుని భజించి చక్కని కావ్యము రచించినది. ముద్దుపళని - రాధికాసాంత్వనము అను శృంగార ప్రబంధమును రచించెను. దేవదాసీలకు లలితకళా ప్రావీణ్యతో పాటుకొంత దేవతాభక్తి పాతివ్రత్యము కలిగియుండెడిది. ఈమె సాహిత్య విద్యా విశారదయను పేరుగాంచెను. తంజావూరు,విజయరాఘవరాయల యాస్థానములో కవయిత్రీమణులు కొందరుగలరు. అందురంగాజమ్మ ప్రసిద్ధురాలు, రాజుగారిచే కనకాభిషిక్త మందినది. తరిగొండ వెంగమాంబ, యోగిని నూరుసంవత్సరములనాడు ప్రసిద్ధ కవయిత్రియై తిరుపతికొండపై తుంబురు కోనలో తపస్సుచేసి కృతార్థురాలయ్యెను. తిరుపతి కొండపైనున్న స్వామిపుష్కరిణి ఉత్తర భాగమున నున్న మంటపము పైకెక్కివసిస్తూ గ్రంథరచన జరిపినది. ఈమె గ్రంథములలో వేంకటాచలమాహాత్మ్యము, రాజయోగ సారము, అష్టాంగ యోగ సారము, యోగ వాసిష్ఠము, గణికల్యాణము భాగవతము మున్నగు పెక్కుముద్రిత అముద్రితగ్రంథములుగలవు. వెంగమాంబతర్వాత పద్యప్రబంధములు రచించిన కవయిత్రియు లెందరో కలరు. మదిన సుభద్రమ్మ అధ్యాత్మరామాయణ ప్రబంధము రచించెను. శ్రీబాల శ్రీరాములు గారి వద్దూ [illegible] కొండాంబగారు నాగ్నజితీ పరిణయమురచించినది [illegible] గారి కవిత్వము ప్రథమ పురుష తి లక్ష్మీనరసమాంబ, కళింగ శ్రీ [illegible] కృష్ణ [illegible] త్రిశాస్త్రిగారి కుమార్తె [illegible] లక్ష్మి, చికాటి శీతమాంబ, గుడిపూడి ఇందుమతీదేవి కత్రాసుబ్బలక్ష్మమ్మ, బెజిరాజు లక్ష్మీనరసమ్మగారు యింకా [illegible] సంప్రదాయం [illegible]

అతర్వాత [illegible] [illegible]

తమ జీవితాదర్శాలను తీర్చి దిద్దుకోవాలన్నారు. ఆంధ్రరాష్ట్రములో సర్వకళలకూ ప్రాధాన్యముకలిగి చిరము పూర్వాంధ్రరాజుల కాలములో వలె అభ్యుదయ దర్శములతో సర్వాంగ సుందరమై వెలుగొందేటందుకు నేటి యువకులు నడుములు కట్టాలన్నారు. హైదరాబాదు నివాసి, కవిసింహ, కవిచక్రవర్తి, దాశరథికృష్ణమాచార్యులుగారు, 'మహా తెలంగాణా' అను విషయమునుగూర్చి ఉపన్యసించి, తమ రచనలందలి కొన్ని రసవత్తర ఘట్టములను పఠించిరి. ఆంధ్రరాష్ట్రము వచ్చినంత మాత్రాన ముచ్చటకాదనీ మా త్రుదేశియుండే కత్తి [illegible] తెలంగాణా, చెప్పి సకలాంధ్ర స్థాపనము సర్వాంధ్రులకూ అవశ్య కర్తవ్యమనీ అందుకు తెలంగాణా సంఘములు అచిరకాలములో ఉద్యమము ప్రారంభింప నున్నారనీ, మిగతా ఆంధ్ర సోదరులు చేయూతనీయవలెనని హెచ్చరించిరి.

[illegible] గారు '[illegible]' [illegible] 'పట్నాటి ముచ్చట' [illegible] గారి నిర్వహణ క్రింద [illegible] భరత నాట్య ప్రదర్శనము జరిపెను. విద్యార్థి బృంద [illegible] కార్యక్రమ [illegible]

ఆంధ్ర తాత్కాలిక రాజధాని సమస్య

ఆదోని పట్టణానికిగల అనుకూల్యాలు

(ఒక 'రాయలసీమాంధ్రుడు')

ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిని రాయలసీమలో పెట్టెదరనేభావం ప్రబలంగా కనపడుతోంది. ఈ సందర్భంలో రాజధాని స్థానమునకూ ఆదోనికున్న అనుకూల్యములు ఈ ప్రాంతములో మరే వూరికీ లేవనవచ్చును, అదవాని వాతావరణము, పొడిగాలి అగుటచే, "మద్రాసు రాజధానిలో అన్ని ప్రాంతములకంటె, ఇక్కడ వాతావరణము మనోల్లాసకరముగా నుండునని" బళ్ళారిజిల్లా గజెటీర్ చెప్పబడినది. కోస్తాలో బెజవాడ, రాయలసీమలో గుంతకల్లు రైల్వే జంక్షన్ లగుటచే, చుట్టు నున్న ప్రాంతాల కవి సమాన అందుబాటులో నున్నవి! కాని గుంతకల్లులో నీటి వసతిలేదు; వ్యాపార ప్రాముఖ్యముకూడ లేదు. అదవాని బ్రాడ్ గేజిమీద గుంతకల్లు నుండి ఒక గంటలోపు ప్రయాణంలో వున్నది. తెలంగాణా కలిసిన తర్వాత కూడ, ఇది కేంద్ర ప్రదేశంగా వుండగలదు. ప్రస్తుతం మద్రాసు రాష్ట్రములో రెండవ ప్రధాన ప్రత్తికేంద్రమైన అదవాని, రానున్న ఆంధ్రరాష్ట్రంలో ప్రధాన వ్యాపార కేంద్రము కానున్నది. క్రొత్త భవనము లెక్కడైనా కట్టుట తప్పదు కాన, అదవానిలో వీటి నిర్మాణమునకు వసతు లెక్కువున్నవి. రాళ్లు చౌక; భూమి బీడభూమి; ప్రాణాపాయనివా శైత్యకర. మంచినీటి సౌకర్యమిప్పుడున్నదానిని 10 లక్షల జనాభాకు కావలసినంత పెంపొందించుటకు, అదవానికి 4 మైళ్లలో వచ్చే తుంగభద్ర పంటకాల్వవలన సులభమగును. 188 చ మైళ్ళ వైశాల్యముకల తుంగభద్ర ప్రాజెక్టు నీటిమడుగు, అదవాని కాలువకు సదా నీటిని పంపుచుండగలదు. పైగా ఇటీవల జోగ్ పాత స్కీముతో అదవాని చేర్చబడినందునను, తుంగభద్ర ప్రాజెక్టునుండికూడ విద్యుచ్ఛక్తి వచ్చుటచేతను, నీటి వసతి ప్రణాళికల కిక్కడ గొప్ప సౌకర్యములుండును. అమన్య అఖిలభారత కాంగ్రెసు సమావేశమును అదవానిలో జరుపవలెనను కొన్నప్పుడు అదవానిలో ఒక లక్షరూపాయల నిధినిప్రోగు చేసిరి. "నూతన రాజధాని సౌందర్య నిధి"ని ప్రారంభించుటకు అదవాని శ్రీమంతులు ముందంజవేయుదురు. బొంబాయి, మైసూరు, హైదరాబాదు సరిహద్దులలో కలదు కాన, టీటితో సంపర్కములు మెండుగా నుండును. అదవాని పేరు "ఆంధ్ర రాజధానికి సుందరముగా ఇముడును. జోగ్ పాత విద్యుచ్ఛక్తి, మద్రాసు ఇప్పుడు సరఫరా మొనరించే విద్యుచ్ఛక్తికంటె 60% ఎక్కువగా అదవానికివ్వగలదని ఇంజనీర్లు చెప్పుచున్నారు.

వెన్ననపూడిలో కుప్పలు తగలపెట్టింత

కమ్యూనిస్టుల దుండగం

విజయవాడ, డిసెంబర్ 27: గుడివాడ తాలూకా వెన్ననపూడి గ్రామములో కమ్యూనిస్టులు మొన్న ఆదివారం రాత్రి వీరి కుప్పలు తగులబెట్టినటుల తెలియుచున్నది. దాదాపు నెయ్యిబస్తాలధాన్యము నష్టమైయుండవచ్చునని చెప్పుకొనుచున్నారు. పైగా పశువులకు చాలా గ్రాసం నష్టము కూడా సంభవించగలదు.

తుపానునిధి రూ 47000

ఆంధ్రదేశం గవర్నరుగారి తుపాను నిధికి శీల్కు వారిగ్రామములు రూ 11000 రెండవదఫా పంపిరి. మొత్తం యిప్పటికి రూ 47000 వసూలయింది ..

ఆంధ్ర పార్టిషన్ కమిటీ సభ్యులకు హెచ్చరిక

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు

ఆంధ్రరాష్ట్ర పంపిణీ కమిటీలోని ఆంధ్ర నాయకులమీద గొప్ప భారమున్నది. వీరు స్వప్రయోజనములకో, సాభిమానములకో అక్రమముగా ప్రవర్తిస్తే శాశ్వతమైన అప్రదిష్టపొందుతారు, ప్రజలు సహించరు. ఉద్యోగాలుశాశ్వతముకాదు. ఇపుడు ముఖ్యముగా ఆలోచించవలసిన విషయాలు కొన్నివున్నవి. మద్రాసు నగరాన్ని వదలుకోవడములో రెండు షరతులు పెట్టినాము. ఒకటి మద్రాసునగరము ఆంధ్రులకు అరవలకు ఉమ్మడినగరముగా వుండి కేంద్రంమీదనడచు రాష్ట్రముగా ప్రత్యేకింపబడవలె నని. రెండవది కొన్ని సంవత్సరాలపాటు అనగా నాలుగైదు సంవత్సరాలపాటు హక్కుగా మన ఆంధ్ర రాజధానిని మద్రాసునగరములోనే వుండ నివ్వవలెనని ఈ లోపుగా మనకు తెలంగాణా విషయము ఒరిస్సా ఆంధ్రుల విషయము తేలి మనము నెమ్మదిగా రాజధాని నగరమును నిర్ణయించు గాని అక్కడ తగిన వసతులన్నీ ఏర్పాటుచేసుకొని వెళ్ళిపోవచ్చునని మన యుద్దేశ్యము. ఈ రెండు షరతులు లేకపోయినచో అసలు న్యాయముగా ఆంధ్రులదైన మదరాసు నగరాన్ని ఆంధ్రులు వదులుకొనరు. కాని ఇప్పుడు ఏమిజరుగుచున్నది? ఆంధ్రరాజధానిని ఇపుడే చెప్పవలెనని కొద్దినెలలలోనే అచటికి సాంతముగా వెళ్ళిపోవలెనని అరవవారు తొందరపెట్టుచుంటే మన సభ్యులు అంగీకరిస్తున్నారు. ఇపుడు తప్పితే మన వూరికి రాజధాని రాదేమోనని కొందరికి, ఇపుడు తప్పితే ప్రధాన మంత్రికానేమోనన కొందరికి భయము ఈ విషయములో గవర్న మెంటు ఆఫ్ ఇండియా వారిని కలుసుకొని న్యాయము య్యవలెనని అడుగుదామని ఇటు ఆలస్యమయితే అంటే జనవరి 26 లోగా ఆంధ్రరాష్ట్రము రాదని ఒకబూచిని గవర్నమెంటు ఆఫ్ ఇండియా నాయకులు మనమీద వడికొల్పుతారని అసలే రాష్ట్రమివ్వరని మరి యొక బూచిని మనవారే చూపిస్తున్నారు. ఈ పందు చూచుకొని కామరాజ నాడారుగారు. టి. టి. కృష్ణమాచార్యులగారు మనను నొక్కి మనవెత్తిమీద అక్రమ షరతును రుద్దుచున్నారు ఇంతేగాక మద్రాసునగరము యొక్క ఆదాయప్పులుకూడా ఇపుడే పంపిణీ జరిగి ఆంధ్ర భాగం తీసికొని వెళ్ళమంటున్నారు. ఇటులచేసినచో సమిష్టిగా మదరాసునగరము ఉండవలెనను హక్కును మనము వదలుకొని శాశ్వతముగా మద్రాసు నగరాన్ని అరవలకు ధారాదత్తం చేయవలసినని ప్రకాశంగారు భయపడుచున్నారు. గాని వారికి తగినంత మద్దతు మిగతా సభ్యులిస్తూన్నట్లు కనపడుటలేదు. దీనితో మద్రాసు నగరానికి సొంతముగా నీళ్లు వదలుకోవలెను. ఆ వెంటనే మద్రాసుని ఆంధ్రకాంగ్రెసు కమిటీని రద్దుపరచి మద్రాసు నగరమంతా అరవ కాంగ్రెసు కమిటీక్రిందికి తెస్తారు. శ్రీయుత కామరాజనాడారుగారి పని పూర్తి అవుతుంది.

ఇందులో శ్రీ బాగ్ పొత్తు లేగవులాట. దాని ప్రకారం జనసంఖ్యనుబట్టి గాక ప్రతి జిల్లాకు సమాన శాసనసభ్యుల సంఖ్య ఉండాలనే విషయం, ఉత్తర కొనన ఉన్న ఇచ్ఛాపురమునకు ఏడువందల మైళ్లదూరమునునున్న మరియొక కొనన ఉన్న అనంతపురములో 'రాజధానినగరము స్థాపించవలెనట. ఆంధ్ర విశ్వవిద్యాలయము విజయవాడలో నున్నా న్యాయ్లో రాయలసీమ జిల్లాలవారు దానిక్రిందనే ఉండి దానిని ఉత్తరంగా వాల్తేరుకు మార్చగానే తమకు చాలా దూరమైనదని చెప్పి రాయలసీమజిల్లాలు ఆంధ్రవిశ్వవిద్యాలయముతో విడిపోయి మరల మద్రాసువిశ్వవిద్యాలయంలోచేరినారు ఇంకా ఉత్తరం నా ఛత్రపురం వరకు ఆంధ్ర రాష్ట్రము లో కలపవలెనని మనము కోరుతూ అంతి పురములోగాని ఆంధ్ర రాజధాని పెట్టమని కోరడము యెంత విశాలదృష్టితో ఆలోచించబడుతున్నదో ఆలోచించవచ్చును. అచట బిల్డింగులు లేకపోయినా పాకలలోను కుటీరములలోను, డేరాలలోను ఉంటామనిన్నీ, యింగువల్ల పేదలకు సహాయము చేసినవారగుదున్నామనిన్నీ శ్రీ కళా వెంకట్రావుగారు ప్రకటించినారు. మహాత్మాగాంధి నిజమైన శిష్యులైన వెంకట్రావుగారు యిటుల వ్రాయుట భావ్యమే వున్నది గాని, మంత్రుల శాసన సభ్యుల జీతాలు ప్రయాణపు ఖర్చులు చాలా తగ్గించుకుంటేను, ఆ కాలి విమాన ప్రయాణాలు మాని వేస్తేను పేదలకు యెక్కువ లాభంచేసిన వారగుదురని వారికి నేను విన్నవించుచున్నాను అనంతపురములో పెద్ద కళాశాలవున్నది. దానిని విశ్వ విద్యాలయ కేంద్రముగామార్చి అక్కడనే సెనేటు భవనము కట్టవచ్చును. ఇంకా పదిహేను సంవత్సరాలవరకైనా వి. పెబ్లియు.డి.విద్యుచ్ఛక్తి మంత్రి రాయలసీమ కాపరస్తులుగా నుండవలెనని ఏర్పాటు చేసుకోవచ్చును. రాయలసీమలోని తిరుపతిలో హైకోర్టు పెట్టుకోవచ్చును. రాయలసీమ ఆర్థికాభివృద్ధి విషయములో ప్రధానస్థాన మివ్వవచ్చును గాని అసలు న్యాయము పలుకుబడి వుండాలె గాని ఇతరభాగములకు ఇబ్బంది కలిగేచోట రాజధాని ఉంటె ఆర్థికవిద్యావిషయకాభివృద్ధికెటులసమన్వయముకలుగునో తెలియకున్నది ఇంకొక ముఖ్యమైన విషయమేమనగా రాజధానినగరము రాయలసీమలో వారి యిష్టమువచ్చిన చోట పెట్టు హక్కువారికి కలిగి యుండేయుండు హైదరాబాదువచ్చినను అక్కడరాజధానిని పెట్టుటకు వీలుండదు. ఎందువల్లననగా అది రాయలసీమలోదిగాదు. శ్రీబాగ్ పొత్తు ప్రకారము రాయలసీమకు బైట రాజధానిని పెట్టకూడదు గనుకనే 1937 లో శ్రీ బాగ్ పొత్తు జరిగినపమ్మట దేశములో అనేక మార్పులు జరిగినందున రాజధాని సమస్య ఆ పొత్తునుబట్టి నిర్ణయించవీలులేదని నేను నిర్మొగమాటముగా చెప్పుచున్నాను. వీలయినంతవరకు దానిని అమలు జరుపవలసినదే ఏది ఏటులున్నా 26 జనవరిలోగా ఆంధ్రరాష్ట్రము రాదనే బూచికి భయపడి అరవవారు పెట్టే అక్రమ షరతులకు ఒప్పుకోకూడదు ఆంధ్రరాష్ట్రము ఆలస్యమయినా సరేకాని ఆంధ్రులకు అవమానము జరగకూడదు. నిజమైన పరిస్థితులు తెలుపుట నావిధియని తలచి ఈ ప్రకటన చేయుచున్నాను.

న్యాయ కార్యశాఖల విభజన

జిల్లా మాజిస్ట్రేటుల నియామకం

మదరాస్, డిసెంబర్ 27: తిరునెల్వేలి సబార్డినేటు జడ్జి శ్రీ యస్. వరదరాజయ్యంగార్ చిత్తూరులో నూ, మచిలీపట్నం ప్రిన్సిపల్ సబార్డినేటుజడ్జి శ్రీ యస్. వరసింహాలుయ్యలో అనంతపురం, బళ్ళారిజిల్లాలకు మాజిస్ట్రేటులుగా నియమించబడిరి

మదనపల్లి జిల్లా మునసబు శ్రీ డి సుబ్బారావు మదనపల్లి సబ్ డివిజనల్ మాజిస్ట్రేటుగ నియమించబడిరి.

ఉద్యోగవార్తలు

పశ్చిమ గోదావరిజిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ యం. చలపతిరావుకు 4 నెలలు శలవు మంజూరుచేసిరి.

విశాఖపట్నం అడిషనల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎ. యస్. రాజాఅయ్యర్ కు 3 నెలలు శలవొసగిరి.

పిఠాపురం ఎస్టేటు మేనేజరు శ్రీ యం. వెంకటేశ్వర్లుగారికి 2 నెలలు శలవొసగిరి.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు అసిస్టెంటు సెక్రటరీ శ్రీ పి వి కృష్ణమూర్తికి డిసెంబర్ 4 నుండి 6 నెలలు శలవొసగిరి.

గంటల పంచాంగం

విరోధి సం॥ పుష్య శు॥ దశమి

1949 సం॥ డిసెం॥ 29 గురువారం

శు॥ దశమి 24.0 అశ్వి 8 38 వర్జ్యం రా 11.7 ల 12.55 ను

శు॥ దశమి డిసెం॥ 30 శుక్రవారం

శు॥ దశమి ఉ 6.46 భరణి తె 6.29 వర్జ్యం ప 2.22 ల 4.10 ను.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ పుష్య శు॥ దశమి

గురువారం

స్వతంత్ర ఇండొనీషియా

నాలుగు సంవత్సరములు విపరీత రక్తపాతమునకు హేతుభూతమైన డచ్-ఇండొనీషియా వివాదము శాంతిమార్గమున శాశ్వతముగ పరిష్కారమై, ద్వితీయ ప్రపంచ సంగ్రామము ముగిసినాప్పటికిని, తీవ్ర అంతర్యుద్ధమునకు రంగమైన ఇండొనీషియాలో శాంతి ఏర్పడి స్వతంత్ర ఇండొనీషియా ప్రజారాజ్యము అవతరించినందుకు సంతసింపనివారు ఉండరు. దాదాపు నాలుగు శతాబ్దములు పరాధీనతలోనున్న డచ్ తూర్పు ఇండియా దీవుల ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యమును పొంది నాటి ఆసియా ప్రజలలో సముచిత స్థానమును పొందుటతో ఆసియా ఖండమున వలస విధానము సంపూర్ణముగ రద్దయినదని చెప్పవచ్చును. 1947 వ సంవత్సరము ఆగస్టు 15 వ తేదీన బ్రిటన్ భారత దేశమునుండి వైదొలగుటతో ప్రారంభమైన ఈ ప్రకరణము 1949 డిసెంబరు 27 వ తేదీన జూలియానా రాణి ఇండొనీషియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ హట్టాకు ఐక్య ఇండొనీషియాపై ఇంతవరకు డచ్ ప్రభుత్వమునకు గల అధికారమును దఖలు పరచుటతో ముగింపు దశకు వచ్చెను. మలయానుండి బ్రిటిష్ వారు, ఇండో-చైనానుండి ఫ్రెంచివారు వైదొలగినగాని ఈ వలస విధానమునకు స్వస్తి వాచకము చదివినట్లుగాదు. ఆ ప్రాంతముల విముక్తి అనతికాలములోనే జరుగగలదని ఆశింపవచ్చును.

స్వతంత్ర ఐక్య ఇండొనీషియా అవతరణ భారత దేశమునకు, భారతీయులకు గర్వకారణము. ఐక్యరాజ్య సమితి నియమించిన సామరస్య సంఘము కుదిర్చిన ఒడంబడికలన్నియు భగ్నమై, సాధించిన ఫలితములు నిష్ప్రయోజనములై తిరిగి ఇండొనీషియా శాశ్వతముగ డచ్ వలసరాజ్యము కానున్న సమయమున భారత ప్రధానమంత్రి 'ఇండొనీషియా మహాసభ'ను జరిపి ఐక్యరాజ్య సమితికి, ప్రపంచ రాజ్యములకు కర్తవ్యమును బోధించెను. సమితిసంఘములందు భారత ప్రతినిధివర్గము జరిపిన నిరంతర కృషి ఫలితముగ అఖిలాసియాకు వ్యాపింపవలసిన అంతర్యుద్ధము ఇండొనీషియాకే పరిమితమై తుదకు అచటకూడ యుద్ధవిరమణ సాధ్యమయ్యెను. తత్ఫలితముగ ఈ సమస్యా పరిష్కారమునకు ప్రశాంత వాతావరణమున రౌండుటేబిల్ సమావేశము జరిపి మార్గమును అన్వేషించుటకు వీలు కలిగెను. ఆ సమావేశమునందు కుదిరిన ఒడంబడిక ఫలితముగనే మొన్నటి దినము ఆసియాలో మరొక స్వతంత్రరాజ్యము అవతరించినది.

19 వ శతాబ్దమున ఫ్రాన్సు, ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలమున బ్రిటన్ యూరపునందలి స్వాతంత్ర్యోద్యమములకు పీఠములైనట్లే ద్వితీయ సంగ్రామానంతరము, ముఖ్యముగ 1947 వ సంవత్సరము ఆగస్టు 15 వ తేదీనుండి ఆసియాలోని జాతీయ స్వాతంత్ర్యోద్యమములకు భారతదేశము పీఠమైనది. భారత జాతీయ కాంగ్రెస్ గత రెండు దశాబ్దములుగ తన స్వాతంత్ర్యోద్యమ ఆశయ, లక్ష్యములను విస్పష్టము చేసి పరాధీన దేశములన్నింటి స్వాతంత్ర్యమే తన లక్ష్యముగ ప్రకటించియుండెను. పరిపాలనాధికారము చేజిక్కిన అనంతరము, కాంగ్రెస్ అధికారరీత్యా ఆ లక్ష్యసాధనకు కృషిచేయుట సహజము.

ఆసియా జాతీయ స్వాతంత్ర్యోద్యమముల సఫలతకు ఈవిధముగ కృషిచేసి భారత దేశము ప్రాచ్య ఖండమున సామ్రాజ్య విధాన ప్రాబల్యమువలన విచ్ఛిన్నమైన ఐక్యతను, సాంస్కృతిక సంబంధములను పునరుద్ధరించుచున్నది. ఐక్య ఆసియా లక్ష్యసాధన ద్వారా భారత దేశము సుస్థిర ప్రపంచ శాంతికి ప్రాతిపదిక నేర్పాటు చేసెను. ఐక్య ఆసియా నిర్మాణానంతరము యూరపు-ఆసియా ఐక్యత, ఏకప్రపంచమును సాధించుట సుకరమగును, కనుకనే భారత ప్రధానమంత్రి స్వతంత్ర ఇండొనీషియా ఉత్సవముల సందర్భమున 1949 డిసెంబరు 27 అఖిలాసియాకు పర్వదినమని ప్రకటించిరి.

క్రొత్తగ స్వాతంత్ర్యమును పొందిన అనేక ఇతర దేశముల వలెనే, ఇండొనీషియా కూడ క్లిష్టమైన ఆర్థిక, రాజకీయ సమస్యలను పరిష్కరించుకొనవలసి యున్నది. భారత దేశమునకు ఉన్నట్లే ఇండొనీషియాకు సమర్థులైన నాయకులు గలరు. దేశమునకు స్వాతంత్ర్యమును సంపాదించినవారు ప్రభుత్వ సారథ్యమును వహించియున్నందున, ప్రజల నెదుర్కొనుచున్న ఆర్థిక సమస్యలన్నియు తృప్తికరముగ పరిష్కారము కాగలవని స్వతంత్ర రాజ్యములలో ఇండొనీషియా సముచిత స్థానమును పొందగలదని ఆశించుచున్నాము.

ఉత్కళరాష్ట్రానికి రాష్ట్రపతిరాక

రాజధానిలో అఖండ స్వాగతం

(స్వకీయ విలేఖరి)

కటకం, డిసెంబరు 28: రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారు నేడుదయం భువనేశ్వరం నుంచి కారులో ఇక్కడకు వచ్చారు. రాష్ట్రపతి రావడంతోడనే స్థానిక కాంగ్రెస్ సంస్థలవారూ, విద్యాశాఖమంత్రి లింగరాజ పాణిగ్రాహి వారిని పూదండలతో ముంచివేశారు. ఖజ్జూరి నదిగట్టు నుంచి రాష్ట్రపతి బసచేస్తున్న ప్రభుత్వ భవనంవరకూ దారిపొడవునా స్వాగత వచనాలుగల జెండాలు ఏర్పాటు చేశారు.

భువనేశ్వరంలో రాష్ట్రపతి పట్టాభి విమానం దిగడంతోడనే ఉత్కళరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వనాధదాస్, కార్యదర్శి విజయకుమార పాణి, గవర్నర్ కార్యదర్శి భవానీశంకర మిశ్రా స్వాగత మిచ్చారు.

ఈ మధ్యాహ్నం ఉత్కళ విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం చేసినతర్వాత రాష్ట్రపతి రేపటినుంచీ మయూర్‌భంజ్, బాలసూర్, ఢెంకనాల్, పూరీ, గంజాం జిల్లాలలో పర్యటనచేసి, 31 వ తేదీన ఉత్కళరాష్ట్రమునుంచి వెడలిపోతారు.

ప్రత్యేక ప్రభుత్వంతో బాటు ఆంధ్రకు ప్రత్యేక హైకోర్టు

సిబ్బంది ఉపసంఘ నివేదికపై విభజనసంఘ చర్చ: పంపకంపై ఆంధ్రసభ్యుల అభిప్రాయం

చెన్నపట్నం, డిసెంబరు 28: ఆంధ్రరాష్ట్ర రాజధాని విషయమై విభజన సంఘములోని ఆంధ్రసభ్యులు ఇంతవరకూ ఒక ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చియుండనందున నేటి విభజన సంఘ సమావేశమునందీ ప్రస్తావన రాలేదు. చెన్నరాష్ట్ర ప్రభుత్వము విభజన సంఘ తీర్మానములపై తమ యభిప్రాయమును కేంద్రప్రభుత్వమునకు నివేదించులోపున ఆంధ్రసభ్యులు తమ రాష్ట్రరాజధానికి పేరు తెలిపెదరని తెలియుచున్నది.

నిన్న, నేటి సమావేశములలో విభజన సంఘమువారు పబ్లిక్ సర్వీసెస్ కమిషన్, ప్రత్యేక హైకోర్టు ఏర్పాట్లు, నిర్మాణములోనున్న ప్రాజెక్టుల విషయము చర్చించినట్లు తెలుస్తున్నది. ఆంధ్రకు వేరుగా పబ్లిక్ సర్వీసెస్ కమిషన్, హైకోర్టు ఉండవలెనని సభ్యులభిప్రాయపడినట్లు, నిర్మాణములోనున్న ప్రాజెక్టులను పూర్తి చేసుకొను బాధ్యత ఆ ప్రాంత ప్రభుత్వానిదేనని భావించినట్లు తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము నిమిత్తము నియమించబడిన విభజనసంఘము ప్రతిరోజు సమావేశమై అనేక విషయములలో ఏకీభావమునకు వచ్చినట్లు తెలియుచున్నది.

అయితే ఇంకనూ రాజధాని, బళ్ళారి జిల్లాలోని కన్నడ తాలూకాలభవిష్యత్, నిర్మాణములోవున్న ప్రాజక్టులు హైకోర్టు నిర్మాణము మొదలగు ప్రధాన విషయములు ఇంకనూ ఆఖరు నిర్ణయము కాలేదు.

విభజనసంఘము నేటి ఉదయపు సమావేశమై సిబ్బంది ఉపసంఘ నివేదికను చర్చించిరి. రేపు చర్చ ముగిసి నిర్ణయములు జరుగవచ్చును. ఆర్థిక ఉపసంఘమువారి నివేదిక పరిశీలనకూడ పూర్తిచేయగలరని తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్రమునకు ఇండియాచట్టము 229 సెక్షను క్రింద ప్రత్యేకముగ హైకోర్టు నిర్మాణము విషయమై తీసుకొనవలసిన చర్యలగురించి కమిటీవారు పరిశీలించిరి. ప్రత్యేక హైకోర్టు ఏర్పరచుటకు సెక్షన్ 229 క్రింద ఉభయ శాసనసభలు తీర్మానించి గవర్నరు జనరలుకు పంపవలసియున్నది.

రాష్ట్రశాసనసభలపరించిరాడ విభజన సంఘమువారు చర్చించిరి. కాని అంత్యనిర్ణయము జరుగలేదు. ఇందుకు ఒక సూత్రము ననుసరించి పథకమును తయారుచేయుచున్నారు. ఈ పథకము అందగానే విభజనసంఘము అంత్యనిర్ణయము చేయును.

నిర్మాణములోవున్న ప్రాజెక్టుల విషయమై చర్చించిరి. ఆయాప్రాంతములలోవున్న మాచ్‌ఖండ్ లోయరు భవానీ ప్రాజెక్టులగురించి కష్టమేమీ లేదు అయితే కన్నడ తాలూకాలు, ఆంధ్ర రాష్ట్రమునకు సంబంధించిన తుంగభద్ర ప్రాజెక్టుగురించి నిర్ణయించవలసియున్నది.

బళ్ళారిలో ఈ ప్రాజెక్టువల్ల కన్నడ తాలూకాలలో 1,33000 యకరములు ఆంధ్రరాష్ట్రములో 1,66000 యకరములు సాగు అవును. ఈ ప్రాజెక్టు బాధ్యత ఆంధ్రరాష్ట్రమునకు వుండుట సహజము. అయితే ఏ రాజకీయ కారణములవల్లనైనా అట్లు జరుగనియెడల తుంగభద్ర ప్రాజెక్టు హెడ్‌వర్క్సు మదరాసురాష్ట్రము క్రింద, దిగువకాల్వల భాగము ఆంధ్రరాష్ట్రము క్రింద వుండును. ఈ సందర్భమున ఈ విషయము హైదరాబాదు, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రములకు చెందినందున దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌వలెనే ఒక వ్యవస్థను ఏర్పరచవలెనను ఆలోచనకూడ పరిశీలనకు వచ్చినట్లు తెలియుచున్నది.

విభజనసంఘము ఆంధ్ర, మదరాసు రాష్ట్రములకు వేరువేరు పబ్లిక్ సర్వీసు కమిషన్ వుండవలెనని నిర్ణయించినట్లు తెలియుచున్నది.

బళ్ళారిజిల్లాలోని కన్నడతాలూకాల భవిష్యత్ గురించి ఇంకా నిర్ణయము జరుగలేదు. ఆకన్నడతాలూకా వారి అభిప్రాయములు తెలుసుకొనుటకు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు పబ్లిక్ వర్క్సుమంత్రి యం. భక్తవత్సలంగారు ఈ నెల 30 తేదిన బయలుదేరి బళ్ళారి వెళ్ళుచున్నారు. వారు 1 టవ తేదీన తిరిగి వచ్చినతరువాత దీని విషయమై తుదినిర్ణయము జరుగును.

నేటివిభజన సంఘ సమావేశమునకు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామునిమీనన్ ఆర్థికకార్యదర్శి టి. యస్. రాఘవన్, సహాయశాఖ కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి గార్లు కూడ హాజరైరి.

తుంగభద్రా ప్రాజెక్టుక్రింద ఇప్పటికి 5 కోట్లు అయినదనియు, 16 కోట్లు అంచనా వేసినారనియు, హైడెల్ భాగాలు తీసినచో పదికోట్లు, విద్యుచ్ఛక్తి స్కీముకు మరో పదికోట్లుకూడా కావచ్చునని అధికారులు తెలుపుచున్నారు. ఈప్రాజెక్టును పూర్తి చేసుకోవలసిన బాధ్యత పూర్తిగా ఆంధ్రప్రభుత్వానిదేనని కూడా పేర్కొంటున్నారు.

సిబ్బంది ఉపసంఘ నివేదికపై ఆంధ్రవర్గాల అభిప్రాయం

చెన్నపట్నం, డిసెంబర్ 28: చెన్నరాష్ట్ర విభజనసంఘంవారు నేడు మంత్రి గర్గ తుండిరమున ప్రధాని కుమారస్వామి రాజాగారి అధ్యక్షతను సమావేశమై సిబ్బంది పంపకంపై స్థూలంగా చర్చ చేసినటుల తెలియుచున్నది.

సిబ్బంది పంపక సంఘంవారు తమ సిఫార్సులో 'ఆంధ్ర' శబ్దమునకు నిర్వచనము నిచ్చుచూ ఆంధ్రరాష్ట్రముగా ఏర్పడనున్న జిల్లాలలో వ్రేళ్ళుగా నివసిస్తున్నవారు ఆంధ్రులుగా పరిగణించాలని తెలిపినటుల తెలియుచున్నది. ఈ నిర్వచనం చాలా సంకుచితముగా ఉన్నదనీ, అందువల్ల చాలా గందరగోళమునకు కారణము కాగలదనీ, ఆంధ్ర వర్గములవారు వాదించుచున్నారు. 'ఆంధ్ర' శబ్దమునకు నిర్వచనము ఆంధ్రజిల్లాలలో తనుగాని, తన కుటుంబముగాని ఉన్నవారుగాని, లేక, ఆంధ్ర మాతృభాషగా గలవారు గాని అని చెప్పవలెనని ఆంధ్రనాయకులు వాదించుచున్నారు చెన్నపట్నంలోను, దక్షిణాదిజిల్లాలలోను ఉన్న ఆంధ్రులనుగూడా ఆంధ్రుల నిర్వచనముక్రిందకు తీసుకురావలెను.

ఇప్పుడున్న సిబ్బందిని జనాభా నిష్పత్తిప్రకారం ఆంధ్రరాష్ట్రము స్వీకరించి తీరవలెనని సిబ్బంది ఉపసంఘ సిఫార్సు అయివున్నది. ఈ సిఫార్సు అన్యాయమనీ, ఇదివరకు ఉద్యోగాలలో ఆంధ్రులకు తగిన న్యాయం జరుగలేదనీ, చెన్నపట్నంలో కార్యాలయాలువున్నందువల్ల దక్షిణాదివారు హెచ్చుగా వచ్చి ఉద్యోగాలలో ప్రాబల్యం వహించారనీ, ఆ విధంగావున్న ఆంధ్రేతర ఉద్యోగులని ఆంధ్రరాష్ట్రముపై శాశ్వతముగా రుద్దుట సబబుగాదని ఆంధ్ర నాయకులు అభిప్రాయపడుచున్నారు.

ప్రస్తుతం చెన్నపట్నంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఆంధ్రరాష్ట్రమునకు అవసరములేక మిగిలిపోయిన ఉద్యోగులందరినీ మద్రాసుప్రభుత్వం తమ జిల్లాలలో ఉద్యోగములు చూపించుకొనవలెను.

ఆంధ్రరాష్ట్రములో చేరగోరు ఆంధ్రులను ఆంధ్రరాష్ట్రములోకి అవశ్యము తీసుకొనవలెను. ఈ పద్ధతిని ఆంధ్రులైనవారు సాధారణంగా అందరూ ఆంధ్రరాష్ట్రంలో చేరకోరవచ్చును. అట్లుగాక ఆయా ప్రాంతములలో ప్రస్తుతము ఉన్నట్లే ఉండగోరువారిని బలవంతము చేయ నవసరములేదు.

ఆంధ్రప్రభుత్వం నిర్ణయించు ప్రకారం ప్రస్తుతము ఉన్న జూనియరు ఆంధ్ర ఆఫీసర్లకు ఉచితమైనవుడు ప్రమోషన్లు నివ్వవచ్చును. కగిన ఆంధ్రులను ఆంధ్ర ప్రభుత్వం అధికారులుగా నిర్ణయించు వాక్కు కలిగి ఉన్నది.

ఆంధ్ర,మద్రాసు ప్రభుత్వముల ఒప్పందముపై ఆంధ్రేతర ఉద్యోగులు ఆంధ్రప్రభుత్వములో పనిచేయుటకు రావచ్చును. గాడుమాసములలో తమపని పూర్తి కావచ్చును. అంతవరకు ఉద్యోగుల ఎన్నిక తాత్కాలికముగనే ఉండవలెను. రెండున్నర సంవత్సరములవరకు ఇప్పటి ఏర్పాటులలో మార్పు ఉండరాదని సిబ్బంది సంఘంవారి సూచనను అంగీకరింప నవసరంలేదు. ఒరిస్సారాష్ట్ర విభజన నిబంధనల ననుసరించియే గాడు మాసములైన తర్వాత ఆంధ్రరాష్ట్రమునకు వచ్చిన ఉద్యోగులను తిరిగి మద్రాసు రాష్ట్రమునకు ఉభయుల సమ్మతిపై బదిలీ చేయవచ్చునని ఆంధ్రనాయకులు వాదించుచున్నారు.

ఆంధ్రరాష్ట్రమునకు జనాభా సూత్రము ననుసరించి సిబ్బందిని తీసుకొనవలెనని సిబ్బంది ఉపసంఘంవారు సూచించిరి. ఈ సూత్రమును ఆంధ్ర ప్రభుత్వము అంగీకరింప నవసరంలేదు అనియు, "ఆయా శాఖలలోని అవసరములనుబట్టి మాత్రమే తీసుకొనవలెనని ఆంధ్ర వర్గములవారు అభిప్రాయ పడుచున్నారు. మద్రాసు ప్రభుత్వముతో సంప్రదించి జూనియర్ సీనియర్ ఆఫీసర్ల తరగతుల పంపకం మిగులు ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయింపవచ్చును. ఆస్తి అప్పులను జనాభా సూత్రానుసారముగా పంచుకొని ఉద్యోగములకు వచ్చేసరికి ఆ సూత్రమును వర్జించుట న్యాయముగాదని తమిళ నాయకులు వాదించుచున్నారు. ఇప్పుడే అవసరం లేనివారిని తగ్గించుకోవాలని ఆంధ్రులంటూంటే ఆంధ్రరాష్ట్రము నిధి గాజనాభా ప్రకారం స్వీకరించవలెననీ, తర్వాత ధరించలేనిచో తగ్గించుకోవచ్చుననీ తమిళ నాయకులు వాదించుచున్నారు. పబ్లిక్ సర్వీసు కమిషను ఒక సభ్యునితో నిర్వహింపు కొనవచ్చును. అవసరమైనప్పుడు నూతనాంధ్ర రాష్ట్ర ప్రభుత్వం మరి కొందరు సభ్యులను నియమింపగలదు. అధికారుల సంఖ్యానిర్ణయం సమగ్రంగా ఆలోచించి నూతన ఆంధ్రప్రభుత్వ అవసరాలకు మించి పరిశీలించినమీదట గాని చేయుట సాధ్యముగాదని ఆంధ్రనాయకుల వాదమైఉన్నది.

ఐ. సి. ఎస్. ఉద్యోగులు

చెన్నరాష్ట్రంలో ఇప్పుడు 44 ఐ. సి. ఎస్. ఉద్యోగులు ఉన్నారనియు, కేంద్రప్రభుత్వమునకు పంపించినవారు 19 గురు ఐ. సి. ఎస్. వారు ఉన్నారనియు, ఈ 63 ఐ. సి. ఎస్. ఉద్యోగులలో ముగ్గురుమాత్రం ఆంధ్రులని ఆంధ్రనాయకులు తెలుపుచున్నారు. ఆంధ్రరాష్ట్రమునకు కలెక్టరుగాను, సెక్రటరీలుగాను షుమారు 20 మంది పెద్ద ఆఫీసర్లు కావలసి ఉన్నారు అందులో ముగ్గురు ఐ.సి.ఎస్. లు, గ్గురు పి. సి. ఎస్. లు ఆంధ్రులు ఉండనే ఉన్నారు. మిగతా అధికారుల కోసం ఇతర రాష్ట్రాలలోనున్న ఆంధ్రోద్యోగులను ఆంధ్రరాష్ట్రమునకు బదిలీ చేయమని కోరవచ్చును. మిగతా అధికారులను పి. సి. ఎస్. నుంచి ప్రమోషనునిచ్చి నియమించవచ్చునని కొందరు ఆంధ్ర ఉద్యోగులు అభిప్రాయపడుచున్నారు.

మద్రాసులో మిగిలిపోయినవారందర్నీ ఆ రాష్ట్రము స్వీకరింపవలెననుట న్యాయములేదనియు, అగవలమిగులు గాక ఆంధ్రుల అవసరమునుబట్టి ఉద్యోగులు నియమించుకొనవలెనని ఆంధ్రవర్గముల వారు కొందరనుచున్నారు.

జనాభాప్రకారము ఇపుడున్న 44 ఐ. సి. ఎస్. ఉద్యోగులలో ముగ్గురు ఆంధ్రులుపోగా 14 గురు ఆంధ్రేతరులను కేంద్రప్రభుత్వ సర్వీసులో ఢిల్లీలోవున్న 19 గురిలో ఆంధ్రులకు 6 గురు రావచ్చు, వనియు కాని వారు పై ఉద్యోగములలో ఉన్నందువల్ల ఆంధ్రరాష్ట్రమునకు రాకపోవచ్చుననియూ తమిళ నాయకులు అనుచున్నారు.

సిబ్బంది ఉపసంఘములో ఆంధ్ర ఐ. సి. ఎస్. ఉద్యోగులలో పుల్లారెడ్డి, వి. కె. రావుగారలు ఉన్నను ఆంధ్రేతరుల ప్రశ్న అధికమైనందున ఆంధ్రుల అభిప్రాయము అంతగాపాటింపబడలేదని ఆంధ్ర ఉద్యోగులు అభిప్రాయపడుచున్నారు. శ్రీ పుల్లారెడ్డిగారు సమర్థులు, బలవంతులు ప్రతిభావంతులూ అయినను అల్పసంఖ్యాకులైనందువల్ల చేసుటకు ట్టి వేసినట్లు ఉండిపోవలసి వచ్చినదనియు, వారెంత పెనుగులాడినను అంత ప్రయోజనములేక పోయినదనియు దానికితోడు విభజన సంఘ కార్యదర్శి అయిన ఒక తమిళుడూ, ప్రధాన కార్యదర్శి అయిన ఒక మలయాళీ వారి వారి ఉద్యోగులను విధిగా తీసుకొనవలెనని పట్టుబట్టిరనియు, అందువల్ల సిబ్బంది ఉపసంఘ నివేదిక ఆంధ్రులకు కొంత అన్యాయముగా పరిణమించినదని యని ఆంధ్ర ఉద్యోగి బృందముల వారనుచున్నారు. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పుల్లారెడ్డిగారే వరింపబడగలరనీ, జయపూర్ దివానుగను, మదరాసు కమిషనర్‌గను, మదరాసు ప్రభుత్వ కార్యదర్శిగను దక్షతతో తమ విధులను నిర్వహించినారనియు మంత్రివర్గసన్నిహిత వర్గములవారు తెలుపుతున్నారు విభజన సంఘమువారికి ఆస్తిపాస్తుల అంకెలు, ఉద్యోగిసిబ్బంది అంకెలు, పేర్లు దఖావులు తేలన్నను వాదమును ప్రదర్శించుటలో తెనుగు అధికారు లెవ్వరూ లేనందున, వి. కె. రావుగారిని విభజనసంఘ డిప్యూటీ కార్యదర్శిగా చేయవచ్చునని చెప్పి వెయ్యనందున ఆంధ్రుల దృష్టిలో విభజనలో దెబ్బ తగిలినదని ఆంధ్రవర్గములవారు భావించుచున్నారు. విభజనసంఘ అధికారులలో తగినంతమంది ఆంధ్రులు లేనందున ఆంధ్రులకు అన్యాయము జరిగినదని ఆంధ్ర ఉద్యోగులు భావించుచున్నారు.

నేటి సాయంత్రం సెక్రటేరియట్ లోని ఆంధ్ర ఉద్యోగులు విభజనసంఘంలోని ఆంధ్ర సభ్యులకు ఒక మహజరును పెట్టుచున్నారు, విభజనసంఘములోని ఆంధ్ర నాయకులు ఈ సమస్యను కూలంకషముగా

పోలీసులకు-కమ్యూనిస్టు ఖైదీలకు సంఘర్షణ

(1-వ పేజీ తరువాయి)

ఇక్కడ గుంపులు నిన్న పోలీసులను, రాళ్లు టపాకాయలు మొదలైనవాటితో ఎదుర్కొన్నారు. దీనికి ఫలితంగా ఒక సబిన్‌స్పెక్టరుకు, ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయి. గుంపులోఉన్న జనానికి చాలామందికి లాఠీ దెబ్బలు తగిలాయి. ఈ సందర్భంలో గుంపులోఉన్న 11 గురిని నిర్బంధించారు. ఈ నిర్బంధింపబడిన వారిలో 5 గురు స్త్రీలుకూడా ఉన్నారు.

అసలు ఈ గందరగోళం అంతా నిన్న హాజరాపార్కులో పనమటి బెంగాలీ ఉపాధ్యాయుల సమావేశంలో ప్రారంభమైంది. ఈ ఉపాధ్యాయుల సంఘం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్నదట, ఈ సమావేశంలో ఉన్న కొంతమంది కమ్యూనిస్టు నినాదాలు చేస్తూ ఆక్షేపణీయమైన కరపత్రాలు పంచిపెట్టడం ప్రారంభించారట, ఇంతలో పోలీసులు కలగజేసుకుని ఈ గుంపును చెదిరి పోవలసిందని ఆజ్ఞాపించారట.

అయినా గుంపులోని వారు తమ పనులు మానక పోవడంవల్ల పోలీసులు లాఠీచార్జీ చేశారు. దీనిపై గుంపు పోలీసుల మీద టపాకాయలు, రాళ్ళు రువ్వడం ప్రారంభించారని తెలుస్తున్నది. ఆ పైని పోలీసులు మరొకసారి లాఠీచార్జీ చేసి గుంపులను చెదరగొట్టి వేశారు.

ఇంకా బెలియాఘాట్ అనే చోట కూడా పోలీసులు రేసుకింగు గిడ్డంగి ఎదురుగుండా నినాదాలు చేస్తున్న కూలీలపై లాఠీచార్జీ చేసి, చాలామందిని నిర్బంధించారని తెలుస్తున్నది పని నుంచి తొలగింపబడిన 60 మంది కూలీలు ఈ గిడ్డంగి ఎదురుగా నిలబడి నినాదాలు చేస్తూ, ఆ వ్యతి ప్రదర్శనం జరిపారట పోలీసులు రాగానే వీరు దగ్గర వెళ్ళిపోయారట, కాని పోలీసులు వెళ్ళిపోగానే వీరంతా తిరిగి మళ్లీ ఆ ప్రదేశానికి వచ్చి, క్రొత్తగా ఏర్పాటైన కూలీలను పని చెయ్యకుండా పికెటింగు చెయ్యడం ప్రారంభించారట ఆ పైని మళ్లీ పోలీసులు వీరందరి మీద లాఠీచార్జీ చేసి చెదరగొట్టి వేశారని తెలుస్తున్నది.

నిన్న విచారణలో ఉన్న 38 గురు ఖైదీలు తమ ఇబ్బందులు మేజిస్ట్రేటుకు విశదంగా తాము కోర్టులోనించి కదలమని భీష్మించుకుని కూర్చున్నారు, ఈ ఖైదీలందరు నిన్న చిత్పూరు ప్రాంతంలో జరిగిన అల్లర్ల సందర్భంలో నిర్బంధింపబడ్డారు. నిన్న కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఒక ఊరేగింపు వస్తుండగా పోలీసులు కూడా వారి వెను వెంటనే నడిచి వెళ్లారట. అంతట ఆ గుంపు పోలీసుల పై బాంబులు మొదలైనవి విసిరారు, అంతట పోలీసులు గుంపుపై లాఠీచార్జి చేసి, తుపాకులు పేల్చారు. ఆ సందర్భంలో, పోలీసులు ఈ ఖైదీలను నిర్బంధించారని తెలుస్తున్నది.

కోర్టు ఇన్‌స్పెక్టరు కలగజేసుకోవడం వల్ల ఈ ఖైదీలందరు తమ ప్రతినిధులను పంపించడానికి వారి ద్వారా తమ ఇబ్బందులు తెలియ చెయ్యడానికి, అంగీకరించారు. మేజిస్ట్రేటు ఆ ప్రతినిధులను తమ ఇబ్బందులు లిఖితపూర్వకంగా తెలియచెయ్యమని ఆదేశించారట. దానికి ఆ ప్రతినిధులు అంగీకరించి కోర్టు విడిచి వెళ్ళారు. ఈ ఖైదీలను కొందరిని పోలీసు మీద విడిచి మరి కొందరిని జైళ్ళల్లో ఉంచారని తెలుస్తున్నది.

నాగపూర్ నెహ్రూకు స్వాగత సన్నాహాలు

నాగపూరు, డిసెంబరు 27: డిసెంబర్ 31 తేదీన ఇక్కడికి వచ్చునప్పుడు ప్రధాని పండిత నెహ్రూకు ఘనమగు స్వాగతమొసంగుటకై యత్నాలు సన్నాహములు చురుకుగా జరుగుచున్నవి. ఆనాడే పండిత నెహ్రూగారు ప్రపంచశాంతికాముల సభలో సుపన్యసించును. జనవరి 1 తేదీ ఉ॥ 8.30 కు ఆయన నాగపూరు విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసమునుగావించును. ఆనాడు సాయంకాలము ఆయన ప్రభుత్వ భవనములో పత్రికా ప్రతినిధుల సభలో ప్రసంగించును.

సినీసవరణబిల్లుకు గవర్నరుజనరలు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 27: సినిమాటగ్రాఫు సవరణబిల్లు గవర్నరుజనరలు ఆమోదమును పొందినది. ఫిల్ముల సెన్‌సార్‌షిప్ కేంద్రప్రభుత్వాధికారము క్రిందికి తీసికొనివచ్చుటయు సెన్సారు చేయుటదని దేశమందంతట ఒకేరీతిగా నుండునట్లు చూచుటయు బిల్లుద్దేశ్యమై యున్నది నూట్టికు ఎప్పుడుఅయితులు నికి వచ్చునో పవిత్రమునా గెజెట్లు ప్రకటించ [illegible] నిర్ణయించి, మంచి, [illegible] హక్కుల రక్షింపుటకు [illegible] ఆంధ్ర ఉద్యోగి బృందము [illegible] చున్నారు.

ఉప్పుటేరుశంకుస్థాపన

1-వ పేజీ తరువాయి

పంటల నష్టమూ యథాప్రకారమే జరుగుచున్నది.

4. సీతవరలి, దొడ్డిపట, రామవరం, ఇంకా మా గ్రామాల ప్రజలు పోలరాజు కాలువనుండి పంటకాలువలు మా పైపులను త్రవ్వించుని ఎన్నో రోజులనుండి ప్రార్థిస్తున్నాము. మా ప్రార్థన ఇప్పటి వరకూ అరణ్యరోదనమే అయినది.

5. కైకలూరు కాలువక్రింద 7 వేల ఎకరాలు సాగుకున్నది. విజయాం చివర వద్ద పోలరాజు కాలువక్రింద 6 వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నది. కనుక పోలరాజు కాలువనుండి రెండు మూడు పంట కాలువలు త్రవ్వించినచో మా వ్యవసాయ పరిస్థితులు పూర్తిగా మారిపోయి, అధికోత్పత్తి సిద్ధించగలదు. అంతేకాక ఈ తిప్పను సమస్యలను మీరు పరిశీలించి పూర్తి చేయించినచో ప్రజలు మీకు కృతజ్ఞతలు చెప్పుకోగలరు.

'ఆంధ్రపత్రిక' కాదేవరి కూడా వివేకురి ఇట్లువ్రాసెను: ఉప్పుటేరుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపనచేసే నిమిత్తం పబ్లిక్ వర్క్సు మంత్రి గారిని భక్తవత్సలం గారు ఇక్కడికిచ్చి భీమవరం మీదుగా పోతేశ్వరం వెళ్ళిరి మంత్రి గారికి ఇక్కడ హైస్కూలు వద్ద సూపరింటెండింగు ఇంజనీరు ఎస్. దురానీ, డివిజనల్ ఇంజనీరు సి. కృష్ణారెడ్డి, అసిస్టెంటు ఇంజనీర్లు పి. సూర్యనారాయణ, టి. నారాయణరావు మున్నగు వారు ఇతర స్థానికోద్యోగులు స్వాగత మిచ్చిరి.

పట్టాభిగారి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

గాని అటువంటి దేశముల యొక్కటికి కాను ఇందుకల్ల విధిభావమూ పన్నిహితం కావటానికి కూడా యెంతో నావకాశం వుంటుంది. మనభావ, లక్ష్మిటికి సాత్విస్థానమైన సంస్కృతి భావముఁచి అవతరించిన ఒకే రక్త జాతీయభావము మనం తయారు చేసుకోగలుగు నుదినం రావచ్చు. అది దైవం తైవా గర్వించ దగిన సుదినం.

"సర్వ సౌభాగ్య స్థితి" అందుకోవటానికి మానవజాతి యుగయుగాలుగా యెంతో ప్రయత్నం చేసి గాలించి. కాలం యెంతో మారిపోయింది. ఒకనాడు కేవలం ఆదర్శంగా మాత్రం వున్న అహింసాది విషయాలిప్పుడు ఆచరణసాధ్య విధానాలుగా పెంపొందాయి.

"అహింస ఈనాడు కేవలం యితిహాసాలూ జాతక కథలూ సంబంధించిన విషయంగా మాత్రమే లేదు. దానిని [illegible] ప్రయోగాత్మకంగా [illegible] 27 ఏండ్లు అహింసాయుత పోరాటం ద్వారా యీ సత్యాన్ని మనం ప్రపంచానికి నిరూపించి చూపించాం. తదాంతో ఆ సూత్రం భారత దేశంలో మారింది. శాంతి దశనుంచి స్వతంత్ర రిపబ్లిక్‌గా ఆ తిరించిన మహోన్నత దిశాప్రవేశంలో [illegible] కన్నా రూపుదిద్దుకొంటున్నది. చుట్టుపక్కల పొడచూపిన విదేశీయులనుండి యీ విభాగంలో బోధపడుతుండ అటువంటి జాతీయ పిత లభించటం మనపూర్వపుణ్యం అటువంటి మహర్షికి, ఆత్మత్యాగికి సమకాలికులం కావటం మన అదృష్టం. ఆయన సిద్ధాంతాలను అర్థంచేసుకొని విశ్వసామ్రాజ్య నిర్మాణానికి ఆయన యెట్లా శంకుస్థాపన చేశారో అవగాహనచేసుకోవాలి. "వికేంద్రీకరణ యొక్క ఉద్దేశ్యాన్ని గాంధీజీ చేసిన ఈనాడు మారుమోగుతున్నది, ఒకనాటి తంతానికి పిలుపుగా దీన్ని ప్రతిపాదించారు. గాంధీజీ నాన్ని మనకి విశేషంగా యిచ్చిపోయినాడు.

"మీరు గ్రామాల్ని పునరుద్ధరించండి, పరిశ్రమల్ని ఏర్పాటుచేయండి" [illegible] మీకు కావలసినదేమిటి భారత దేశం గాంధీజీ అనుసరించి మనం?

పెద్ద పెద్ద నిర్మాణాలకు ఇదంతా అవసరమేమిటి? యంత్రాలు పని చేయటం, ఈ ప్రైవేటు పన్నాహాలు యేమిటి? [illegible] భారం పెరిగి కొని పోతున్నాం.

"ప్రపంచ సమృద్ధి మనకు వారసత్వంగా లభించిన ఈ నాటి విధానాన్ని తిరిగి [illegible] పోటీ పోకుండా నికి మనకు స్వతంత్రత గాని అవకాశం గాని కనుపించటం లేదు. ఈ పరిణామం దశలో మనం పూర్తిగా అనువరించటమే మనం గెస్తున్నాం. పైగా విదేశీ వస్తువ్యాపారాలు కూడా తోలగి రహిత ఆదరణ పూర్వం [illegible] పోతున్నాం. నిజమైన స్వాతంత్ర్యం కావాలంటే అందుకు సరిపడే వాతావరణం అవసరం. అన్ని [illegible] ప్రారంభించవలసిన వారు, పట్టణాలపై [illegible] లేక [illegible] ఈ నాటి దేశస్వరూపం మార్చే, ప్రపంచ శాంతి స్థాపనకు మనం నిర్మాణం చేయవలసిన ఆ పరం కృషి [illegible] అన్నారు.

కాంగ్రెసుపై పెట్టుకున్న ఆశలన్నీ భగ్నంకావటమేమననిరాశకుకారణం

అ. భా. హిందీ సమ్మేళనంలో ఆచార్య నరేంద్రదేవ్ వివరణ

హైదరాబాదు, డిసెంబరు 27: "భారతదేశం అభివృద్ధియై ప్రపంచ దేశాలలో గౌరవస్థానమును ఆక్రమించవలెనంటే, సాంఘిక హీనస్థితినుండి, మానసిక అలసత్వమునుండి గూడ మనం పురోగమించాలి. ఈ రెండే మనను వైజ్ఞానికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి కానీకుండా నిరోధిస్తున్నవి." అని లక్నో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య నరేంద్రదేవ్ నేడిక్కడ అ. భా. హిందీ సాహిత్యసమ్మేళనపు సాంఘిక శాస్త్ర సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

కాశీ హిందూ విశ్వకళాపరిషత్తు చరిత్రాధ్యాపకుడు రామశంకర త్రిపాఠి కు సమావేశాని కధ్యక్షత వహించాగ, శ్రీమతి లీలావతి నాథాగే స్వాగతోపన్యాసం చదివినది.

ఆచార్య నరేంద్రదేవ్ ఇంకా ఇలాగ ఉపన్యసించారు.

"మనం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి ఒక విధమైన నిస్పృహా, నిరుత్సాహం దేశమంతటా అలముకున్నది. మన స్వాతంత్ర్య సమరంలో ఏ త్యాగదీక్ష, సేవానిరతి మహోజ్వలంగా ప్రకాశించాయో అవి నేడు అదృశ్యమైపోయినవి. ఈ నిరాశ నిరుత్సాహాలకు మూలకారణమేమిటో కనుగొంటేనేగాని, దానికి విరుగుడు కనుగొని, మన నూత్న స్వాతంత్ర్యము ఎదుర్కొంటున్న అనేక క్లిష్ట సమస్యలను పరిష్కరించజాలము. కాంగ్రెసు అధికారంలోకి రాకముందు, దేశంలోని ఆకలిని, దారిద్ర్యాన్ని నిర్మూలిస్తానని ప్రజలకెన్నో ఆర్థిక, సాంఘిక సంస్కరణలను ఆశ గొలిపినది ఈ ఆశ భగ్నం కావడమే మన నిరుత్సాహానికి కారణము.

అయితే మనం భారాన్ని పూర్తిగా ప్రభుత్వం మీదనే పడవేయరాదు. ప్రభుత్వము అనేక క్లిష్ట సమస్యలలో ఇరుక్కొని వున్నది. మనం మన కార్యమీద నిలబడాలి. ప్రభుత్వము తమ బాధ్యతలను పూర్తిగా నెరవేర్చ గలిగిందా లేదా అనే విషయాన్ని గూర్చి నేనిప్పుడ మాట్లాడను. కాని ప్రజలు స్వతంత్ర భారతంలో తమ కర్తవ్యాలను గుర్తించవలెనని మాత్రం నేను కోరుతున్నాను.

ఈనాడు ఆసియా దేశాలకు నాగుడ ముఖ్యావసరము లున్నవి; అవి జాతీయత, ప్రజాస్వామ్యము; పారిశ్రామికాభివృద్ధి, పాశ్చాత్యదేశాలతో సమానంగా మనము పురోభివృద్ధి కావలెనంటే ఈ అవసరము సాఫల్యమే మార్గము. మనం సాధించిన దీప్తి స్వాతంత్ర్య సమరం కారణంగా ఇండియాలో జాతీయత, ప్రజాస్వామ్యం ఈ రెండూ ఏకరూపం దాల్చినవి. ప్రజలలో విజ్ఞానగంధం లేకపోవుట చేత, ప్రజా స్వామ్యమంటే ఏమిటో సరిగా అర్థం చేసుకొనలేక పోవుటచేత, ఇండియాలో ప్రజారాజ్యం ఇప్పటివరకూ ఏర్పడలేదు సాంఘికంగా ఆర్థికంగా ఇంకా మనం వెనుకబడియే వున్నాము. ఇండియాలో నిజమైన ప్రజాస్వామ్యమును ప్రవేశ పెట్టుటకు ముందు మతసంబంధ విద్వేషములను, రాష్ట్రీయ విరోధములను, భాషా వివాదములను మనం, జయించవలసి యున్నది. పూర్వపు వివాద విభేదములన్నిటినీ మరచి, క్రొత్త విలువలను అంగీకరించి, క్రొత్త వ్యవస్థా నిర్మాణమునకు మనం తయారు కావాలి ఆర్థికంగా, వైజ్ఞానికంగా, సాంస్కృతికంగా మనం సంపూర్ణ స్వాతంత్ర్యము పొందే వరకూ మనమిలా పోరాటం సాగిస్తూనే వుండాలి."

నేటి రాత్రితో అ. భా. హిందీ సాహిత్య సమ్మేళనం ముగిసింది. ఆఖరి సభలో యు. పి. శాసన సభ స్పీకరు బాబూ పురుషోత్తమదాసు టాండన్ గారికి హైదరాబాదు హిందీ ప్రచార సభవారు సన్మానం చేశారు. బీదర్ లోవారిశ్రద్ధమైన అశోక స్తంభమును ఆయనకు బహూకరించారు. సన్మాన పత్రం చదువుతూ లక్ష్మీనారాయణ గుప్త గారు, టాండన్ హిందీ భాషకు చేసిన బహువిధ సేవను ప్రస్తుతించారు. ఈ రోజున హిందీ జాతీయ భాష అయినదంటే దానికి టాండన్ గారి కృషి ముఖ్య కారణమని ఆయన చెప్పారు టాండన్ సేవాదీక్షను గూర్చి ఆనంద్ కౌశల్యాయన్, వినాయక్ రావు విద్యాలంకార్ కూడా మాట్లాడారు.

సమాధానమిస్తూ టాండన్ తాను సత్యము, శ్రేయము అని భావించిన దానికొరకే పాటు పడ్డాననీ, భారతీయ సంస్కృతిని, నాగరికతను హిందీ తప్ప రక్షింప గలదని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

కమ్యూనిస్టులకూ పోలీసులకూ సంఘర్షణ

కాల్పులలో ఒకకమ్యూనిస్టు మరణం

ఖమ్మంమెట్టు, డిసెంబర్ 24: మధిర తాలూకా గొల్లపూడి, ఖానాపురం సమీపమున వరి మాగాణిలో వరికుప్పలలో పక్కడ వెంకటేశ్వర్లు అనే కమ్యూనిస్టు స్థావరము యేర్పరచుకొని రహస్యముగా వుంటున్నట్లు గొల్లపూడిలో మకాంచేసి యున్న ఎస్. ఎ. పి. పోలీసువారికి వార్త తెలియగా 23 వ తేదీ రాత్రిన ఆప్రదేశముల గాలించుటకు పోలీసులువెళ్లిరి వెంకటేశ్వర్లు ఒక వరికళ్లములో గడ్డివాములో పొంచియుండె కమ్యూనిస్టులకై వెతుకుచున్న పోలీసులపై కాల్పులు కాల్చెను. పోలీసులు తిరుగ కాల్పులు కాల్చిరి. ఈ సంఘటనలో వెంకటేశ్వర్లు మరణించెను. అరిగల రాములు అనే కమ్యూనిస్టు సానుభూతిపరుడు పట్టుబడెను. మరికొంతమంది పారిపోయినట్లు తెలిసింది. వారినిమ్తెను పోలీసులు వెతకుచున్నారు. (స్వ. వి.)

చిరునవుల గ్రామంపై సాముదాయక జరిమానా

ఖమ్మంమెట్టు, డిసెంబర్ 24: ఈ తాలూకా చిరునవుల కమ్యూనిస్టులకు ప్రసిద్ధిచెందినందున ఆగ్రామంపై ప్రభుత్వం రూ. 16000/-లు సాముదాయక జరిమానా విధించింది ఖమ్మంమెట్టు తాలూకాలోనేగాక తెలంగాణాలో ప్రసిద్ధిగాంచిన రావెళ్ల జానకిరామయ్య అనే కమ్యూనిస్టు దళాధిపతి ఈ గ్రామస్థుడే. అతను 8 నెలలక్రితం కృష్ణాజిల్లాలో పోలీసు వారికి స్వయంగా పట్టుబడియుండెను. కమ్యూనిస్టు అరాజక చర్యలకు దోహద మొసగుచున్న సానుభూతిపరులు గల గ్రామాలపై ప్రభుత్వం సాముదాయక జరిమానాలు విధించినట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

బీబీనగర్ కేసు

డిఫెన్సువకీళ్లచేప్రాసిక్యూషన్ సాక్షుల క్రాసుపరీక్ష

సికింద్రాబాదు, డిసెంబర్ 27. బీబీనగర్ కేసు విచారిస్తున్న ప్రత్యేక న్యాయ విచారణ సంఘంవారు నేటి ఉదయం సమావేశమైనప్పుడు మొదటి ప్రాసిక్యూషన్ సాక్షి అచ్చయ్యను డిఫెన్సు వకీల్లు క్రాసు పరీక్ష చేశారు. ఇతడు బీబీనగర్ గ్రామంలో ఒక చిన్న వర్తకుడు. వాడి జరిగిన మనుసటిరోజు ఉదయం శవ శరీరం మీది గాయాలను గురించి అంబరుపేట పోలీసులు తయారుచేసిన 'పంచనామా' తనకు చదివివినిపించలేదని అచ్చయ్య చెప్పెను. అయితే దానిమీద తాను సంతకం చేశానన్నాడు.

"నేను కోర్టులో చెప్పిన విషయాలనే అంబరపేట పోలీసు అమీర్ సాహెబ్ కు తెలియజేశాను. ఆతను ఏమి వ్రాశాడో నాకు తెలియదు. అతడు వ్రాసిన దానిని నాకు చదివి వినిపించ లేదు అని సాక్షి చెప్పెను.

తాను, గ్రామస్థులు, 'ముర్దాబాద్' అని కేక లేస్తూ లారీలను ముట్టడించటంవల్ల రజాకార్లు తమను జన్మంతే తిరి మారన్నవాదం పూర్తిగా అబద్ధాలతో కూడుకొనినదన్న దని సాక్షి వక్కాణించెను. 'ముర్దాబాద్' అని కేకలు వేసిన యితరుల యిండ్లను చూపవలసిందిగా రజాకార్లు నిన్ను అడిగినారుకదా అని డిఫెన్సు వకీలు అడుగగా అది వరికాదనీ, సాహుకార్లు, కాంగ్రెస్ వారుల యిండ్లు చూపమని వారు తనను అడిగారనీ అచ్చయ్య చెప్పెను.

ఇంతకు ముందు చిన్నరాజయ్య అను వానిని క్రాసుపరీక్ష చెయ్యటం పూర్తి అయింది.

భారత-శ విదేశవ్యవహారాల సంఘంవారు ... 21-వ తేదీన ఢిల్లీలోని అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ కు సత్కారం జరిపినప్పుడు, ప్రధాని నెహ్రూ, ... గరా ప్రభృతులు హాజరైనారు. హెండర్సన్ దంపతులను చిత్రంలో కానవచ్చును.

సింహళద్వీప పత్రికల శాఖామంత్రిశ్రీ జె. ఆర్. జయవర్ధనగారికి ఢిల్లీలోని సింహళ హైకమిషనర్ ఈమధ్య విందు చేసినప్పుడు ప్రధాని నెహ్రూగారు, ... సింహళ హైకమిషనర్ సర్ మహదేవన్ గారు ఒక వైపున, మంత్రి ... ఆసీనులైవున్నారు.

ఆచార్యరంగాగారి అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన అఖిలభారత కిసాన్ మహాసభ అమెరికా భారతదేశ సౌహార్ద సమావేశంలో అమెరికా ప్రతినిధిగా పాల్గొంటున్న నీగ్రో మహిళ మిస్ లూయిస్ ఉపన్యసిస్తున్న దృశ్యం. (కుడివైపు) కేంద్రకార్మిక శాఖామంత్రి జగ్జీవన్ రామ్ గారు ఉపన్యసిస్తున్న దృశ్యం.

తెనాలిలో జరిగిన ఆంధ్రదేశ హరిజన హాస్టల్ మేనేజర్ల మహాసభ సందర్భపు చిత్రం. తెనాలి మునిసిపల్ చైర్మన్ నన్నపనేని వెంకటరావు, హాస్టల్ డైరెక్టరు మద్దుల గిరిరావు, కాములకూర్మయ్య హాస్టలు మేనేజరు కొల్లా తాయరమ్మ కొల్లా కాశీవిశ్వనాథం, అధ్యక్షుడు పి. యన్. గంగాధరశెట్టి హాస్టల్ డైరెక్టరు త్రిపురమల్లు శ్రీరాములు, కార్యదర్శి నందిపాటి నారాయణగార్లు గల దృశ్యం.

ఢిల్లీలో ఇటలీ రాయబారిగా నియమింపబడిన ... భారత ప్రధాని నెహ్రూను ఇటీవల సందర్శించినప్పటి చిత్రం.

గుడివాడ-పామర్రు రోడ్డుపైనున్న రామన్నపూడిదగ్గర కాలువలోకి ప్రయాణీకుల బస్సు దొర్లిపడిన దృశ్యం.

'ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హిందీని బోధనాభాష చెయ్యాలి'

హిందీ విద్యార్థుల సభ తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 28: అఖిల భారత హిందీ సాహిత్య సమ్మేళనం సందర్భంలో నేడు యిక్కడ హిందీ విద్యార్థుల సభ, విజ్ఞాన శాస్త్రసభ, వేదాంతసభ జరిగినవి. హిందీ విద్యార్థుల సభకు అధ్యక్షత వహించిన రాహుల్ సాంకృత్యాయన్ తన ప్రసంగంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో హిందుస్తానీ లేక ఉర్దూలకుబదులు దేవనాగరిలిపిలో హిందీని బోధన భాషగా ఏర్పాటు చెయ్యవలెనన్నారు.

విద్యార్థులు తమునాతన బాధ్యతలను గుర్తించి, వాటిని సామర్థ్యముతో నిర్వహించ వలసిందని ఉద్బోధించారు. హిందీకి ప్రాంతీయభాషలకు సంఘర్షణ కూడదనీ ఎందుచేతనంటే హిందీ జాతీయభాషగా నిర్ణయించబడినది కాబట్టి ప్రజలందరు దానిని నేర్చుకొనుట అవసరమనీ, అయితే ప్రాంతీయ భాషలు ఆయా ప్రాంతాలలో తప్పక అభివృద్ధి పొందవలెననీ సాంకృత్యాయన్ అన్నారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బోధనభాషగా హిందీని ఏర్పాటు చెయ్యవలసిందని విశ్వవిద్యాలయాధికారులను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

విజ్ఞానశాస్త్రసభకు అధ్యక్షత వహించిన, అలహాబాద్ విశ్వవిద్యాలయ విజ్ఞాన శాస్త్ర శాఖాధిపతి డా॥ రంజన్ గారు తమ ప్రసంగంలో విజ్ఞానశాస్త్రములో వచ్చే పదజాలమును సంస్కృత భాష నుండి గ్రహించవచ్చునన్నారు. విజ్ఞాన శాస్త్రములో సర్ సి. వి. రామన్, డా॥ కృష్ణన్, డా॥ మేఘనాథ సాహా మొదలైన ప్రముఖులుచేసిన పరిశోధనలను ప్రశంసించి, యీ ఫలితాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఉద్బోధించారు. రసాయనశాస్త్ర ప్రాముఖ్యమును, వ్యవసాయాభివృద్ధికి అందులో పరిశోధన జరుపవలసిన ఆవశ్యకతను వివరించారు. వ్యవసాయమును ఒక వృత్తిగా పరిగణించవలెనుగాని, జీవనోపాధిగా పరిగణించరాదన్నారు.

వేదాంతసభ గోయంకా సంస్కృత మహా విద్యాలయ ప్రిన్సిపాల్ పండిట్ కమలాకాంత మిశ్రాగారి అధ్యక్షతను జరిగింది.

'ఆలిండియా రేడియో వార్తలను హిందీలోనే వ్రాయాలి'

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళన సూచన

హైదరాబాద్, డిసెం. 26:—ఆలిండియా రేడియో వారు జాతీయభాష అయిన హిందీపట్ల ప్రస్తుతం చూపించు తున్న వైఖరిని మార్చుకోవాలని కోరుతూ అఖిల భారత సాహిత్య సమ్మేళనంవారు ఒక తీర్మానం చేశారు. పండిట్ చంద్రబాలి పాండేగారు అధ్యక్షత వహించారు. దేశంలోగల రేడియో స్టేషనులన్నిటిలోను హిందీ భాషను ఏర్పాటు చెయ్యవలసిందని భారతప్రభుత్వ సమాచారశాఖను కోరారు. ఆలిండియా రేడియో వారు వార్తలను ఇంగ్లీషులో వ్రాసి హిందీలోకి తర్జుమా చెయ్యటం కాకుండా, హిందీలోనే వ్రాయవలెనని కోరారు. వార్తలను హిందీలో ప్రసారం చెయ్యటమే కాకుండా దేశంలోని ప్రతిరేడియోస్టేషన్ నుండిహిందీ కార్యక్రమాలను ప్రసారం చెయ్యవలెను. రేడియో ప్రసార కేంద్ర, రాష్ట్ర సలహా సంఘంలో సగంమంది సభ్యులను హిందీ సాహిత్య సమ్మేళనంతో సంప్రదించి హిందీ పండితులను నియమించవలెను. ఇంతే గాక సెన్సారు బోర్డు అధ్యక్షునిగా ఒక హిందీ పండితుని నియమించవలెను, అని కోరారు.

హిందీకార్యక్రమాలలో పాల్గొనేవారికి ఉత్తర ప్రత్యుత్తరాలను హిందీభాషలోనే జరుపవలెననికూడ కోరారు. ఈ సూచనలు అమలు జరుగుటకు తగు చర్యలుతీసుకొనుటకు సమ్మేళనాధ్యక్షుడు సేఠ్ గోవింద దాస్, వియోగిహారి, ఆనంద కౌసల్యాయన్, బాలకృష్ణశర్మ, కృష్ణ దేవ ప్రసాద్, రామకృష్ణ, జేశిప్రతి మొత్తం 7గురితో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

కాంగ్రెసు ప్రదర్శనం

తేనంపేట కాంగ్రెసు ప్రదర్శనమందు 29 తేది 'నాసోదరి' అను ఆరవనాటకం, రంభ ప్రణయం అను సినిమాచూపబడును.

రాజ్యాంగపరిషత్తుకు 16 గురు హైద్రాబాద్ ప్రతినిధులు

సికిందరాబాదు, డిసెంబర్ 27: భారత రాజ్యాంగ పరిషత్తుకు నామినేట్ చెయ్యడానికై 16 గురు ప్రతినిధుల పేర్లను తన కివ్వవలసినదని నిజాము సంస్థాన కాంగ్రెసును అడిగినట్లు ప్రకటింపబడిన పత్రికా వార్త నిజం కాదనీ, ఇంతవరకూ ఈ విషయంలో నిజాము నుండి తమకెట్టి వర్తమానం రాలేదని సంస్థాన కాంగ్రెసు కార్యదర్శి ... కె. ప్రాణేశాచార్య నేడు ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానము

శ్రీ శరచ్చంద్రబోసు తీవ్ర విమర్శ

కలకత్తా, డిసెంబరు 27: 'విద్యార్థులు రాజకీయములలో నిజమైన శ్రద్ధగైకొనవలెను. శారీరక, నైతిక, వైజ్ఞానిక దార్ఢ్యమును విద్యార్థులు సంపాదించి నిజమైన రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యమునకై జరుగుచున్న పోరాటమునకు తోడ్పడవలెను అని యునైటెడ్ సోషలిస్టు పార్టీ సంస్థాపకుడగు శ్రీ శరచ్చంద్రబోసుగారు నేతాజీ సుభాష్ బోసు ఆవరణయందు విద్యార్థుల మహాసభలో ఉపన్యసించుచు చెప్పిరి. కాంగ్రెసు దేశమునకు నిజమైన స్వాతంత్ర్యమును చేకూర్చజాలకపోయెనని, ఆర్థిక స్వాతంత్ర్యమును వారు అంతకంటె సంపాదించలేకపోయిరని, దేశమునకు వారు ఆర్థిక దాస్యమును చేకూర్చుచుండిరని బోసుగారనిరి. నిజమైన ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యమునకై విద్యార్థులు కృషి చేయవలెననిరి. ఈ రెండు సంవత్సరములలో కాంగ్రెసు పరిపాలన దేశమునకు కలిగించిన అనర్థము విషయమై ఆయన ప్రస్తావించుచు 1947 సం॥ము ఆగస్టులో సంపత్సమృద్ధమైయుండిన దేశము నేడు దారిద్ర్యముచేయబడినదని, అవధులు లేని పన్నులవల్లను, వారు చేయు పనులవల్లను అతి హీన దేశమయ్యెననిరి. స్టెర్లింగ్ నిల్వలు ఖాళీయగుచుండెనని, అభివృద్ధి పథకములు ఆగిపోయెనని, కాంగ్రెస్ నాయకులు అక్షయ పాత్రతో పశ్చిమ దేశములకు వెళ్లుచుండిరని, దేశములో అవినీతి, పక్షపాతము, బంధుప్రీతి తాండవించు చుండెనని బోసుగారనిరి. కనుక జాతీయ ప్రభుత్వనామధారియగు ఈ ప్రభుత్వము 28 మాసములలో చేసిన పనిని సింహావలోకనము చేసి వారు వెంటనే తమ భవిష్యత్ కార్యవిధానమును నిర్ణయించుకొనవలెననిరి. ప్రజలకు అన్నము, బట్ట, కరువయ్యెనని, చాలా ఫ్యాక్టరీలకు మూసివేయక తప్పలేదని, సామాన్యప్రజలకు ఆదాయము తగ్గెనని, వ్యాపారాభివృద్ధి, పారిశ్రామిక కృషి సన్నగిల్లుచుండెనని బోసుగారనిరి. కనుక యువకులు దేశములో సోషలిస్టు వ్యవస్థను నిర్మించుటకు నడుముకట్టవలెననిరి.

బ్రిటిష్ రిపబ్లిక్‌లో భారతదేశము ఒక భాగముగా చేయు రాజ్యాంగ విధానమునకు అసమ్మతి తెలుపుటకు గాను జనవరి 28 న సభలు చేయవలెనని బోసుగారు ఉద్బోధించిరి.

376 వేలమంది జపాన్ యుద్ధఖైదీల గతి ఏమైనట్లు?

రష్యాను అడుగుటకు అమెరికా నిశ్చయం

వాషింగ్టన్, డిసెంబరు 26: 376 వేలమంది జపాను యుద్ధఖైదీల సంగతి సమాచారం తెలుపవలసిందిగా రష్యాను అమెరికా అడుగ నిశ్చయించినట్లు తెలియవచ్చింది. ఈ యుద్ధఖైదీల ఆచూకి యింతవరకూ తెలియడం లేదు.

మొన్నటి యుద్ధంలో 13 లక్షలమంది జపాను సైనికులను ఖైదీలుగా రష్యా పట్టుకున్నది. వీరిలో యింకా 3,76 వేలమంది ఖైదీలుగా ఉన్నారు. ఈ యుద్ధఖైదీల విషయం రష్యాను అడుగుట అమెరికా ప్రథమ కర్తవ్యమని, అమెరికన్ ఉద్యోగులు అన్నారు. రష్యా అధీనంలో జర్మన్ ఖైదీలుకూడా కొంతమంది ఉన్నారు. అయితే, వీళ్ళ సంగతి, జపాన్ యుద్ధఖైదీల విషయం అడిగేటప్పుడు అమెరికా ప్రస్తావించదట.

మదరాసు గుఱ్ఱపు పందెములు

ఆంధ్ర తుపాను నిధికి సహాయం

చెన్నపట్నం, డిసెంబరు 27: గవర్నరు గారి ఆంధ్ర తుపాను నిధి సహాయార్థము నిన్న గిండీలో మదరాసు గుఱ్ఱపు పందెములు పోటీలు జరిగినవి. 7 రేసుల ఫలితములు పంటర్లకు చాలా వరకు అనుకూలముగానే యుండినవి. యస్ హిల్ అనే ట్రెయినరు మూడు పందెములను గెలుచుకొనెను. జాకీలు శంకర్ యస్.కె.బ్లాక్ థామ్సన్ చెరి రెండు పందెములను గెలిచిరి. ట్రిబుల్ టోట్‌లో 86 టికెట్లకు ఒక్కొక్కదానికి రూ. 350 డబల్ టోట్‌లో 308 టికెట్లకు రూ. 50 లభించెను.

ఆంధ్ర తుపానునిధికి ఆదాయము విరాళము కొంత త్వరలో ప్రకటింపనున్నారు.

తప్పుత్రోవలో బడిపోయిన యువకులను, బాంబులలోను, త్రాగుబోతులు వమ్మకములగల యువకులను ఆమార్గమునుండి తొలగించి సరియైనమార్గములో పెట్టవలెనని బోసుగారు ఉద్బోధించిరి. ఈ బాంబుల వల్ల, త్రాగుబోతుల వల్ల దేశమునకు మోసము కలుగునని చెప్పిరి.

"ఆర్థికాభివృద్ధికి ఉత్పత్తి అధికం కావాలి"

భారత వాణిజ్యమంత్రి నియోగీ అభిభాషణ

అలీగర్, డిసెంబర్ 26: భారత వాణిజ్యమంత్రి కె. సి. నియోగీ ఈవేళ ఇక్కడ మాట్లాడుతూ, భారతదేశం ఆర్థికాభివృద్ధికి ఒక ప్రణాళిక తయారుచెయ్యాలని, దీనివల్ల ప్రజలకు యెక్కువ ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ కలిగేటట్లు కూడా చూడాలని అన్నారు.

నియోగీ నిన్న యిక్కడ జరిగిన 3 వ అఖిల భారత వాణిజ్య సభకు ప్రారంభోపన్యాసం చెయ్యవలసి ఉన్నది. కాని ఆయన సభకు రాలేకపోయిన కారణంచేత ఆ ఉపన్యాసం చదవబడింది. ఆ ఉపన్యాసంలో ఆయన ఉత్పత్తిలో అయ్యే ఖర్చు కూడా తగ్గించాలని సూచించారు.

వాణిజ్యమంత్రి తమ ఉపన్యాసంలో ప్రస్తుత పరిస్థితులలో కేవలము కార్మికుల వేతనాలు ఎక్కువచెయ్యడం వల్ల ప్రయోజనంలేదనీ, కార్మికులు ఉత్పత్తి అభివృద్ధిచేస్తే, ఆ ఉత్పత్తిలో కొంతభాగం ముట్టజెప్పడం న్యాయమనీ అన్నారు.

తరువాత వాణిజ్యమంత్రి పరిశ్రమల పెట్టుబడి విషయంలో పరిస్థితులు బాగు పడుతున్నాయని, ప్రభుత్వం ఈ విషయంలో తాను చేయగలిగినదంతా చేస్తున్నదని చెప్పారు.

అనంతరం ఆయన చిన్న చిన్న పరిశ్రమలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ, పెట్టుబడిదారీ విధానంలో పంపిణీ ఎలాగ జరుగుతూందో కూడా గమనించడం చాలా అవసరమనీ చెప్పారు.

ఆ తరవాత కె. సి. నియోగి దేశంలో కార్మికుల పరిస్థితులనుగురించి మాట్లాడుతూ, పారిశ్రామికులు కార్మికులతో కలిసి మెలిసి ఉండి, వారి మంచి చెడ్డలు కనిపెట్టి, వారికి గనుపై విశ్వాసం కలిగేటట్లు చెయ్యాలనీ, కార్మికులు పనిచేసే ప్రదేశాలు చాలా ప్రోత్సాహకరంగా ఉండేటట్లు చూడాలనీ కార్మికులకు, పెద్దపెద్దపనులు చెయ్యడానికి, ఉద్యోగాలు చెయ్యడానికి తగిన అవకాశాలు కల్పించాలనీకూడా చెప్పారు.

ఆయన ఈ విషయంలో ఇంకా మాట్లాడుతూ, కార్మికులకు, కార్మికాధికారులకు బాగా, సన్నిహిత సంబంధాలు ఏర్పడాలనీ, పరిశ్రమలకు సంబంధించిన అన్ని సమస్యలు జాగ్రత్తగా పరిశీలించి వాటిని అభివృద్ధి పొందిస్తేతప్ప పరిశ్రమలు అభివృద్ధికావనీ అన్నారు.

ఆతరవాత ఆయన ఎగుమతి దిగుమతులను గురించి మాట్లాడుతూ, క్రమంగా మనం దిగుమతులు తగ్గించి, ఎగుమతులను వృద్ధిచేస్తే తప్ప మనసమస్యలు సాధించడం కష్టమనీ, ఇప్పుడు ఎగుమతి దిగుమతులలో కంట్రోళ్లున్నా, ఎగుమతులవిషయంలో ఈ కంట్రోళ్లు త్వరలోనే తీసివెయ్యబడగలవనీ, ఇప్పుడు ఎగుమతులను వృద్ధిపొందించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ చెప్పారు.

ఆమిమ్మట పెట్టుబడులను గురించి మాట్లాడుతూ, పెట్టుబడులులేనిదే దేశంలో ఐశ్వర్యం వృద్ధికావాలదన్నీ అయితే పెట్టుబడులకు ఇప్పుడు తగినంత ధనం లభించడం లేదు. దేశంలో వాణిజ్యాభివృద్ధికి తగిన ప్రణాళికకు సమావేశం సూచించాలనీ చెప్పారు.

అనంతరం ఆయన తమ ఉపన్యాసం చివరిభాగంలో ప్రపంచ వాణిజ్య పరిస్థితులను బట్టి మనదేశవాణిజ్యం వృద్ధిగాంచాలనీ, భారతదేశం న్యాయమైన ఇతర దేశాలవాణిజ్యపు హక్కులను సంరక్షించగలదనీ చెప్పారు.

బుడమేరు రైతుల మహాసభ

జనవరి 2-న ఇందుపల్లిలో

విజయవాడ, డిసెంబరు 28: బుడమేరు రైతుల మహాసభ జనవరి 2-న మధ్యాహ్నం 1 గంటకు ఇందుపల్లి రైలుస్టేషనువద్ద ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరుగునని, కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నంగారు ప్రారంభోపన్యాసం చేసెదరనీ వ. కృ. కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు ఎల్. వి. రామచంద్ర రావుగారు వ్రాశారు. బుడమేరు విజయ్యయరు, మురుగునీటి పారుదల స్కీములలో ఆసక్తిగల రైతులు, ఇతరులు యావన్మందీ రావలెననివారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సేవాగ్రామంలో క్రిస్మస్ పండుగ

సేవాగ్రామం, డిసెంబరు 25: సేవాగ్రామంలో ఈవేళ క్రిస్మస్ పండుగ చేశారు. ప్రపంచసౌమనస్య సంఘసభా ప్రతినిధులలో పాల్గొంటున్న సభ్యులంతా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

సేవాగ్రాం బాలబాలికలకు "క్రిస్మస్ వృక్షం" అలంకరణలతో వేరే ఒక ఉత్సవంకూడా యేర్పాటుచేశారు.

జమ్మిఫార్మస్యూటికల్స్ ప్రారంభోత్సవం

మదరాసు, డిసెంబరు 28:

"ఆంధ్ర ఆయుర్వేదములు రాజకీయ నేతలకేగాని సామాన్య ప్రజలకుండవు. వారాభావములతో సర్వదా ప్రవర్తింపరు. బ్రాహ్మణేతరోద్యమ ఉధృతంలోకూడ తెలిసిన బ్రాహ్మణులాయనని, నిపుణుడయిన బ్రాహ్మణవైద్యుని బ్రాహ్మణేతరులు ఆశ్రయించకపోలేదు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడవచ్చును. జమ్మివారివంటి వైద్యులు తదితరులు యిక్కడవున్నవారు చాల సౌదార్యముతో చూడబడుదురు. భావైక్య సంఘాలదృష్టితోనే అందరు వ్యవహరింపబోరు. డా॥ వెంకటరమణయ్యవంటి వైద్యులు అన్నిరాష్ట్రములవారికి అవసరము."

అని మంత్రి భక్తవత్సలంగారు నిన్న సాయంకాలం కోడంబాకం ఆర్కాటు రోడ్డునందు జమ్మి ఫార్మస్యూటికలు ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భమున, డా॥ జమ్మి వెంకటరమణయ్యగారి చిత్రపటమును ఆవిష్కరించుచు నుడివిరి. తొలుత ధన్వంతరి పూజా, అల్పాహారముల విందు జరిగిన పిమ్మట, వెంకటరమణయ్యగారి పెద్ద కుమారుడు. జె. ఎల్. నరసింహంగారు "పరనీతి" గ్రంథమును సభవారి కందజేయుచు స్వాగతోపన్యాసము నొసంగి, తమ తండ్రిగారి జీవిత సంగ్రహమును క్లుప్తముగ తెలిపిరి. 1900 లో వైద్యవృత్తి నవలంబించి, శిశుచికిత్స ముఖ్యంగా కడుపులో బల్లకు ప్రశస్తమయిన మందుకనిపెట్టి 1929లో మదరాసులో స్థిరావాసమేర్పరచుకొని, క్రమేణ అవసరాన్నిబట్టి అన్నిరాష్ట్రములందు శాఖలు స్థాపించి, ప్రమాదకరమగు యీ వ్యాధిబాధ నుంచి మానవకోటి నుద్ధరించుచుండిరని తెలిపిరి.

డా॥ తిరుమూర్తిగారు తమకు వెంకటరమణయ్యగారికి గలపరిచయము గూర్చి తెలిపి, ప్రత్యేక యీ సమాపమును కనిపెట్టినట్లే నేడు తాము తెరచుచున్న ఔషధ కర్మాగారమునందు జరిగే పరిశోధనలవల్ల క్రొత్త మందులు కనిపెట్టగలరని నమ్ముచున్నామనిరి.

గౌ॥ మంత్రి భక్తవత్సలంగారు; శిశుచికిత్సయందారితేరిన నారినియము, మన దేశంలో ప్రజలకవసరమైన మందులన్ని తయారగుటకు యిట్టి ఫ్యాక్టరీలు యెక్కువ కావలెనని కోరిరి. కడుపులో బల్ల పెరుగుట బిడ్డలకు కడుప్రమాదకరమైన జబ్బు, కుదుర్చుట కష్టం, కనుక యిట్టి జబ్బులు రాకుండా నివారణోపాయములను వైద్యులు కనిపెట్టాలనిరి.

డా॥ జె. వి. భద్రినారాయణగారు, డా॥ పట్టాభి, ప్రధాని కుమారస్వామిరాజా, రాజకుమారి అమృతకౌరు, మున్నగువార్ల వద్దనుంచి వచ్చిన సందేశములను చదివిరి. ఫ్యాక్టరీ నిర్మాణములో తోడ్పడినవారికి బహుమతులొసంగబడెను. శ్రీ ఎస్. శ్రీనివాసమూర్తి, డా॥ వి. నారాయణస్వామయ్యరు, విశ్వేశ్వరశాస్త్రి, అల్లూరి శ్రీనివాసనుగారు, కీ॥ శే॥ జమ్మి వెంకటరమణయ్యగారిని ప్రశంసించుచు ఉపన్యసించిన పిదప అతిథులందరికి ఫ్యాక్టరీ చూపబడెను.

ఢిల్లీలో సహకారసంస్థల వస్తు ప్రదర్శనం

న్యూఢిల్లీ, డిసెంబరు 26: భారతీయ కేంద్ర సహకారోద్యమసంస్థ ఆధ్వర్యమున ఢిల్లీలో ఫిబ్రవరి 19 న ఒక ప్రదర్శన ఏర్పాటు చేయబడుతున్నది; ప్రతి రాష్ట్రంలోను కోఆపరేటివ్ సంస్థల యాజమాన్యాన ఉత్పత్తి అవుతున్న వివిధ రకాల సరుకులూ ఈ ప్రదర్శనలో చూడవచ్చును. కోఆపరేటివ్ సంస్థలు ఉత్పత్తిచేసే సరుకులమీద ప్రజలలో మోజు కల్గించి దేశంలో వ్యాపకం చేయడానికి, వాటి క్రయానికి దేశమంతటా ఏజెన్సీలు నెలకొల్పడానికి కేంద్ర సహకారోద్యమసంస్థ ప్రయత్నిస్తున్నది. మొదట ఉద్దేశ్యం నెరవేరడానికి ఎగ్జిబిటరూ, రెండవ పనికి సంబంధించి చేయవలసిన ఏర్పాట్లు ఆలోచించడానికి వివిధ రాష్ట్ర కోఆపరేటివ్ సంస్థల సమావేశం ఒకటే ఏక సమయంలో ఏర్పాటు చేయబడుతున్నది.

ఢిల్లీలో కేంద్ర విక్రయ సంస్థ ఏర్పాటు చేయాలన్న ఆలోచనకూడా ఒకటి ఉన్నది. భారతీయ కేంద్ర సహకారోద్యమ సంస్థ అధ్యక్షురాలైన శ్రీమతి కమలాదేవిగారి ఎగ్జిబిషన్ కమిటీకి కూడా అధ్యక్షత వహిస్తున్నది. ప్రభుత్వ వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక శాఖలు ఈ ప్రదర్శనకు తోడ్పడుతున్నవనీ, ఇటువంటి సమిష్టి ప్రదర్శన జరగడం ఇదే ప్రథమ పర్యాయం అనీ, శ్రీమతి కమలాదేవిగారు చెప్పిరి.

కోఆపరేటివ్ సంస్థలు ఇదివరకు ఆలా బుణదాన సంస్థలుగా మాత్రమే పనిచేస్తూ వచ్చినవనీ, ఇకనుంచి వస్తు ఉత్పత్తి విక్రయాల మీదికికూడా దృష్టి మరల్చాలనీ, దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు సహకారోద్యమం ద్వారానే పరిష్కారం కాగలవని కమలాదేవి చెప్పిరి.